ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

11-10-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 254 పేజీలు: 12 వెల: 6.50



నిలువుదోపిడి చేస్తున్న ప్రైవేటు ట్రావెల్స్
కమలాహారిస్ ప్రచారానికి విరాళాల వెల్లువ..
2లో




## ద. కొరియా రచయిత్రి హాన్‌కాంగ్‌కు సాహిత్యంలో నోబెల్

**స్టాక్‌హోం, అక్టోబరు 10:** సాహిత్యంలో విశేష కృషి చేసినందుకు దక్షిణ కొరియా రచయిత్రి హాన్‌కాంగ్‌కు 2024 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక నోబెల్ బహుమతి లభించింది. మానవ జీవితపు దుర్బలత్వాన్ని, చారిత్రక విషాదాలను ఆమె తన గద్య కవిత్వంతో కళ్లకు కట్టారని స్వీడిష్ అకాడమీ పేర్కొంది. అంతకు ముందు ఏడాది (2023) నార్వేకు చెందిన రచయిత జాన్ ఫోసె అందుకున్నారు. వైద్య విభాగంలో మొదలైన నోబెల్ పురస్కారాలప్రదానం అక్టోబరు 14 వరకు >>2

# జిల్లాల విభజన లేనట్లే

### • అధికారులపై ఎలాంటి వేధింపులుండవు • కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఎస్పీల కొరత ఉంది: సిఎం చంద్రబాబు



**విజయవాడ అక్టోబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అధికారులపై తమ ప్రభుత్వం ఎటువంటి కక్ష చర్యలకు సాధింపులకు పాల్పడదని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో అధికార పరిధికి మించి వ్యవహరించిన ఐఎఎస్, ఐపిఎస్ అధికారులపై ఇప్పటికి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వంతో దగ్గరగా వ్యవహరించారని అధికారులందరిపైనా చర్యలు తీసుకునే అంశంపై ఆలోచన చేస్తున్నాం అన్నారు. మరియు అరాచకాలకు పాల్పడినవారిపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే ఒక ఉన్నతాధికారిని ఇంటికి పంపించామని ముగ్గురు ఐపిఎస్ అధికారులపై కేసులు పెట్టామని తెలిపారు. ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న అధికారులను బయటకు పంపివేస్తే ఎవరితో పనులు చేయించుకోవాలని ఆయన ప్రశ్నించారు. మీడియాతో చంద్రబాబు ఇష్టాగోష్టిలో మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వం వ్యవస్థలన్నింటినీ నాశనం చేసింది. కొందరు అధికారులతో తప్పులు చేయించింది. అలాగని అందరిని పక్కన పెట్టేస్తే ప్రభుత్వాన్ని ఎలా నిడిపిస్తావని ప్రశ్నించారు.
గత ప్రభుత్వంలో తీవ్ర అరాచకాలకు అవకతవకలకు పాల్పడినవారిని వదిలిపెట్టలేదు అన్నారు. గతంలో తమ అధికారంలో ఉన్నప్పుడు 13 జిల్లాలే ఉన్నాయని తమ తర్వాత ప్రభుత్వం జిల్లాల సంఖ్యను 26 కు పెంచడంతో కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లుగా ఎస్‌పిలుగా చాలా మంది అధికారులు అవసరం అవుతున్నారు. అధికారుల కొరతతో రెండు మూడు పోస్టులలో ఒకరినే నియమించాల్సి వస్తుంది. అయిన పనులు జరగడంలేదు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ఢిల్లీ వెళ్తే ఇదివరికిచ్చిన వాటికి యుటిలైజేషన్ సర్టిఫికేట్లు అడుగుతున్నారు. వాటిని సిద్ధం చేయడానికి తగినంత మంది అధికారుల్లేరు. వాణిజ్య పన్నులశాఖ ప్రధాన కమిషనర్ పోస్టులో ఇప్పటివరకు ఎవర్నీ నియమించలేకపోయాం అని తెలిపారు. రాష్ట్రంలో జిల్లాల సంఖ్యను 30కి పెంచుతారంటూ సామాజిక మాద్యమాల్లో జరుగుతున్న ప్రచారాన్ని ఆయన దృష్టికి తేగా దానిలో వాస్తవం లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పోలవరం ముంపు మండలాన్ని ఒక జిల్లాగా మార్కాపురం, మదనపల్లె కేంద్రంగా మరో రెండు జిల్లాల్ని ఏర్పాటు చేయాల్సి ఉందని, కొన్ని జిల్లాలకు సర్దుబాట్లు చేయాలని ఆయన తెలిపారు. >>2

## ఆ 11మంది ఎపికే

### తెలంగాణలో పనిచేస్తున్న ఆమ్రపాలి, రోనాల్డ్‌రోస్, వాకాటి కరుణ సహా ఎపి కేడర్‌కు చెందిన ఐఎఎస్, ఐపిఎస్‌లు వెంటనే వెనక్కి వెళ్లాలని కేంద్రం ఆదేశం

### తెలంగాణలోనే కొనసాగించాలనే వారి డిమాండ్‌కు తిరస్కృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు10:** తెలంగాణలో విధులు నిర్వహిస్తోన్న ఎపి క్యాడర్‌కి చెందిన ఐఎఎస్, ఐపిఎస్‌ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తమను తెలంగాణకు కేటాయించాలన్న ఐఎఎస్, ఐపిఎస్‌ల అభ్యంతరాలను తోసిపుచ్చింది. వెంటనే ఎపిలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు గురువారం రెండు తెలుగు రాష్ట్రాల సిఎస్‌లకు కేంద్రం ఉత్తర్వులు జారీ >>2



గురువారం లావోస్‌లో జరుగుతున్న ఆసియాన్ సదస్సులో పాల్గొన్న ప్రధాని మోడీ

## రతన్ టాటాకు కన్నీటి వీడ్కోలు

### అధికార లాంఛనాలతో జరిగిన అంత్యక్రియలు

### శ్రద్ధాంజలి ఘటించిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఎపి సిఎం చంద్రబాబు, మహారాష్ట్ర సిఎం షిండే, ఇంకా పలువురు ప్రముఖులు

### అంతిమ యాత్రలో భారీగా పాల్గొన్న అభిమానులు, నాయకులు



గురువారం ముంబయిలో రతన్ టాటా భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం చంద్రబాబు

**ముంబయి, అక్టోబరు 10:** భారత పారిశ్రామికరంగంలో విప్లవాత్మక సంస్కరణలు తెచ్చిన ధన్యజీవి రతన్‌టాటా శకం ముగిసింది. ముంబయిలోని వర్లి స్మశాన వాటికలో ఆయనకు అంత్యక్రియలు ముగిసాయి. లక్షలాదిమంది ప్రజల అభిమానాలు చూరగొన్న నిరాడంబర పారిశ్రామికవేత్త ఇక మనమధ్యలేరన్న బాధ అన్నివర్గాల్లోను అలుముకుంది. బ్రీచ్‌కాండీ ఆసుపత్రినుంచి తీసుకువచ్చిన రతన్‌టాటా భౌతికకాయాన్ని ఎన్‌సిపిఎగ్రౌండ్‌కు ప్రజల సందర్శనార్థం తరలించారు. అక్కడినుంచి వర్లీవరకూ కొనసా >>2

## ఆసియాన్‌తో భారత్‌కు

# విడదీయలేని బంధం

### 2024 ఆసియాన్ సదస్సులో ప్రధానిమోడీ

**వియంటియేన్(లావోస్),అక్టోబరు 10:** ప్రపంచంలోని కొన్నిప్రాంతాల్లో సరిహద్దు ఘర్షణలు, ఉద్రిక్తతలు, యుద్ధాలను తలపించే దాడులు జరుగుతున్న సమయంలో ఆసియాన్‌సదస్సు జరగడం ఎంతోప్రాధాన్యతను సంతరించుకుందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. లావోస్ రాజధానిలో జరుగుతున్న ఆసియాన్ 2024 సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన ప్రధాని సదస్సులో మాట్లాడుతూ పదేళ్లక్రితమే భారత్‌యాక్ట్ ఈస్ట్ పాలసీని ప్రకటించిందని తెలిపారు. ఈ ప్రాంత యువత ఉజ్వలభవిష్యత్తుకు కట్టుబడి ఉందని అన్నారు. 2019లో ఇండోపసిఫిక్ మహాసముద్రాల కార్యక్రమాలను కూడా ప్రస్తావించిన మోడీ గత ఏడాది ప్రాంతీయ భద్రత స్థిరత్వంకోసం సముద్ర కార్యక్రమాలు ప్రారంభించినట్లు మోడీ తెలిపారు. గత దశాబ్దంలో ఆసియాన్‌దేశాలతో భారత దేశ వాణిజ్యం దాదాపు రెండింతలుపెరిగి 130 బిలియన్ డాలర్లకుపైగా ఉందని అన్నారు. పది అంశాలతోకూడిన కార్యాచరణ ప్రణాళికను ప్రకటిస్తున్నామన్నారు.
నలంద విశ్వవిద్యాలయంలో స్కాలర్‌షిప్‌లు రెట్టింపుచేస్తామని భారత్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో ఆసియాన్ విద్యార్థులకు కొత్తగ్రాంట్లు ఇస్తామనిచెప్పారు. గత పదేళ్లలో భారత దేశం ఆసియాన్ దేశాలమధ్య సంబంధాలు బలోపేతం అయ్యాయని అన్నారు. పొరుగు దేశాలుగా భాగస్వాములుగా మనం శాంతి ప్రేమ కలిగిన దేశాలమని ఒకరి జాతీయ సమగ్రత, సార్వభౌమత్వాన్ని గౌరవిస్తామని, ఈ ప్రాంత యువత ఉజ్వల భవిష్యత్తుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. లావోస్ చేరుకున్న ప్రధానికి స్థానిక డబుల్‌ట్రీ హోటల్‌లోప్రవాసభారతీయులు ఘనస్వాగతం పలికారు. చిన్నారులను ఆప్యాయంగా పలకరించి ఆటోగ్రాఫ్‌లు ఇచ్చారు. మోడీకి ఎన్నారైలు జాతీయ జెండాలు, కళాకృతులు అందచేసారు. అనంతరం స్థానిక యువకులతో కలిసి >>2

## ఆలయాలకు స్వయం ప్రతిపత్తి

### వైదిక విధుల్లో ఇక ఇతరుల జోక్యానికి స్వస్తి

### ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### ఉత్తర్వులు జారీ

**విజయవాడ,అక్టోబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** దేవాలయాల్లో వైదిక విధుల్లో జోక్యం చేసుకోవద్దని ఎపి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయాల్లో జరిగే సంప్రదాయక క్రతువుల్లో జోక్యం చేసుకోవద్దని స్పష్టం చేసింది.అటువంటి చర్యలకు పాల్పడితే తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించింది. దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తున్నట్లు ఈ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. దీని ద్వారా ఇకపై రాజకీయ, అధికారిక జోక్యానికి ఏ మాత్రం వీలు కుదరదు.
ప్రతి ఆలయాల్లోను వైదిక కమిటీ ఏర్పాటు అవుతుంది. ఆలయంలో పూజలు, సేవలపై కమిటీదే తుది నిర్ణయంగా ఉంటుంది. దేవాలయాల ఆచార, వ్యవహారాల్లో ఆ శాఖ కమీషనర్ పెత్తనానికి ఇక వీలుండదు. అంతా వైదిక,ఆగమశాస్త్రాలప్రకారమే జరగాలని ప్రభుత్వం నిర్దేశించింది. దేవాలయాల ఆచార, వ్యవహారాల్లో ఆ శాఖ కమిషనరీ పెత్తనానికి వీల్లేదని అంతా వైదిక,ఆగమ శాస్త్రాల ప్రకారమే జరగాలని ప్రభుత్వ నిర్దేశించింది.

## విశాఖలో హనీ ట్రాప్ కేసు

### వెలుగులోకి జాయ్ జెమీమా మోసాలు

### తవ్వే కొద్దీ బయటపడుతున్న కొత్త విషయాలు

**విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** విశాఖ హనీ ట్రాప్ కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నిందితురాలు జాయ్ జెమీమా పోలీసులకు ఝలక్ ఇచ్చినట్లు గుర్తించారు. 10నెలల కిందటే ఓ వ్యాపారవేత్తను హనీ ట్రాప్ చేసి కేసు పెట్టించింది జాయ్ జెమీమా ఆ ట్రైమ్‌లో జెమీమా మోసాలను గుర్తించలేకపోయారు. పోలీసులు జెమీమా ఫిర్యాదుతో అనేకమంది అమాయకులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లుగా పోలీసులు గుర్తించారు. వరుసగా ఫిర్యాదులు రావడంతో జెమీమా మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి.

**జాయ్ జేమిమ హనీట్రాప్ కేసులో వెలుగు చూస్తున్న కొత్త కోణాలు:**
జాయ్‌జెమిమ హనీ ట్రాప్ కేసులో తవ్వే కొద్ది కొత్త విషయాలు బయటపడుతున్నాయి. హనీ ట్రాప్ కేసు గుట్టు రట్టు అవ్వడంతో ఒక్కొక్కరిగా బాధితులు పోలీస్ స్టేషన్‌కు కూ ్యలు కడుతున్నారు. తాజాగా మరో కొత్త విషయం బయటకు వచ్చింది. పది నెలల క్రితమే కాఫీ షాప్‌కు సంబందించిన ఒక వ్యాపారవేత్తను ట్రాప్ చేసింది. అతడి కాఫీ షాప్‌కి వెళ్లిన జెమీమా.. తనను తాను డిజిటల్ క్రియేటర్‌గా పరిచయం చేసుకుంది. ఆ తర్వాత ప్రేమగా ఉంటున్నట్లు నటించింది. ఆ తర్వాత అతడిని బెదరించి డబ్బులు వసూలు చేయడంతో పాటు అతడిని వేధించడం మొదలు పెట్టింది. తనను పెళ్లి



చేసుకోవాలని ఒత్తిడి చేసింది. అందుకు ఆయన నిరాకరించడంతో తన తగ్గరున్న ఫోటోలతో చూపి అతడిని బెదరించింది. అంతేకాదు అతడిపై కేసు కూడా నమోదు చేయించింది. పోలీసులు విచారణ చేస్తున్న ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదంటూ పోలీసులపై తీవ్రమైన ఒత్తిడి తీసుకొచ్చింది. కమిషనర్‌ను సంప్రదించింది. అతడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోతే తాను ఆత్మహత్య చేసుకుంటానంటూ పోలీసులకు సైతం ఝలక్‌ఇచ్చింది. ఈ నేపథ్యంలో హనీ ట్రాప్‌కేసులో విచారణను పోలీసులు ముమ్మరం చేశారు. పెళ్లైన యువకులనే కాకుండా అనేకమంది వ్యాపారవేత్తలకు సైతం జెమీమా మోసగించినట్లు పోలీసులు గుర్తించారు.

**తాజాగా విశాఖలో వెలుగులోకి మరో ఘటన:**
జాయ్ జేమిమ హనీట్రాప్ కేసులో తాజాగా విశాఖలో మరోఘటన వెలుగు చూసింది. మురళీ నగర్ ఎన్జీవోస్ కాలనీకిచెందిన ఓ యువతి ఇన్‌స్టాగ్రామ్‌ద్వారా ఎస్ఆర్ఎస్ఐ యువకు >>2






గురువారం లావోస్‌లో బౌద్ధ సన్యాసుల ఆశీర్వాదం అందుకుంటున్న ప్రధాని మోదీ

# రతన్ టాటాకు కన్నీటి వీడ్కోలు

>>గిన అంతిమయాత్రలో భారీ సంఖ్యలో ప్రముఖులు, అభిమానులు పాల్గొన్నారు. వర్లీ స్మశాన వాటికలో భౌతిక కాయానికి పార్థివదేహానికి అంత్యక్రియలుపూర్తిచేసారు. మహారాష్ట్ర ప్రభుత్వం రతన్‌టాటాకు అధికార లాంఛనాలతో అంత్య క్రియలు నిర్వహించింది. పార్సీ మతస్తుడు నప్పటికీ ఎలక్ట్రిక్ విధానంలోనే రతన్ టాటా అంత్యక్రియలుముగిసాయి. కేంద్రప్రభుత్వం తరుపున హోంమంత్రి అమిత్‌షా హాజరయ్యారు. తన సంపాదనలో 60శాతానికిపైగా పేదల సంక్షేమానికి ఖర్చుపెట్టిన టాటాగ్రూప్ మాజీ ఛైర్మన్ ఆకస్మికంగా కన్నుమూయడంతో అందరి లోనూ విషాదం అలుమున్నది. వర్లి స్మశానవాటికలో రతన్‌టాటా గౌరవార్థం మహారాష్ట్ర పోలీసులుమూడు సార్లు గాల్లోకి కాల్పులుజరిపి గౌరవ వందనంచేసారు. అనంతరం ఆయన సంస్మరణార్థం పోలీస్‌బ్యాండ్ మోగిన తర్వాత రతన్ టాటాకు సాంప్రదాయ పద్దతిలోనే అంత్య క్రియలు పూర్తిచేసారు.

**పార్సీలకు భిన్నరీతిలో అంత్యక్రియలు**

హిందూ,ముస్లిం తరహాలో కాకుండా పార్సీల అంత్య క్రియలు భిన్నంగా ఉంటాయి. మానవ శరీరాన్ని ప్రకృతి ప్రసాదించిన బహుమతిగా భావిస్తారు.అందుకే మృతదేహాన్ని కూడా తిరిగి ఇచ్చే సాంప్రదాయం కొనసాగిస్తారు. దహనం, ఖననంచేయడంవల్లప్రకృతి వనరులైనగాలి నీరు అగ్ని కలుషితం అవుతాయని జొరాస్ట్రియన్‌ల విశ్వాసం. అందుకే ప్రత్యేక విధానంలో నిర్వహి స్తారు. ముందు పార్సీ సాంప్రదాయం ప్రకారం ప్రార్థనలు నిర్వహిస్తారు. అనంతరం పార్థివదేహాన్ని అంత్యక్రియలకోసం నిర్దేశించిన ప్రత్యేకప్రదేశానికి తెస్తారు. ఆప్రాంతాన్ని టవర్ ఆఫ్ సైలెన్స్ లేదా దఖ్మా అని పిలుస్తారు. రాబందులు వచ్చి తినేందుకు వీలుగా ఆప్రదేశంలో పార్థివదేహాన్ని ఉంచుతారు. ఈ మొత్తం పద్ధతిని దోఖ్‌మేనాశీని అని పిలుస్తారు. ప్రకృతినుంచి వచ్చిన దేహం తిరిగిప్రకృతిలోనే ఐక్యం కావాలన్నది వీరి అభి మతం. అయితే రానురాను రాబందుల సంఖ్య తగ్గిపోవడంతో దఖ్మాపద్ధతిలో అంత్యక్రియలు కష్టం అవుతున్నాయి. దీనితో సోలార్ లేదా విద్యుత్ విధానంలో దహన వాటికల్లోనే పార్సీలు అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు.

**రతన్ టాటాకు క్యాబినెట్ నివాళి**

దిగ్గజ వ్యాపార వేత్త రతన్ టాటా మృతికి ఏపి క్యాబినెట్ సంతాపం తెలిపింది. రతన్ టాటా దేశానికి చేసిన సేవలను సిఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రస్తావించారు. విలువలతో కూడిన వ్యాపారంతో రతన్ టాటా ఒక పెద్ద బ్రాండ్‌ను సృష్టించారని ముఖ్యమంత్రి కొనియాడారు. సంపదను సృష్టించడమే కాకుండా ఆ సంపదను సమాజంలో అన్ని వర్గాలకు చేరేలా పద్మభూషన్ రతన్ టాటా ఎంతో కృషి చేశారని అన్నారు. రతన్ టాటా మృతి పారిశ్రామిక రంగానికే కాకుండా దేశానికే తీరనిలోటని ముఖ్యమంత్రి వ్యాఖ్యానిం చారు. రతన్‌టాటా మృతికి సంతాపంగా క్యాబినెట్ రెండు నిమిషాలు పాటు మౌనం పాటించి నివాళులు అర్పించింది. రతన్ టాటా చిత్ర పటానికి పూలు వేసి ముఖ్యమంత్రి మంత్రులు నివాళులు అర్పించారు. అనంతరం సీఎం చంద్రబాబు మంత్రి నారా లోకేష్ ముంబై బయలుదేరి వెళ్లారు.

**రతన్ టాటా భౌతికాయానికి చంద్రబాబు నివాళి**

దిగ్గజ పారిశ్రామికవేత్త పద్మవిభూషణ్ గ్రహీత, టాటా సన్స్ సంస్థ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా భౌతికకాయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రిలోకేశ్ నివాళులర్పించారు. ముంబయిలోని ఎన్‌సిపిఎ గ్రౌండ్‌లోని పార్థివదేహం ఎదుట పుష్ప గుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌తోపాటు, గ్రూపు సానుభూతి తెలిపారు. రతన్ టాటా లాంటి మహో న్నతమైన వ్యక్తి ఈ లోకాన్ని వీడిపోవడం తీరని లోటన్నారు. ప్రజల సందర్శనార్థం రతన్ టాటా పార్థివ దేహాన్ని ముంబయిలోని ఎన్‌సీపీఏ గ్రౌండ్‌లో ఉంచారు. ముంబయిలోని వర్లి శ్మశాన వాటికలో అధికారిక లాంఛనాలతో అంత్య క్రియలు నిర్వహించారు.



గురువారం ముంబయిలో రతన్‌టాటా భౌతిక దేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పిస్తున్న అమిత్‌షా

# విశాఖలో హనీ ట్రాప్ కేసు

>> డితో పరిచయం పెంచుకుంది. ప్రేమిస్తున్నట్టు మాయమాటలు చెప్పి నిలువునా ముంచేసింది. ఆమెనుంచి తప్పించుకున్న యువకుడు భీమిలి పోలీసులకు ఆశ్రయించాడు..తీగ లాగితే అసలు డొంకలు కదిలాయు..పీలానగర్‌కు చెందిన ఓ కుటుంబం కొంతకాలంగా అమెరికాలో ఉంటోంది. ఇన్‌స్టా ద్వారా వారి కుమారుడితో మురళీనగర్ ఎన్జీవోస్ కాలనీకి చెందిన కోరుప్రోలు జాయ్ జెమీమా పరిచయం పెంచుకుంది. బాధిత యువకుడి ద్వారా పీలానగర్‌లోని వారి చిరునామా తెలుసుకుంది. ..పీలానగర్‌లో ఉన్నప్పుడు వారి ఇంటికి వెళ్లి కొన్ని రోజు లపాటు తమ అబ్బాయి స్నేహితురాలినని మంచి అమ్మా యిగా నటించింది. పెళ్లి చేసుకుంటానని అడిగ్గా అతని తల్లిదండ్రులు నిరాకరించారు. ఇక, ఆ తర్వాత కాలంలో అమెరికాలో తల్లిదండ్రుల వద్ద ఉంటున్న బాధిత యువకుడిని మాయమాటలు చెప్పి విశాఖ రపి ్పంచింది. ఎయిర్పోర్ట్ నుంచే యువకుడిని మురళీనగర్‌లోని తన ఇంటికి తీసుకువెళ్లి బందించింది. మత్తు పదార్థాలు కలిసిన జ్యూస్‌లు ...ఇతర డ్రింక్స్ ఇచ్చి పెర్ఫ్యూమ్ స్ప్రే చేస్తూ మైకంలో ఉన్నప్పుడు దగ్గరగా ఉన్నట్లు ఫోటోలను తీయించింది. వాటితో ఆ యువకుడిని తన తల్లిదండ్రులకు చెప్పిపెళ్లికి ఒప్పిస్తానన్నా వినిపించుకోకుండా జెమీమా తన సహచరులతో కలిసి తరచూ బెదిరించేది ఈ క్రమంలో ఇటీవల భీమిలిలోని ఒక హోటల్లో బలవంతంగా నిశ్చితార్థం చేసుకుని..యువకుడితో రూ.5లక్షల వరకు ఖర్చు చేయించింది. యువకుడి ఫోన్ బ్లాక్ చేసి, నిశ్చితార్థం, వారు దగ్గరగా ఉన్న ఫోటోలు చూపించి ...మురళీనగర్‌లోని తన ఇంట్లో మళ్లీ నిర్బంధించింది. తనను పెళ్లి చేసుకోక పోతే ఈ ఫోటోలతో పోలీస్ కేసులు పెట్టిందని...అతనిని వెళ్లకుండా చేస్తానని అతని వద్ద డబ్బులు కాజేసింది. ఆమె ఇంటి నుంచి అతను ఒకసారి పారిపోయేందుకు ప్రయత్నించగా సహచరులతో కలిసి కత్తితో చంపుతానని ప్రయత్నిం చింది. ఆమె సహచరులు కూడా జెమీమాను పెళ్లి చేసుకోకపోతే చంపేస్తామని బెదిరింపులకు దిగేవారు. ఎట్టకేలకు ఈనెల 4వ తేదీన బాదిత యువకుడు ఆమె నుంచి తప్పించుకుని భీమిలి పోలీసులకు ఆశ్రయించాడు. దీంతో పోలీసులు మురళీనగర్‌లో జెమీమాను ఆదుపులోకి తీసుకుని,. ఆమె నుంచి ల్యాప్టాప్, ట్యాబ్ మూడుఫోన్లు, కారు సీజ్ చేశారు. శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# సాహిత్యంలో నోబెల్

>> కొనసాగనుంది. వైద్య, భౌతిక, రసాయన శాస్త్రాల్లో నోబెల్ గ్రహీతల పేర్లను ఇప్పటికే వెల్లడించారు. గురువారం సాహిత్యంలో విజేతను ప్రకటించగా.. శుక్రవారం నోబెల్ శాంతి బహుమతి, ఈ నెల 14న అర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను వెల్లడిస్తారు. స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త, ఇంజినీర్, వ్యాపారవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరు మీదుగా ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఈ అవార్డును ప్రదానం చేస్తోన్న సంగతి విదితమే. 1896లో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మరణించగా.. 1901 నుంచి ఆయన ట్రస్ట్ ద్వారా ఈ అవార్డులను యేటా ప్రదానం చేస్తున్నారు. అవార్డు గ్రహీతలకు 11 లక్షల స్వీడిష్ క్రోనర్ (10 లక్షల డాలర్లు) నగదు అందుతుంది.

# విభజన లేనట్లే

>> కానీ ఇప్పట్లో కాదని వాటికి కొంత సమయం పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఇసుక లబ్యత విషయంలో కొన్ని ఇబ్బందులున్నాయని త్వరలోనే వాటిని చక్కదిద్దుతామని ముఖ్యమంత్రి తెలిపారు. భారీ వర్షాల వరదల వల్ల నదుల్లో నీరుండటంతో తవ్వకాలుజరగక ఇసుక లభ్యతతగ్గిందని చెప్పారు. రాత్రిపూట తవ్వకూడదు. లారీల్లో 20 టన్నులకు మించి ఇసుక లోడ్‌చేయకూడదనేఆంక్షలు పెట్టడం వల్లఇబ్బందులు ఎదరవుతు న్నాయా? అన్న ప్రశ్నక ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇసుక తవ్వకాలు జరిగే టప్పుడు కొన్ని పరిమితులుంటాయని నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆయన తెలిపారు.

# కమలాహారిస్ ప్రచారానికి విరాళాల వెల్లువ..
## బిలియన్ డాలర్లు వసూలు

**వాషింగ్టన్, అక్టోబరు 10:** వచ్చే నెలలో అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్, డెమోక్రటిక్ అభ్యర్థిగా కమలాహారిస్‌లు బరిలో ఉన్నారు. ఈ క్రమంలో హారిస్‌కు భారీస్థాయిలో మద్దతు వస్తున్నట్లు తెలుస్తోంది. ఆమె అభ్యర్థిగా బరిలో నిలిచినప్పటి నుంచి ఆమె ప్రచారానికి 1 బిలియన్ డాలర్ల విరాళాలు అందాయి. ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ బరిలో నిలిచినప్పటినుంచి ఆమె పూర్తిస్థాయి ప్రచారాన్ని మొదలుపెట్టారు.

ఇందులోభాగంగా ఆమె అభ్యర్థిగా పేర్కొన్న రోజున 25 మిలియన్ డాలర్లు అందాయి. దాదాపు ఒక నెలలోనే 500 మిలియన్ డాలర్లు సేకరించారు. ఇక, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు గత ఆగస్టులో 130 మిలియన్లు రాగా అదే నెల చివరాఖరున 294 మిలియన్ డాలర్లు సేకరించగలిగారు. అధ్యక్ష ఎన్నికల రేసు నుంచి జోబైడెన్ వైదొలిగి ఆయన స్థానంలో కమలాహారిస్ పేరును ప్రతిపాదించిన విషయం తెలిసిందే. ఆమె అభ్యర్థి అవుతారని అన్నప్పటి నుంచి డెమొక్రటిక్ పార్టీ పెద్ద ఎత్తున విరాళాలు అందుతున్నాయి. వచ్చే నెలలో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా డెమోక్రటిక్, రిపబ్లికన్ పార్టీలు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నాయి.

# దసరా దందా..
# నిలువుదోపిడి చేస్తున్న ప్రైవేటు ట్రావెల్స్
## ప్రయాణికుల నుంచి అధిక ఛార్జీలు వసూళ్లు
### ఒక్కో టిక్కెట్‌కు రూ.500నుంచి రూ.1000ల వరకు అదనం

**ఒంగోలు, ప్రభాతవార్త:** దసరా పండుగ సందర్భంగా ప్రైవేటు ట్రావెల్స్ దందా సాగుతుంది. జిల్లా నుంచి హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై, వైజాగ్ తదితర ప్రాంతాల్లో పలువురు ఉద్యోగం, విద్య నిమిత్తం వెళ్లి ఉన్నారు. వారందరూ స్వస్థలాలకు దసరాను పురస్కరించుకుని తిరిగి రావడాన్ని ప్రైవేటు ట్రావెల్స్ క్యాష్ చేసుకుంటుంది. సాధారణ ధరల కంటే అదనంగా వెయ్యి రూపాయలు ఒక్కో టిక్కెట్‌కు వసూళ్లు చేసుకుంటూ దోపిడికి పాల్పడు తున్నారు. దీంతో దసరా సెలవులకు సొంతూర్లకు వెళ్లాలనుకునే పలువురికి చుక్కలు కనిపిస్తున్నా యనడంలో అతిశయోక్తి లేదు. అటు ఆర్టీసీ, ఇటు రైల్వే టిక్కెట్‌లు ఇప్పటికే ఫుల్ అయిపోవడంతో తప్పనిసరిగా ప్రైవేటు ట్రావెల్స్‌ను వారు అడిగి నంత చెల్లించి ఆశ్రయించాల్సి వస్తుందని పలువురు వాపోతున్నారు. రవాణా శాఖ ఆదేశాలను కూడా ఈ ట్రావెల్స్ యాజమాన్యాలు పట్టించుకోకపోవడం గమనార్హం. విజయదశమి పండుగ సందర్భంగా దసరా సెలవులకు సొంతూర్లకు వెళ్లిన వారికి తిప్పలు తప్పడం లేదు. ప్రైవేటు ట్రావెల్ బస్సులు ముక్కుపిండి అదనపు ఛార్జీలు వసూళ్లు చేయడం వారికి తీవ్ర అసౌకర్యం కల్గిస్తుంది. ఈ సందర్భంగా ఆర్టీసీతో పాటు రైల్వేలో కూడా రద్దీ నెలకొంది. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణికులు ప్రైవేటు ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. అడిగేవారు లేకపో వడంతో అడ్డగోలుగా టిక్కెట్ ధరలు అమాంతంగా పెంచేశారు. జిల్లా కేంద్రమైన ఒంగోలుతో పాటు కనిగిరి, మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్ద లూరు, దర్శి, పొదిలి, కనిగిరి, సంతనూతలపాడు, సింగరాయకొండ, కొండపి, అద్దంకి, చీరాల ప్రాంతాలవారు సుదూర ప్రాంతాలైన బెంగుళూరు, చెన్నై, వైజాగ్, హైదరాబాద్ వంటి ప్రదేశాల్లో ఉద్యోగ రీత్య, బడుల నిమిత్తం, చదువు నిమిత్తం వెళ్లిన వారుఉన్నారు. జిల్లాలోని అన్ని పట్టణాలకు, గ్రామీణ ప్రాంతాలకు దసరా పండుగకు అక్కడి నుంచి తరలి వస్తున్నారు. ఈ పరిణామం ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలకు కాసులు కురిపిస్తుంది. దసరా సెలవులకు వృత్తి రీత్యా దూరప్రాంతాల్లో ఉంటున్న వారంతా సొంతూర్లకు బయలుదేరారు. ఆర్టీసీ రెగ్యులర్ సర్వీసులను సాధారణ ఛార్జీలతో నడుపుతుండగా పండుగ అనంతరం తిరిగి హైదరాబాద్ వెళ్లేందుకు మాత్రం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ప్రత్యేక ఛార్జీలతో కొన్ని బస్సులు నడుపుతున్నారు. కానీ ప్రైవేటు బస్సుల యాజమాన్యాలు అధిక ధరలకు టిక్కెట్లు విక్రయిస్తున్నాయి.

రోజువారి సర్వీసుల టిక్కెట్ల ధరల కంటే రూ.500ల నుంచి వెయ్యి, రూ.1500ల వరకు అదనంగా వసూళ్లు చేస్తున్నారు. ప్రైవేటు బస్సుల్లో అధిక ధరలకు టిక్కెట్లు విక్రయించకూడదన్న నిబంధనలు ఉన్నప్పటికి పండుగ సీజన్లో నాలుగు రాళ్లు వెనుకోసుకోవాలని ప్రైవేటు యాజమాన్యాలు తాపత్రాయపడుతున్నారు. పండుగ సంగతి ఎలా ఉన్నా ట్రావెల్స్ బస్సు టిక్కెట్ల ధరలతో ప్రయాణి కుల జేబులకు మాత్రం చిల్లుతప్పేలా లేదు. ఇప్పటి కైనా రవాణా శాఖ అధికారులు అధిక ఛార్జీలు వసూళ్లు చేస్తున్న ప్రైవేటు ట్రావెల్స్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. అధిక ఛార్జీలకు భయపడి కొన్ని కుటుంబాలు పండుగ అయినప్పటికి ప్రయాణాలు వాయిదా వేసుకోవడం గమనార్హం.

# విడదీయలేని బంధం

>> ప్రధాని మోడీ గాయత్రీ మంత్రి సహా వివిధశ్లోకాలను పఠించారు. బౌద్ధబిక్షువులతోకలిసి ప్రధాని మోడీ ప్రార్థనలుచేసారు. లావోస్ సంస్కృతి, వారసత్వ కట్టడాలు, ప్రాచీనకళల వివరాలతో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌ను ప్రధాని మోడీ తిలకించారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 10/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 002099
2nd Prize Rs.7000/- 37879
3rd Prize Rs.3500/-
05638 23673 24231 37326 41366
44034 45648 50246 50479 66563
4th Prize Rs.200/-
0131 1088 4008 4583 4769
6274 6515 8148 8161 9139
5th Prize Rs.100/-
0968 3622 3959 6183 6395
7547 8211 9214 9566 9967
6th Prize Rs.50/-
0073 1629 2906 4759 6503 8632
0161 1649 3007 4768 6633 8643
0234 1762 3184 4792 6854 8734
0293 1920 3365 4812 6993 8737
0342 1924 3587 5102 7119 8901
0498 1964 3615 5347 7124 8975
0505 1969 3663 5411 7126 8979
0595 2123 3694 5426 7357 9115
0643 2340 3999 5449 7389 9176
0755 2375 4047 5553 7437 9525
0885 2428 4156 5580 7571 9555
1071 2431 4247 5699 7660 9841
1181 2655 4251 5744 7863 9866
1194 2662 4356 5890 7977 9876
1488 2814 4485 5978 8147 9894
1542 2831 4690 6082 8191
1545 2897 4713 6392 8319

SINGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 481362
2nd Prize Rs.7000/- 61219
3rd Prize Rs.3500/-
09247 18749 24900 29930 42198
55609 58405 64199 64695 92899
4th Prize Rs.200/-
0623 1523 4869 5458 6137
6564 7770 8463 8596 8648
5th Prize Rs.100/-
0507 0561 1045 1466 3206
3501 5336 7609 8052 8766
6th Prize Rs.50/-
0040 1419 3529 5263 7199 8392
0051 1426 3561 5314 7315 8431
0164 1694 3574 5316 7388 8445
0335 1755 3587 5369 7390 8806
0345 1852 3598 5373 7418 8812
0350 2031 3797 5379 7434 8833
0406 2039 4100 5436 7552 8896
0422 2042 4125 5685 7654 8902
0436 2293 4435 5888 7679 8936
0461 2297 4446 5896 7764 9075
0745 2596 4512 5906 7836 9113
0772 2782 4556 5967 7867 9138
0974 2838 4610 6051 7892 9364
1056 2898 4857 6113 8021 9397
1233 3110 4879 6187 8111 9438
1355 3123 5052 6354 8199
1357 3357 5217 6891 8340

KUIL SERIES Dr No:15
1st Prize Rs.100000/- 389228
2nd Prize Rs.7000/- 01033
3rd Prize Rs.3500/-
15468 15487 29603 40228 47056
89193 89736 90521 92123 94763
4th Prize Rs.200/-
0754 2522 3373 3912 5208
5265 6562 6793 9006 9357
5th Prize Rs.100/-
0257 0759 1295 1523 2324
6889 7444 7526 8254 8831
6th Prize Rs.50/-
0329 1877 3368 5226 6880 8877
0369 2156 3831 5277 6903 8888
0485 2281 4029 5427 6970 8991
0571 2348 4048 5592 7123 9033
0664 2481 4231 5717 7164 9052
0666 2579 4394 5827 7333 9096
0757 2601 4404 5893 7637 9282
0848 2774 4436 5973 8068 9356
1123 2823 4494 6037 8105 9423
1159 2852 4589 6115 8212 9620
1163 2866 4675 6129 8298 9626
1315 2908 4756 6243 8338 9709
1349 2926 4971 6270 8423 9839
1354 3058 5049 6305 8458 9863
1382 3073 5106 6419 8484 9879
1534 3135 5123 6592 8502
1730 3240 5179 6719 8610

ROSA SERIES Dr No:15
1st Prize Rs.100000/- 288567
2nd Prize Rs.7000/- 00097
3rd Prize Rs.3500/-
03237 04572 04688 18014 28347
28656 52061 64812 71058 76351
4th Prize Rs.200/-
1304 1369 1840 2663 4165
4925 4944 5885 6439 9669
5th Prize Rs.100/-
0169 2622 2834 3426 4028
5604 8796 9106 9532 9960
6th Prize Rs.50/-
0006 1551 3765 5052 6947 8448
0134 1626 3856 5161 7027 8458
0174 1663 3894 5272 7041 8662
0342 2189 3984 5423 7094 8729
0350 2263 4164 5435 7241 8741
0488 2575 4171 5631 7503 9093
0500 2740 4183 5646 7555 9123
0744 2758 4307 5694 7600 9125
0770 2961 4377 5729 7638 9226
0794 3049 4434 5881 7654 9308
0798 3110 4442 6079 7691 9395
0848 3253 4525 6114 7720 9516
0939 3261 4662 6453 7908 9626
0945 3277 4716 6543 8151 9766
0975 3328 4746 6633 8227 9832
1142 3419 4862 6655 8300
1377 3470 5010 6698 8329

DEAR SERIES Dr No:15
1st Prize Rs.100000/- 599899
2nd Prize Rs.7000/- 23888
3rd Prize Rs.3500/-
20235 32597 47065 52777 58672
58780 62149 69795 72007 93093
4th Prize Rs.200/-
2962 2992 4214 5233 6668
7044 7286 7336 7822 9511
5th Prize Rs.100/-
0313 0987 1670 2505 2567
5263 6045 7399 8465 9465
6th Prize Rs.50/-
0033 1685 3629 5003 7181 8933
0065 1822 3666 5349 7202 8952
0297 1966 3705 5408 7318 8977
0377 2108 3864 5508 7325 9014
0755 2123 4015 5518 7402 9129
0797 2126 4178 5601 7644 9188
0830 2376 4206 5611 7674 9194
0846 2490 4210 5726 8108 9195
0930 2614 4261 5878 8115 9248
0984 2639 4335 6023 8125 9552
1098 2657 4413 6286 8311 9593
1208 3017 4530 6357 8432 9651
1231 3061 4588 6363 8482 9678
1252 3090 4610 6452 8488 9827
1306 3104 4699 6465 8568 9911
1514 3449 4899 7053 8667
1671 3559 4914 7105 8865

THANGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 167678
2nd Prize Rs.7000/- 83920
3rd Prize Rs.3500/-
01240 10924 21543 37674 53111
53564 56359 64843 65836 76762
4th Prize Rs.200/-
0360 1647 3528 4229 4409
5608 5935 7975 9643 9830
5th Prize Rs.100/-
0157 0638 0898 1546 1590
3016 5918 7295 8980 9143
6th Prize Rs.50/-
0323 1792 3337 4858 6740 8335
0358 1924 3422 4885 6793 8432
0456 2020 3440 4886 7123 8528
0605 2022 3695 4969 7233 8712
0872 2138 3773 4979 7281 8799
0914 2153 3782 5184 7306 8875
0954 2226 3818 5285 7387 8949
0998 2526 3994 5378 7491 9067
1077 2685 4061 5448 7580 9094
1214 2749 4121 5637 7653 9659
1289 2764 4203 5701 7778 9681
1398 2965 4218 5736 7935 9703
1449 2994 4241 5752 8034 9829
1453 3015 4282 5921 8051 9930
1500 3050 4342 5964 8178 9998
1505 3128 4394 6195 8304
1516 3210 4808 6568 8323

THE GOVERNMENT OF BODOLAND
Results of 10/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 925716
2nd Prize Rs.7000/- 41237
3rd Prize Rs.3500/-
02013 02884 08916 19741 29345
44793 53036 68303 84647 89781
4th Prize Rs.200/-
0234 1497 2879 3295 5507
6382 6761 7516 7893 9907
5th Prize Rs.100/-
2353 2744 3449 5058 5687
6284 6478 7802 8426 9126
6th Prize Rs.50/-
0000 1461 3042 5065 6558 8371
0047 1600 3131 5254 6612 8392
0217 1744 3194 5524 6938 8443
0221 1800 3341 5562 6977 8940
0224 1995 3521 5726 7030 8942
0269 2009 3611 5766 7156 9033
0435 2014 3861 5781 7206 9138
0520 2070 3937 5786 7303 9160
0796 2127 4012 5841 7498 9496
0905 2430 4121 5882 7518 9545
1007 2539 4156 6082 7529 9667
1181 2657 4165 6110 7538 9745
1210 2738 4373 6158 7635 9757
1222 2740 4486 6246 7702 9870
1384 2902 4673 6327 7755 9990
1386 2944 4885 6422 7793
1394 2990 4959 6445 8121

NALLANERAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 394635
2nd Prize Rs.7000/- 49419
3rd Prize Rs.3500/-
22498 26398 32599 53467 59124
60467 64454 75122 76357 88016
4th Prize Rs.200/-
2761 3073 4455 5228 5251
5307 5378 6018 8059 8277
5th Prize Rs.100/-
0007 1811 2344 2732 3367
5580 7185 8159 9626 9912
6th Prize Rs.50/-
0010 1500 3264 5187 7144 9108
0078 1684 3391 5254 7183 9115
0129 1704 3523 5543 7198 9142
0280 2056 3545 5581 7357 9229
0338 2136 3685 5781 7507 9242
0526 2312 3704 5804 7511 9257
0606 2370 3779 5805 7528 9258
0802 2423 3936 5809 7638 9425
0946 2461 4088 5881 7650 9453
1051 2542 4100 5926 8474 9464
1069 2555 4114 6039 8671 9578
1075 2955 4137 6145 8788 9689
1155 3030 4701 6256 8822 9708
1163 3136 4738 6307 8955 9889
1213 3158 4818 6448 8957 9934
1306 3166 4862 6810 9026
1343 3169 5087 6976 9104

KUMARAN SERIES Dr No:15
1st Prize Rs.100000/- 772681
2nd Prize Rs.7000/- 26098
3rd Prize Rs.3500/-
08539 17087 18986 28554 29869
31898 48481 53480 72668 88743
4th Prize Rs.200/-
1429 1528 2207 2214 3128
4557 6115 6236 7957 9331
5th Prize Rs.100/-
1241 1283 2242 2323 3854
4537 5155 5391 8672 8726
6th Prize Rs.50/-
0211 1869 3265 5795 6922 8761
0233 1905 3280 5830 7082 8776
0438 1950 3364 5975 7163 8781
0530 1979 3701 6032 7343 8847
0588 2044 3727 6043 7564 8876
0612 2097 3763 6063 7630 8950
0632 2128 3836 6064 7755 9073
0650 2278 3895 6111 7794 9341
0880 2299 4141 6159 8010 9531
0888 2428 4404 6219 8022 9548
1029 2601 4569 6223 8182 9589
1086 2866 4696 6295 8185 9795
1150 3100 4719 6324 8276 9882
1270 3110 5428 6395 8491 9901
1339 3130 5517 6552 8570 9943
1687 3142 5523 6711 8581
1848 3224 5736 6825 8592

VISHNU SERIES Dr No:15
1st Prize Rs.100000/- 468343
2nd Prize Rs.7000/- 44456
3rd Prize Rs.3500/-
00031 20401 25757 61067 68965
69809 72934 89219 91532 95681
4th Prize Rs.200/-
1102 1508 2006 2141 2676
5200 7246 9614 9729 9977
5th Prize Rs.100/-
0090 1002 3639 5350 6365
7271 7847 8264 8516 9544
6th Prize Rs.50/-
0133 1307 2535 4573 6444 7823
0153 1313 2803 4598 6499 8001
0154 1377 2921 4756 6632 8028
0315 1408 2990 4996 6684 8093
0352 1412 3253 5016 6768 8159
0388 1498 3332 5048 6911 8398
0393 1535 3444 5247 6996 8515
0479 1547 3612 5307 7052 8728
0519 1626 3676 5334 7080 8801
0641 1642 3704 5547 7187 9131
0877 1705 3761 5689 7278 9207
1020 1718 4227 5755 7361 9225
1032 1742 4301 5768 7581 9440
1161 1822 4365 5993 7615 9840
1271 2191 4400 6108 7641 9979
1275 2420 4440 6200 7647
1306 2511 4528 6403 7742

SWARNALAXMI SERIES Dr No:15
1st Prize Rs.100000/- 625110
2nd Prize Rs.7000/- 18724
3rd Prize Rs.3500/-
12549 29643 39970 48714 55005
59827 61087 74528 83202 95855
4th Prize Rs.200/-
0789 2011 2188 2331 2753
2754 4992 6430 8947 9250
5th Prize Rs.100/-
1726 1731 1945 2687 4799
4925 5192 5804 8127 9033
6th Prize Rs.50/-
0015 1611 2922 4356 6561 8362
0096 1613 2935 4393 6629 8364
0283 1705 3011 4415 6896 8547
0337 1723 3048 4434 6943 8645
0436 1803 3085 4646 7346 8772
0506 1937 3207 4714 7411 9018
0618 2034 3249 4782 7507 9076
0955 2053 3385 4800 7559 9127
1027 2142 3539 4822 7787 9221
1038 2196 3640 5083 7836 9409
1104 2328 3644 5191 7841 9451
1168 2414 3724 5209 7981 9472
1172 2720 3802 5594 8033 9486
1327 2729 3835 5610 8034 9495
1419 2749 4178 5712 8144 9632
1454 2794 4190 5837 8205
1594 2801 4235 6355 8269

LION SERIES Dr No:15
1st Prize Rs.100000/- 513101
2nd Prize Rs.7000/- 73538
3rd Prize Rs.3500/-
17690 26534 35576 59087 65213
72329 77677 86234 91919 97632
4th Prize Rs.200/-
0040 0895 1850 2671 4328
4530 5693 6763 7073 9278
5th Prize Rs.100/-
0337 1012 3585 3638 4477
6069 6462 7888 9194 9839
6th Prize Rs.50/-
0016 1533 3575 5324 7048 8357
0036 1582 3645 5377 7090 8563
0136 1669 3728 5468 7171 8600
0330 1790 3800 5566 7196 8923
0406 1887 3809 5708 7210 8929
0586 1928 3811 5772 7293 9002
0917 2058 3953 5776 7300 9152
1018 2457 4115 5843 7326 9473
1191 2488 4251 5950 7439 9475
1266 2669 4350 6266 7493 9499
1267 2778 4387 6284 7537 9630
1281 2862 4584 6355 7894 9709
1337 2873 4686 6422 7961 9754
1422 2931 4728 6821 8170 9759
1440 3334 4962 6852 8280 9857
1444 3350 5073 6907 8346
1472 3436 5150 7020 8356

## శ్రీమహాలక్ష్మి అలంకరణలో
# కన్యకాపరమేశ్వరి



### 6 కేజీల బంగారు ఆభరణాలు బిస్కెట్లు , 10 కేజీల వెండి వస్తువులు బిస్కెట్లు, నాలుగు కోట్ల విలువైన భారతీయ కరెన్సీ నోట్లతో అలంకరణ

**విశాఖపట్నం, అక్టోబరు 10 ప్రభాతవార్త:** ఓల్డ్ టౌన్‌లో కురుపాం మార్కెట్ ప్రాంతంలో గల 147 ఏళ్ళ పురాతన కన్యకాపరమేశ్వరి అమ్మ వారి ఆలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు గురువారం అమ్మవారిని శ్రీమహాలక్ష్మి రూపంలో అలంకరణ చేసి భక్తులకు దదర్శనం కలిగించినట్లు దేవస్థాన సంఘ అధ్యక్షులు అరిశెట్టి దినకర్, కార్యదర్శి పెనుగొండ కామరాజు తెలిపారు. ఈ సంద ర్భంగా తెల్లవారుజామున అమ్మవారి మూల విరాట్‌కు పాలు, పెరుగు, గంధం, తేనే వంటి 108 రకాల ద్రవ్యములు వివిధ రకాల పండ్ల రూపంలతో ప్రత్యేక అభిషేకం చేసి అమ్మవారిని వివిధ రకాల పూలతో సుందరంగా శ్రీమహాలక్ష్మి రూపంలో అలంకరించి స్వర్ణవస్త్ర సహిత సకలా భరణములు, 108 స్వర్ణపుష్ప ములతో నివేదన గావించారు. ఈసందర్భంగా ఆలయ గర్భగుడిలో సుమారు ఆరుకేజీల స్వర్ణభరణములు, బంగారు చీర, బంగారు కిరీటం, బంగారు బిస్కెట్లు, పది కేజిల వెండి వస్తువులు వెండి బిస్కెట్లుతో పాటు నాలుగు కోట్లు విలువ చేసే భారతీయ కరెన్సీ ఒక రూపాయి,రెండురూపాయలు, ఐదు రూపా యలు, పది రూపాయలు, 20 రూపాయలు, 50 రూపాయలు, వంద రూపాయలు, కరెన్సీ నోట్లుతో చేసిన అలంకరణ చూసి భక్తులు తన్మయత్వంచెందారు. గర్భగుడి మొత్తం ధనా గారంగా మార్చివేసిన వైనం భక్తులను ఆకట్టు కుంది. ఈ సందర్భంగా శరన్నవరాత్రుల ఉత్సవ కమిటి ఛైర్మన్‌లు కడిమిశెట్టి వెంకట రమణ, వెదుళ్ళపల్లి శ్రీనివాసరావు, పూసర్ల సంజీవి మాట్లాడుతూ గత 22ఏళ్ళు నుంచి శరన్నవరాత్రి ఉత్సవాల సమయంలో అమ్మ వారికి మహాలక్ష్మి అవతార రూపంలో కరెన్సీ నోట్లు,బంగారు, వెండి ఆభరణాలతో అలంకరణ చేయడం జరుగుతుందని చెప్పారు.

# ఆ 11మంది ఎపికే

>> చేసింది. తెలంగాణలోనే కొనసాగించాలన్న 11 మంది ఐఎఎస్‌ల విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. తెలంగాణలో కొనసాగుతున్న ఐఎఎస్ అధికారులను ఎపి కేడర్‌కు కేటాయించింది. ఈ మేరకు ఆయా ఐఎఎస్ అధికారులు వెంటనే ఎపిలో రిపోర్ట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ఐఎఎస్ అధికారుల పేరుతో లేఖను రాస్తూ వాటి కాపీలను తెలంగాణ, ఎపి చీఫ్ సెక్రటరీలకు కేంద్రం పంపింది. కేంద్రంలో అధికారంలో ఉన్న ఏన్డీఏ కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం పార్టీ... తనకు కావాల్సిన వాటిని సాధించుకుంటుంది. ఈ క్రమంలోనే తెలంగాణలో విధులు నిర్వహిస్తున్న ఐఎఎస్ అధికారులను రాష్ట్రానికి పంపించాలని సిఎం నారా చంద్రబాబునాయుడు చేసిన విజ్ఞప్తికి కేంద్రం ఒకే చెప్పింది. ఏపీలో రిపోర్ట్ చేసే జాబితాలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి, ట్రాన్స్‌కో,జెన్‌కో ఎండీ రొనాల్డ్ రోస్, వాకాటి కరుణ,వాణి ప్రసాద్,ప్రశాంతిలతో పాటు ఐపిఎస్‌లు అయిన అంజనీకుమార్, అభిషేక్ మహంతి, అభిలాష్ బిస్తులు ఉన్నారు. వీరందరూ తమకు తెలంగాణ కేడర్ కావాలని కేంద్రంలోని డీవోపీటీ శాఖకు గతంలో దరఖాస్తు చేసుకున్నారు. తాజాగా వీరి విజ్ఞప్తిని కేంద్రం తోసిపుచ్చింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందిన తర్వాత ఆమ్రపాలి కేంద్ర సర్వీసు నుంచి తెలంగాణ సర్వీసుల్లో చేరారు. ఆ తర్వాత సిఎం రేవంత్‌రెడ్డి ఆమెకు కీలక బాధ్యతలు అప్పగించారు. జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్, మూసీ రివర్ ఫ్రంట్ మేనేజింగ్ డైరెక్టర్, హెచ్‌జీసిఎల్ ఎండీ, హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ కమిషనర్‌గా కొనసాగుతున్న సమయంలోనే జిహెచ్ఎంసి కమిషనర్‌గా బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రంలో ఎంతో మంది సీనియర్ ఐఎఎస్ అధికారులు ఉన్నప్పటికే ఆమెకే ఐదు కీలక పోస్టులను సిఎం రేవంత్‌రెడ్డి కేటాయించారు. ఆ తర్వాత జరిగిన బదిలీల్లో మిగతా పోస్టులను నుంచి ఆమెను తప్పించి కేవలం జిహెచ్ఎంసి కమిషనర్‌గా పూర్తి స్థాయి బాధ్యతలు అప్పగించారు.

## వారం - వర్జ్యం

తేది : 11-10-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
అష్టమి మ.12.07
ఉత్తరాషాఢ తె.5.24
వర్జ్యం : మ.1.35-3.10
దు.ఉ.8.29-9.16, 2) మ.12.26-1.13
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** ఎంతో కాలంగా వేధిస్తున్న రుణాల నుండి బయటపడతారు. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**వృషభం :** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలను చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు.

**మిథునం:** భూవివాదాలు పరిష్కారమై నూతన ఒప్పందాలు కుదురుతాయి. ప్రయాణాలలో నూతనపరిచయాలు పెరుగుతాయి.

**కర్కాటకం :** సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. సేవా కార్య క్రమాలలో చురుకగా పాల్గొంటారు.

**సింహం:** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురైనా అధిగమిస్తారు.

**కన్య :** నూతన మిత్రులు పరిచయమై, నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సంఘంలో ప్రతిష్ఠలు పెరుగుతాయి.

**తుల :** సోదరుల నుండి ముఖ్య విష యాలు అందుకొంటారు. అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు.

**వృశ్చికం:** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. వృత్తి వ్యాపారా లలో స్వల్పలాభాలు పొందుతారు.

**ధనుస్సు:** సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మకరం:** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. సోదరులతో ఏర్పడిన మాటపట్టింపులు కొంతవరకు తీరుతాయి.

**కుంభం:** రాజకీయ, పారిశ్రామిక, కళారంగాల వారికి విశేషంగా రాణిస్తుంది.

**మీనం :** షేర్లు, భూములు క్రయ విక్రయాలలో స్వల్పలాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



పద్మ విభూషణ్

# శ్రీ. రతన్ ఎన్ టాటా

**28.12.1937 – 09.10.2024**

తన ఎనలేని సహాయ సహకారాలతో కేవలం టాటా గ్రూప్ ను తీర్చిదిద్దటమే కాకుండా మన జాతికి అమూల్యమైన సేవలు అందించిన నిజమైన అసాధారణ నాయకుడు శ్రీ. రతన్ నవల్ టాటా ఇక లేరని బాధాతప్త హృదయాలతో ఆయనకు వీడ్కోలు చెబుతున్నాం.

టాటా గ్రూప్ కోసం, శ్రీ టాటా ఛైర్మన్ కి మించిన బాధ్యతలు చేపట్టి సంస్థ పురోగతిలో కీలకమైన బాధ్యతలు వహించారు. ఆయన ప్రేరణకు ఉదాహరణగా నిలిచారు. శ్రేష్టత, సమగ్రత, వినూత్నతలకు అచంచలమైన నిబద్ధతతో, ఆయన నాయకత్వంలో టాటా గ్రూప్ తన నైతికతకు అనుగుణంగా ఎల్లప్పుడూ ఉంటూనే ప్రపంచవ్యాప్తంగా కూడా విస్తరించింది.

దాతృత్వానికి మరియు సమాజాభివృద్ధికి శ్రీ. టాటా అంకిత భావం లక్షలాది మంది జీవితాలను ప్రభావితం చేసింది. విద్య నుండి ఆరోగ్య సంరక్షణ వరకు, ఆయన చేపట్టిన చొరవలు భావి తరాల వారికి కూడా ప్రయోజనం కలిగించే విధంగా ఎంతో విస్తృతమైన ముద్ర వేశాయి. ప్రతి వ్యక్తిగత చర్యలో శ్రీ. టాటా నిజమైన వినయ విధేయతలే ఈ పని అంతటినీ బలపరుస్తోంది.

పూర్తి టాటా కుటుంబం తరపు నుండి, ఆయన కుటుంబానికి, సన్నిహితులకు మేము మా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాము. ఆయన ఎంతో అభిరుచి తో మార్గదర్శకత్వం వహించిన ఆదర్శాలను కొనసాగించడానికి మేము చేసే కృషి లో ఆయన వారసత్వం మమ్మల్ని ప్రేరేపిస్తూనే ఉంటుంది.

TATA

**టాటా సన్స్ & టాటా గ్రూప్ ఆఫ్ కంపెనీస్**

కోరికలు తీరటంతో సంతోషం కలుగదు. కొత్త కోరికలు పుడతాయి. కనుక సంతోషం అనేది సంతృప్తిపడటంలో ఉంది గానీ, కోరికల్ని తీర్చుకోవడంలో కాదు.

-ఇ. గిబ్బన్

# దివికేగిన పారిశ్రామిక దిగ్గజం

దేశ పారిశ్రామిక విప్లవానికి నాంది పలికిన ప్రముఖుడు, భారత పారిశ్రామికరంగ పితామహుడు దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటా ఇక లేరన్న వార్త అన్నివర్గాలను కలిచివేసింది. అటు రాజకీయరంగాల నుంచి ఇటు వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో అన్నింటా విషాదం అలుముకుంది. తరచూ వైద్యపరీక్షలకు వెళుతున్న ఆయన సహజంగానే ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూనే అనంతలోకాలకు వెళ్లిపోయారు. దేశ పారిశ్రామిక రంగాన్ని దశదిశల వ్యాపించడంతోపాటు భారత్ బ్రాండ్‌ను ప్రపంచస్థాయికి తీసుకెళ్లిన దిగ్గజ ప్రముఖుడుగా రతన్ టాటాకు పేరుంది. టాటా సన్స్ బోర్డుకు ఛైర్మన్‌గా వచ్చిననాటినుంచి కూడా పారిశ్రామిక సామ్రాజ్యాన్ని విస్తరించడంలో తనదైన వ్యూహాలు అమలుచేసిన రతన్ టాటా వివాదాలను ఎదుర్కొన్నా, సమస్యలు సవాళ్లు ఎదురయినా మొక్కవోని ధైర్యంతో ముందుకుసాగారు. ఎందరో యువ పారిశ్రామికవేత్తలకు రోల్‌మోడల్, మార్గదర్శకులుగా ఇప్పటికీ ఆయన్నే చెప్పుకుంటారు. టాటాగ్రూప్‌నే కాకుండా దేశ పారిశ్రామికరంగ రూపురేఖలు మార్చేసిన ఘనత రతన్‌టాటాదే. అంతర్గతంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ అంతే ధైర్యంగా టాటా ట్రస్టు తరఫున సేవలందిస్తూ వచ్చారు. ఒకనాడు అవమానించిన హుండై పట్ల మానవతావాదం చూపించి భారత్‌కు రప్పించడంలో సాయం చేయడంతోపాటు తానేమీ తగ్గేదిలేదన్నట్లు జాగ్వార్ ల్యాండ్ రోవర్‌లను కొనుగోలుచేసి బ్రిటన్ మార్కెట్‌లో సంచలనం కలిగించారు. ఇప్పటికీ ఈ లగ్జరీ కార్లు దేశ విదేశాల్లో తిరుగుతున్నాయంటే టాటాబ్రాండ్‌కు ఉన్న విలువ అలాంటిది. సామాన్య మధ్యతరగతికి అందుబాటులోకి చిన్నకార్లు తీసుకురావాలన్న తన కలను సాకారం చేసుకున్నారు. లక్షరూపాయలకే కారును తయారుచేసి తానే స్వయంగా నడుపుకుంటూ వచ్చి టాటా నానోను దేశానికి పరిచయం చేసారు. ఇప్పటికీ దేశ వీధుల్లో నానోకార్లు తిరుగుతున్నాయంటే అది రతన్ టాటా దూరదృష్టేనని చెప్పకతప్పదు. వాణిజ్యదృక్పథంతోపాటు వందేళ్ల చరిత్ర కలిగిన టాటా గ్రూప్ ఇప్పుడు మార్కెట్ విలువలు కూడా రూ.34 లక్షలకోట్లుపైమాటే. నిరంతరం ఏదో ఒక వ్యూహరచన. అన్ని విభాగాల్లోను తన వాణిజ్యసామ్రాజ్యాన్ని విస్తరించుకునేందుకే ప్రాధాన్యతనిచ్చారు. ఉద్యోగుల సంక్షేమం, వారి జీవనశైలికి కూడా అంతేప్రాధాన్యతనిచ్చిన టాటా గ్రూప్ పరిశ్రమలు ఉప్పు నుంచి ఐటిరంగం, ఆటోమొబైల్స్,రసాయనాలవరకూ అన్నింటా విస్తరించడం వెనుక రతన్‌టాటా కీలక కృషేనని నిస్సందేహంగా చెప్పవచ్చు. టాటాగ్రూప్‌లో అత్యంత కీలకమైన టాటాట్రస్ట్స్ ఛైర్మన్ పదవి. టాటాసన్స్‌లో 66శాతం శ్రీదోరబ్జి టాటా, రతన్‌టాటా ఇతర ట్రస్ట్‌ల అధీనంలో ఉంటాయి. టాటాగ్రూప్‌మొత్తంగా ఉన్న టాటా సన్స్ వాటాలను 52శాతానికి పెంచడంలో కూడా కీలక కృషిచేసారు. 50వేల కోట్లకుపైగా నష్టాల కడలిలో కొట్టుకుపోతున్న ఎయిర్ ఇండియాను మళ్లీ తానే కొనుగోలు చేసి అంతర్జాతీయంగా ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న విమానయాన సంస్థకకు మళ్లీ జీవంపోసారు.స్వాతంత్ర్యం రాకముందునుంచి కూడా తొలి విమాన సంస్థగా ఎయిర్ ఇండియా భారత్‌లో విహరించింది. కాలక్రమేణా ప్రభుత్వ రంగంలోకి వచ్చినప్పటినుంచి నష్టాలనే చవిచూసింది. తాను జీవంపోసిన సంస్థ అంతరించిపోవడం సుతరామూ ఇష్టంలేని రతన్‌టాటా తన హయాంలోనే ఆసంస్థనుకొనుగోలుచేసి ఉన్నతప్రమాణాలతో తీర్చిదిద్దారు. పల్లోంజి కుటుంబ ప్రతినిధులనుంచి గట్టిపోటీ వచ్చినా మెజార్టీ బోర్డు సభ్యు ల ఆమోదంతో ఛైర్మన్ పదవిని చేపట్టారు. తదనంతరం ఆయన తప్పుకుని టాటాగ్రూప్‌కు ఛైర్మన్ ఎమెరిటస్‌గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. టాటా వారసులపై చర్చ లు కొనసాగుతున్న తరుణంలో దేశ పారిశ్రామికరంగానికి దిక్సూచిగా నిలిచిన రతన్‌టాటా వంటిమహనీయులుమళ్లీ రావాలి. కార్పొరేట్ రంగాన్ని విశ్వవ్యాప్తం చేయడంలో టాటావంటి తలపండిన అనుభవజ్ఞులు దేశ పారిశ్రామిక రంగానికి ఎంతో అవసరం అని నిస్సందేహంగా చెప్పగలం. అటు ఉత్పత్తి, సేవలరంగంలో తనదైన ముద్ర వేసిన రతన్‌టాటా రాజకీయాలవైపు మాత్రం వెళ్లలేదు. అవకాశాలు వెదుక్కొంటూ వచ్చినా కూడా ఆయన సున్నితంగా తిరస్కరించారు. ఎంతో మొక్కవోని ధైర్యంతో కొనసాగిన రతన్ టాటాను ఒకే ఒక్కఅంశం కలిచివేసింది. ముంబయి ఉగ్రదాడులపరంగా తాజ్‌హోటల్‌లో ముష్కరులు చేసిన మారణకాండకు ఆయన కకావికలం అయిపో యారు. అదే ఇప్పటికీ ఆయన్ను అత్యధికంగా బాధించిన అంశంగా చెపుతారు. ఈ దాడితో దేశ ఆర్థికవ్యవస్థ అత లాకుతలం అయింది. బ్యాంకింగ్‌రంగం, ఇనుము ఉక్కు రంగంలో కూడా ఒడిదొడుకులు ఎదురయ్యాయి. అయినా కూడా సడలిపోని ధైర్యంతో రతన్‌టాటా వాటన్నింటినీ పునరుద్ధరించి ప్రగతి పథంలోకి తెచ్చారు. వాణిజ్యదృక్పథంతో పాటు మానవతాదృక్పథం కూడా మెండుగా ఉన్న రతన్‌టాటా వీధి శునకాలపట్ల ఎంతో మమకారం చూపించారు. ముంబయిలో ఉన్న టాటాల పురాతన భవనం బాంబే హౌస్‌ను ఆ శునకాలకోసమే కేటాయించి వాటికి ప్రత్యేక ఏర్పాట్లుచేసి మానవతావాదుల్లో చెరగని ముద్రవేసుకు న్నారు. కరోనా సమయంలో ఉద్యోగాలు కోల్పోతూ కుటుంబాలు రోడ్డున పడుతున్నవేళ తన గ్రూప్ సంస్థల ఉద్యోగులకు నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. దేశ ఆర్థికవృద్ధికి కీలక పాత్రపోషించిన రతన్ టాటాలాంటి దిగ్గజపారిశ్రామిక వేత్తలు దేశానికి మరెంతో అవసరం. రతన్‌టాటా భారత దేశ ప్రజల మనస్సుల్లో చెరగని ముద్రవేసుకుంటారని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.

మంచి కార్యం తలపెట్టిన వాడికి దృఢచిత్తం, సింహబలం వాటంతట అవే సమకూరుతాయి.



థామస్ ఫుల్లర్

ఆత్మవిశ్వాసం, స్వయం పోషకత్వం ఉత్తమ స్వభావానికి మూల స్తంభాలు వంటివి.



వినోబా భావే

# బాలికల ప్రగతి గమనంలో అడ్డుగోడలెందుకు?

**బాల్య వివాహాలను అరికట్టి,లింగ సమానత్వం సాధించటం,పోషకాహార లోపాన్ని అరికట్టి, బాలికలను సంపూర్ణ ఆరోగ్యవంతులను చేయటం కోసం కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. ఎక్కడ ఏచిన్న సంఘటన జరిగినా, ప్రభుత్వాల తప్పిదంగా చూడటం, రాజకీయ కోణంలో ఆలోచించటం సరైన పద్ధతి కాదు.బాలికల భద్రత ప్రభుత్వాల బాధ్యత. అయితే సమా జంలోని ప్రతి వ్యక్తి బాలికలపట్ల కొనసాగుతున్న అణచివేత, అరాచకాలు,అత్యాచారాలు, హత్యలపట్ల జాగరూకత వహించాలి. బాలికలపై అత్యాచారాలు చేసిన వారిని, హత్యలకు పాల్పడిన వారిని కాలయాపన చేయకుండా కఠినంగా శిక్షించాలి. రాజకీయాలకు అతీతంగా ఆడపిల్లల భద్రత విషయంలో సమష్టి బాధ్యత తీసుకోవాలి.**



సుంకవల్లి సత్తిరాజు

ఎప్పుడైతే బాలికలు నిర్భయంగా విద్యాలయాలకు అడుగుపెట్టి, నిరాటంకంగా విద్యను అభ్యసించి, మానసికంగా పరిణతి చెంది, జ్ఞానమనే సాగరంలో ఓలలాడతారో, భవిష్యత్తును అర్థవంతంగా తీర్చిదిద్దుకునే క్రమంలో అత్యంత శ్రద్ధాసక్తులు ప్రదర్శించి,ఆటపాటలతో అలరించి, మానసికోల్లాసంతో తమ ఎదుగుదలకు నిర్మాణాత్మకమైన పంథాను అనుసరిస్తూ, ముందుకు సాగుతారో ఆనాడే సమాజం నిజమైన పరివర్తన చెందుతుంది. అప్పుడే ప్రపంచం, దేశం నిజమైన ప్రగతికి నిర్వచనంగా మారుతుంది. ఈ సమస్త సృష్టిలో ప్రతి జీవి స్వేచ్ఛగానే మనగలుగుతున్నది. దురదృష్టవశాత్తూ మానవరూపం దాల్చిన జీవుల్లో కొందరికి మాత్రమే స్వేచ్ఛ లభించింది.లింగ భేదం ఆధారంగా దారుణమైన వ్యత్యాసాలు చూపిస్తూ, సరిహద్దు రేఖలు నిర్ణయించి, ఆడవారిని అన్ని విషయాల్లో ఆమడ దూరం పెడుతూ, వివక్షతకు గురి చేయటం, హింసించటం అనాగరికం, అభ్యంతరకరం. ఈ ఆధునిక కాలంలో కూడా ఈ సామాజిక రుగ్మత కొనసాగుతుండటం అత్యంత దుర్మార్గం. లింగవివక్షత ఆధునిక ప్రపంచానికి శాపం. లింగ వివక్షతకు అంతం లేదా? కాలక్రమంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయి. ఆడపిల్లలను చులకనగా చూసే భావం నశిస్తున్నది. మహిళలు ఉన్నతంగా ఎదగాలంటే వారి బాల్యదశలో విద్యాభ్యాసం సక్రమంగా కొనసాగాలి. బాలికలు భవిష్యత్తులో రాణించాలంటే అందుకు పాఠశాల విద్య పునాదిలా నిలుస్తుంది. అయితే కొన్నిదేశాల్లో ఇంకా బాలికలకు విద్యావకాశాలను దూరం చేస్తున్నారు. బాల్యదశలోనే వివాహాలు చేస్తూ కుటుంబ బాధ్యతలను అప్పగిస్తున్నారు. మోయలేని బరువు బాధ్యతలను చిన్నతనంలోనే బలవంతంగా మోస్తూ, పురుషాధిపత్యాన్ని అధిగమించలేక,నిస్సహాయులై,అనారోగ్యవంతులై బాల్యంలోనే వృద్ధాప్యాన్ని చవిచూస్తున్న బాలికల దైన్యస్థితిని అధ్యయనంచేసి, కూలంకషంగా విశ్లేషించి వారు ఎదుర్కొంటున్న సమస్యలకు చరమగీతం పాడాలి. అంతర్జాతీయ సమాజం చిత్తశుద్ధితో కూడిన బలమైన ఆచరణాత్మకమైన ప్రణాళికలను రూపొందించి, అమలుచేయాలి. 'బాలిక' అనే పదానికి నిర్వచనం ఒక్కో చోట ఒక్కో విధంగా ఉంది. కొన్ని దేశాల్లో 12సంవత్సరాల లోపుగల ఆడపిల్లలను బాలికలుగా పిలుస్తున్నారు. కొన్ని చోట్ల 14 సంవత్సరాల వయస్సును, మరికొన్ని చోట్ల 18సంవత్సరాల లోపుగల ఆడవారిని బాలికలుగా నిర్వచిస్తున్నారు. యుక్తవయసులోపుగల ఆడపిల్లలను బాలికలుగా పిలవటం సహేతుకం. ఈ ప్రపంచంలో 50.28 శాతం మగవారు, 49.72 శాతం ఆడవారు ఉన్నారు. ప్రతి 115మందికి 100 మంది స్త్రీలున్నారు. 2024వ సంవత్సరంలో వెలువడిన ఒక సర్వేలో జననాల లింగ నిష్పత్తి ప్రతి 100 మంది బాలికలకు 107 బాలురుగా అంచనా వేశారు. ప్రపంచంలో 10-14 సంవత్సరాల వయస్సుగల బాలురు 353 కోట్ల మంది కాగా, 331 కోట్ల మంది బాలికలున్నారని అంచనా. 15-19 సంవత్సరాల వయస్సుగల వారిలో 335 మంది మగవారిగా, 315 మంది ఆడవారిగా కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. భారతదేశంలో సుమారు 74కోట్లమంది మగ జనాభాఉంటే, సుమారు 70 కోట్ల మంది ఆడ జనాభా ఉందని 2024 సర్వే నివేదిక తేటతెల్లం చేసింది. జనాభాలో ఏర్పడిన ఈ లింగ అసమానత్వం భవిష్యత్తులో తీవ్ర ప్రభావం చూపే అవకాశాలున్నాయి. అర్జెంటీనాలో లింగ వివక్షతకు తావు లేకుండా వివాహ పరిమితిని 21 సంవత్సరాలుగా నిర్ణయించి సమానత్వం పాటించటం జరిగింది. బ్రెజిల్‌లో స్త్రీ, పురుషుల వివాహ వయస్సు 18సంవత్సరాలు. కెనడాలో ఈ




పరిమితి 19సంవత్సరాలుండగా, చైనాలో ఆడపిల్లలకు 20, మగపిల్లలకు 22 సంవత్సరాలు వివాహ వయోపరిమితిగా నిర్ణయించారు. ఇరాన్, ఇరాక్, ఆఫ్ఘన్, ఫ్రాన్స్‌లలో తక్కువ వయస్సులో ఆడపిల్లల వివాహం చేస్తున్నారు. భారత ప్రభుత్వం మహిళల వివాహ వయసును 18 నుండి 21 సంవత్సరాలకు పెంచాలని కేంద్ర క్యాబినెట్ 2021లో నిర్ణయించింది. హిమాచల్‌ప్రదేశ్‌లో మహిళల వివాహవయసును 21 సంవత్సరాలకు పెంచారు. భారతదేశంలో ప్రతి 1000 మంది మగవారికి 985 మంది స్త్రీలున్నారని మరికొన్ని నివేదికలు తెలియజేస్తున్నాయి.వివిధసర్వేలు విభిన్నమైన గణాంకాలతో అస్పష్టమైన సమాచారమందిస్తున్నాయి. ఈ అంచనాల ఆధారంగా స్త్రీ జనాభా భవిష్యత్తులో కూడా పెరుగుతుందని భావించలేము. దేశంలో జనగణన జరిగితే కచ్చితమైన సమాచారం లభిస్తుంది. హత్యలు, భ్రూణ హత్యలు, అత్యాచారాలు వంటి సంఘటనల కారణంగా వర్తమాన సమాజంలో స్త్రీ భద్రత కరువైనది. బాలికలపై ప్రతి విషయంలోను అనేక కట్టుబాట్లు, నిర్బంధాలు కొనసాగుతున్నాయి.బాలికల భద్రత కూడా ప్రశ్నార్థకంగా మారింది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్తులో ఆడపిల్లల జనాభా గణనీయంగా తగ్గే సూచనలు కనిపిస్తున్నాయి. ఇలాంటి పరిణామాలు గనుక ఏర్పడితే ఊహాతీతమైన సంఘటనలు చోటుచేసుకునే అవకాశముంది. బాలికల హక్కుల పట్ల, మహిళ భద్రత పట్ల దూరదృష్టితో ఆలోచించిన వారెంతో మంది ఉన్నారు. బాలికల హక్కులకోసం, మహిళల ఆత్మగౌరవంకోసం పోరాడిన మాజీ అమెరికా అధ్యక్షుడుఫ్రాంక్లిన్ డి. రూజ్‌వెల్ట్ సతీమణి అన్నా ఎలానార్ రూజ్‌వెల్ట్ జ్ఞాపకార్థం ఆమె జన్మదినమైన అక్టోబర్ 11వ తేదీని "అంతర్జాతీయ బాలికా దినోత్సవం" గా ఐక్య రాజ్యసమితి ప్రకటించింది. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో "ప్లాన్ ఇంటర్నేషనల్" స్వచ్ఛంద సంస్థకు చెందిన కెనడాలోని ప్రతినిధుల పట్టుదలతో ఐక్యరాజ్య సమితి ఒక తీర్మానం ద్వారా అంతర్జాతీయ బాలికా దినోత్సవానికి నాంది పలికింది. 14 సంవత్సరాల లోపుగల బాలికలను విద్యకు దూరంచేసి, పనుల్లో పెట్టటం, బాల్యవివాహాలు చేయటం, లైంగిక హింస, అత్యాచారాలకు పాల్పడటం వంటి సంఘటనలు ప్రపంచంలోని అనేక దేశాల్లో విశృంఖలంగా కొనసాగుతున్నాయి. ఈ అరాచకాలకు అంతం పలకటమే అంతర్జాతీయ బాలికా దినోత్సవ ధ్యేయం. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయటం వలన సమాజంలో మహిళలు గౌరవంగా జీవిస్తారు. భావితరాల బాలికలకు భద్రమైన జీవితం లభిస్తుంది. బాల్యవివాహాల వలన అనేక సమస్యలు ఏర్పడతాయి. భారతదేశంలో గతంలో కంటే వరకట్న సమస్య చాలా వరకు తగ్గుముఖంపట్టింది. బాలికా విద్య పెరగటమే దీనికి కారణం. ఆర్థిక స్వాతంత్ర్యం పెరగటం వలన పురుషులపై ఆధారపడే పరిస్థితులు తగ్గిపోతున్నాయి. అయితే ఇలాంటి పరిస్థితులు అన్ని చోట్లా లేవు. యునిసెఫ్ నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా సుమారు 122 మిలియన్లమంది బాలికలు పాఠశాల విద్యకు నోచుకోలేదు.అఫ్ఘానిస్థాన్, సిరియా, సోమాలియా, యెమన్‌లాంటి దేశాల్లో బాలికలు తీవ్రంగా అణచివేయబడుతున్నారు. అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్లు బాలికల విద్యపట్ల,మహిళల ఉద్యోగాలపట్ల కఠినమైన ఆంక్షలు విధించారు. అఫ్ఘాన్‌లో బాలికల అక్షరాస్యత 15 శాతం కంటే తక్కువగా ఉంది.భారతదేశంలో బాలికల విద్య కోసం కేంద్రప్రభు త్వం బేటీ "బచావో, బేటీ పడావో కార్యక్రమాల ద్వారా బాలికావిద్యను ప్రోత్సహిస్తూ, బాలికల సంరక్షణకోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నది.బాల్య వివాహాలను అరికట్టి,లింగ సమానత్వం సాధించటం,పోషకాహార లోపాన్ని అరికట్టి, బాలికలను సంపూర్ణ ఆరోగ్యవంతులను చేయటం కోసం కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. ఎక్కడ ఏచిన్న సంఘటన జరిగినా, ప్రభుత్వాల తప్పిదంగా చూడటం, రాజకీయ కోణంలో ఆలోచించటం సరైన పద్ధతి కాదు.బాలికల భద్రత ప్రభుత్వాల బాధ్యత. అయితే సమాజంలోని ప్రతి వ్యక్తి బాలికలపట్ల కొనసాగుతున్న అణచివేత, అరాచకాలు,అత్యాచారాలు, హత్యలపట్ల జాగరూకత వహించాలి. బాలికలపై అత్యాచారాలు చేసిన వారిని, హత్యలకు పాల్పడిన వారిని కాలయాపన చేయకుండా కఠినంగా శిక్షించాలి. రాజకీయాలకు అతీతంగా ఆడపిల్లల భద్రత విషయంలో సమష్టి బాధ్యత తీసుకోవాలి. గత ప్రభుత్వాలు,ప్రస్తుత ప్రభుత్వాలు బాలికల కోసం,బాలికల విద్య కోసం,భద్రత కోసం ఎన్నోప్రణాళికలు రూపొందించి అమలుచేసాయి.ఎన్ని ప్రణాళికలు రూపొందించినా, ఆడపిల్లల విషయంలో సమాజంలో మార్పురాకపోతే ఎలాంటి ప్రయోజనం ఉండదు. ●

# ఆహార కల్తీ ఆందోళనలో ప్రజలు

డాక్టర్ కృష్ణ కుమార్ వేపకొమ్మ

తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదంలో కల్తీపై అనుమానాలు ప్రజల్లో చర్చలకు దారితీసాయి. భక్తులకు అందించే ప్రసాదంలో హానికరమైన లేదా నకిలీ పదార్థాలు ఉండే అవకాశమున్నందున ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటన భారతదేశంలో ఆహార కల్తీ సమస్యను మరింత స్పష్టంగా వెలుగులోకి తీసుకొచ్చింది. ఆహార కల్తీ ఒక ప్రముఖ సామాజిక ఆరోగ్య సమస్యగా మారింది. దాని ప్రభావం ప్రపంచవ్యాప్తంగా 57 శాతం మందిని చేరుకుంది. న్యూఢిల్లీ, హైదరాబాద్ వంటి ప్రధాన నగరాల్లో ఆహార భద్రతపై ఈ ధోరణి విస్తరించడంతో ప్రజలకు అనేక ప్రమాదాలు ఏర్పడుతున్నాయి.ఇటీవల న్యూఢిల్లీలో దాదాపు 15 టన్నుల కల్తీ భారతీయ మసాలా దినుసులనుస్వాధీనం చేసుకున్నారు. కుళ్లిన ఆకులు,చెడిపోయిన బియ్యం, యాండ్లు, మిల్లెట్లు, మిరపకాయలు 'నకిలీ మసాలా' తయారీలో ఉపయోగించినట్లు తేలింది. హైదరాబాద్‌లో కల్తీ ఆహార పదార్థాలు విక్రయాలు ముమ్మరంగా సాగుతున్నాయి. దీంతో నగరవాసులు ఆందోళన చెందుతున్నారు. టీ, కాఫీ, పంచదార, పాలు, తేనె, సుగంధ ద్రవ్యాలు, నూనెలు, ఐస్‌క్రీములు, ఆహార ధాన్యాలతో సహా కల్తీ నిత్యావసర వస్తువులు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయని అధికారులు తెలిపారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) గణాంకాల ప్రకారం 2022లో భారతదేశంలోని 19 ప్రధాన నగరాల్లో ఆహార కల్తీకి సంబంధించి 291కేసులు నమోదయ్యాయి. భారతదేశంలో 20శాతం పైగా ఆహారం కల్తీ లేదా నాణ్యత లేని దానిగా గుర్తించబడింది. పాలు, పంచదార, టీ,కాఫీ, తేనె, నూనె వంటి నిత్యావసర వస్తువులు కూడా కల్తీకి గురవుతున్నాయి. పాఠశాలల్లో కల్తీ ఆహారం తినడం వల్ల పిల్లలకు తీవ్రమైన ఆరోగ్యసమస్యలు ఏర్పడుతున్నాయి. అలాగే పండ్లు, కూరగాయలు, చికెన్, వీటిలో కూడా హానికరమైన రసాయనాలు లభించినట్లు నిర్ధారించబడింది. పాట్నా, చెన్నై వంటి నగరాలలో ఆహారంలో సీసం వంటి ప్రమాదకరమైన పదార్థాలు అధికంగా ఉండడం పట్ల అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. ఆహార కల్తీ ప్రధాన ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తుంది. ఇది తేలికైన ఆరోగ్య సమస్యల నుండి తీవ్రమైన అనారోగ్యాల వరకు విస్తృతంగాఉంటుంది. 2023లో ఫుడ్స్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక పరిశోధన ప్రకారం కల్తీచేసిన ఆహారాన్ని తినేవ్యక్తుల్లో అతిసారం,హృదయ సంబంధవ్యాధులు, అలెర్జీ ప్రతిచర్యలు,వికారం, మధుమేహం వంటి అనారోగ్యాలు తరచుగా కనిపిస్తున్నాయి. తిరుపతి ప్రసాదంలో కల్తీ సమస్య ప్రస్తుతం ఆహారభద్రతపై 'మేల్కొలుపు కాల్'గా మారింది. ఆహార పదార్థాల కల్తీని అరికట్టేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదు. ఆహార కల్తీని నిరోధించడానికి సరైన సహకారం అవసరం, దీనికి ప్రభుత్వం, ఆహార పరిశ్రమ ప్రమేయం అవసరం. ప్రభుత్వాలు, ఆహారపరిశ్రమల వ్యాపారాలు కల్తీని అరికట్టేందుకు కఠినమైన నియమాలను అమలు చేయాలి. ఉత్పత్తి విధానాలు, కచ్చితమైన లేబులింగ్, నాణ్యత నియంత్రణలు కల్తీని తగ్గిస్తాయి. కఠినమైన ఆహార భద్రతా చట్టాలు సాంకేతిక అవగాహన, పెట్టుబడులు, ఆధునిక పరీక్షా పద్ధతులు కల్తీని త్వరగా గుర్తించడంలో సహాయపడతాయి. ఈరోజున ఎఐ సహకారంతో కల్తీకి సంబంధించి మరిన్ని మానవ పరిశోధనలు సమగ్ర పరిష్కారాలను అందించగలవు. ●

# పునరుత్పాదక రంగ ఉపాధి కల్పనలో భారత్ భేష్

డి.జె మోహన రావు

అంతర్జాతీయ పునరుత్పాదక ఇంధన సంస్థ (ఐఆర్ఇఎన్ఎ) అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) సంయుక్తంగా విడుదల చేసిన నివేదిక 2024 విడుదల చేసింది. ఇది పునరుత్పాదక ఇంధన విస్తరణ, పారిశ్రామిక వృద్ధి, నైపుణ్యాభివృద్ధి, లేబర్ మార్కెట్ కార్యక్రమాలకు సంబంధించిన ఉద్యోగాల సృష్టిని ప్రభావితం చేసే ప్రభుత్వ, ప్రైవేట్ రంగ విధానాలను నివేదిక అంచనా వేస్తుంది. ఇది పునరుత్పాదక ఇంధన రంగంలో ఉపాధి ధోరణుల సమగ్ర అవలోకనాన్ని అందిస్తుంది. ఈ నివేదిక ప్రకారం పునరుత్పాదక శక్తిరంగంలో 2023లో కల్పించబడ్డ ఉద్యోగాలు 1.67 కోట్లుగా నమోదయ్యాయి. అంతకు ముందు యేడాది ఇవి 1.37కోట్లుగా ఉన్నాయి. ఇది 18శాతం వార్షిక పెరుగుదలకు సమానం. అయితే ప్రపంచవ్యాప్తంగా ఒకే తీరునలేదు. ప్రపంచ సౌర, పవన సామర్థ్యంలో మూడింట రెండువంతులు చైనాలోనే ఉద్యోగాలు కల్పించబడ్డాయి. 70.4 లక్షల పునరుత్పాదకశక్తి ఉద్యోగాలతో చైనా అగ్రగామిగా ఉంది. ఇది ప్రపంచ మొత్తంలో 46శాతానికి సమానం. తరువాత స్థానంలో 18లక్షల ఉద్యోగాలతో యూరోపియన్ యూనియన్, 15.6 లక్షలతో బ్రెజిల్ ఉంది. యునైటెడ్ స్టేట్స్, ఇండియాలు ఒక్కొక్కటి దాదాపు పది లక్షల ఉద్యోగాలను కల్పిస్తున్నాయి. వేగంగా అభివృద్ధి చెందుతున్న సోలార్ ఫొటోవోల్టాయిక్స్ రంగం నుండి బలమైన ప్రేరణ కొనసాగింది. ఇది ప్రపంచవ్యాప్తంగా 72 లక్షల ఉద్యోగాలకు మద్దతు ఇచ్చింది. వీటిలో 46 లక్షలు చైనాలోనే ఉన్నాయి. ద్రవ జీవఇంధనాలు రెండవ అతిపెద్ద ఉద్యోగాలను కల్పిస్తున్నాయి.తరువాల జలవిద్యుత్, పవన రంగాలలో ఉన్నాయి. జీవ ఇంధనాల ర్యాంకుల్లో బ్రెజిల్ అగ్రస్థానంలో ఉంది. ఈ రంగంలో ప్రపంచంలోని 28 లక్షల ఉద్యోగాలలో మూడవ వంతు వాటాను కలిగి ఉంది. విపరీతమైన ఉత్పత్తి ఇండోనేషియాను రెండవస్థానంలో ఉంచింది. ఇది ప్రపంచ జీవ ఇంధనాల ఉద్యోగాలలో నాలుగింట ఒక వంతుకుసమానం. బ్రెజిల్, చైనా, భారతదేశం, పాకిస్థాన్, వియత్నాం పరిశ్రమలలో అతిపెద్ద యజమానులుగా ఉన్నాయి. పవనరంగంలో చైనా, ఐరోపాలు ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాయి. టర్బైన్ తయారీ,ఇన్‌స్టాలేషన్‌లలో అగ్రగామిగా ఈ దేశాలు ప్రపంచవ్యాప్తంగా మొత్తం 15 లక్షల ఉద్యోగాలకు వరుసగా 52 శాతం, 21 శాతం సహకారం అందించాయి. అపారమైన వనరులు ఉన్నప్పటికీ ఆఫ్రికా ప్రపంచ పునరుత్పాదక పెట్టుబడిలో కొద్దిపాటి వాటాను మాత్రమే పొందుతోంది. ఇది 2023లో మొత్తం 3.24 లక్షల పునరుత్పాదక ఉద్యోగాలను మాత్రమే కల్పించాయి. 2030 నాటికి పునరుత్పాదక శక్తి సామర్థ్యాన్ని మూడు రెట్లు పెంచాలంటే ప్రపంచం వేగవంతంగా చర్యలు తీసుకోవాలి. 2023లో ఈ రంగంలో మనదేశం మొత్తం10.2లక్షల ఉద్యోగాలను కల్పించింది. దేశంలో పునరుత్పాదక రంగంలో ఉద్యోగాల కల్పనలో జలవిద్యుత్ రంగం దాదాపు 4,53,000ఉద్యోగాలను కల్పించి



అగ్రగామిగా ఉంది. ప్రపంచ మొత్తంలో 20శాతం వాటాను కలిగి ఉంది. చైనా తర్వాత రెండవది. భారతదేశంలోని సోలార్ పి.వి రంగం ఆన్‌గ్రిడ్,ఆఫ్‌గ్రిడ్ సిస్టమ్‌లలో దాదాపు 3,18,600 మంది ఉద్యోగులను కలిగి ఉంది. భారతదేశం 2023లో 9.7 గిగావాట్ సౌర పివి సామర్థ్యాన్ని జోడించింది. కొత్త ఇన్‌స్టాలేషన్‌లు సంచిత సామర్థ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఐదవ స్థానంలో నిలిచింది. ఇది సంవత్సరం చివరి నాటికి 72.7 గిగా వాట్సుకి చేరుకుంది. భారతదేశం కార్యాచరణ మాడ్యూల్ తయారీ సామర్థ్యం 2023లో 46 గిగావాట్స్‌గా ఉంది. 2024లో 58 గిగావాట్స్‌కి పెరుగుతుందని అంచనా వేయబడింది. అదే విధంగా వోల్టాయిక్ సెల్ తయారీ సామర్థ్యం 2023లో 26గిగావాట్స్‌గా ఉంది. 2024లో 32 గిగావాట్స్‌కి చేరుతుందని అంచనా వేయబడింది. దీనితో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా చైనా తర్వాత రెండవ అతిపెద్ద పివి తయారీదారులుగా అవతరించింది. 2023లో గ్రిడ్ కనెక్ట్ చేయబడిన సోలార్ పివిలో 2లక్షల 38వేల ఉద్యోగాలను కలిగి ఉందని అంచనా వేసింది. ఇది 2022 నుండి 18 శాతం పెరుగుదల. ఆఫ్‌గ్రిడ్ సోలార్ సెక్టార్‌లో దాదాపు 80వేల మంది పనిచేశారు. భారతదేశం 2023లో 44.7గిగా వాట్స్ సంచిత పవన విద్యుత్ సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా నాల్గవ స్థానంలో ఉంది. 2023లో దేశం 2.8గిగా వాట్స్ పవన సామర్థ్యాన్ని జోడించింది. ఇది ఐదు సంవత్సరాల మందవృద్ధి తర్వాత గణనీయమైన పెరుగుదలను నమోదు చేసింది. భారతీయ పవన రంగం 2023లో సుమారు 52,200 మందికి ఉపాధిని కల్పించింది. దాదాపు 40శాతం కార్యకలాపాల నిర్వహణలో, 35 శాతం సంస్థాపనలో ఉంది. 2023లో భారతదేశంలోని పునరుత్పాదక ఇంధన రంగంలో 10.2లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు.ఇందులో హైడ్రోపవర్, సోలార్ ఫోటోవోల్టాయిక్‌లు అత్యధిక వ్యక్తులకు ఉపాధిని కల్పించాయి. దానికి అదనంగా, పవనశక్తి 52000 ఉద్యోగాలను సృష్టించింది. లిక్విడ్ బయోఫ్యూయల్స్ 35వేల, సాలిడ్ బయోమాస్ 58వేల ఉద్యోగాలను అందించాయి. సోలార్ హీటింగ్, కూలింగ్ సెక్టార్‌లో 17వేల మందికి ఉపాధి లభించింది. బయోగ్యాస్ 85వేల ఉద్యోగాలను సృష్టించింది. పునరుత్పాదక వనరుల నుండి వార్షిక విద్యుత్ ఉత్పత్తి పునరుత్పాదక శక్తికోసం భారతదేశం అంకితభావం ఇటీవలి సంవత్సరాలలో వార్షిక విద్యుత్ ఉత్పత్తి ధోరణులలో స్పష్టంగా కనిపిస్తుంది.భారతదేశం అనేక రకాల కార్యక్రమాలద్వారా స్థిరమైన ఇంధన భవిష్యత్తును వేగవంతంచేస్తోంది. ముఖ్యకార్యక్రమాలలో నేషనల్ గ్రీన్‌హైడ్రోజన్ మిషన్, పి.యం కుసుమ్, పియం సూర్యఘర్ పథకాలు ఉన్నాయి. ఈప్రయత్నాలు పునరుత్పాదక శక్తిని స్వీకరించడమే కాకుండా గణనీయమైన ఉద్యోగ అవకాశాలను కూడా సృష్టిస్థాయి.ప్రపంచ పునరుత్పాదక శక్తి రంగంలో శ్రామికశక్తి 2022లో 1.37 కోట్ల నుండి 1.62 కోట్లకు పెరిగింది. ఈ పెరుగుదలకు భారతదేశం గణనీయమైన సహకారం అందించింది. భారతదేశంలో పునరుత్పాదక శక్తి వృద్ధి చెందుతూనే ఉంది.ఇది ఆర్థికవ్యవస్థను పెంచడమే కాకుండా లక్షలమందికి స్థిరమైన జీవనోపాధిని కూడా సృష్టిస్తోంది.హరిత భవిష్యత్తును రూపొందించడంలో ఈ రంగం కీలకపాత్ర పోషిస్తుంది. ఇంధన స్వాతంత్ర్యం, పర్యావరణ స్థిరత్వంవైపు భారతదేశం ప్రయాణానికి మద్దతుఇస్తుంది. అదే సమయంలో దేశవ్యాప్తంగా ఉపాధి కోసం కొత్త మార్గాలను తెరుస్తుంది. ●

# ప్రజావాక్కు



## నులిపురుగు తెచ్చిన నోబెల్ పురస్కారం

ఈ సంవత్సరం వైద్యరంగంలో నోబెల్ ప్రైజ్ ఇద్దరు శాస్త్రవేత్తలు,అంబ్రోస్, రువ్‌కున్‌లకు సంయుక్తంగా లభించింది. జన్యువులను నియంత్రించే సూక్ష్మ ఆర్ఎన్ఏని కనుగొనడం ద్వారా వారుచరిత్రను సృష్టించారు. ఈ ఆవిష్కరణ ముమ్ముందు వైద్యరంగంలో ప్రత్యేకించి వ్యాధుల్ని అర్థం చేసుకోవడం, నియంత్రించడం, మెరుగైన చికిత్సలను అందించడంలో విప్లవాత్మక మార్పులు తీసుకురాగల ప్రాముఖ్యత కలది.ఇంతవరకూ అసంపూర్ణంగానే కొరుకుడు పడిన జన్యువుల నియంత్రణ విధానం అన్నది ఈ ఆవిష్కరణతో తేటతెల్లం అయింది. శాస్త్రజ్ఞులు ఇరువురూ ఒక మిల్లీమీటరు మాత్రమే పొడవున్న నులిపురుగులో వివిధ రకాల కణాలుండడం చూసి తమ పరిశోధనకు ఎంచుకున్నారు.ఒక్కోరకం కణాలసముదాయం ఏర్పడడంలో సూక్ష్మఆర్ఎన్ఏల పాత్ర ఉన్నట్టు గుర్తించారు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## పెరిగిన వీధికుక్కల దాడులు

ఇటీవల కాలంలో ఎక్కడచూసినా కుక్కలదాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయి.గుంపులు,గుంపులుగా ముక్కుపచ్చలారని చిన్నారులపై దాడులు చేసి తీవ్రంగా గాయపరుస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్‌లో ఇంటి ముందు ఆడుకుంటున్న మూడేళ్ల బాలికను వీధి కుక్కలు కర్కశంగా పొట్టన పెట్టుకున్నాయి. ఈమధ్యనే చిత్తూరుజిల్లాలో ఒక పిచ్చికుక్క స్వైరవిహారం ధాటికి ఒకే రోజు నలభై మందికిపైగా గాయపడ్డారు.దేశవ్యాప్తంగా కూడా నమోదవుతున్న కేసులను పరిశోధిస్తే చాలా ఆందోళనకరంగాఉంది. ఇప్పటికైనా పాలకులు చర్యలు తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగళూరు

## ఆశకు అంతెక్కడ?

అలగ్జాండర్ ప్రపంచానికంతటికి తాను అధిపతి కావాలనే కోరికతోఒక్కొక్క రాజ్యంపై దండయాత్ర చేస్తూ వెళతాడు. ఎన్నో రాజ్యాలను జయిస్తాడు. చివరికి మనకి మిగిలేది వెంట తీసుకుపోయేది ఏమీ ఉండదని తెలుసుకుంటాడు. ఉన్నదానితో తృప్తి చెందని వారు ఇలా ఇంకా ఎందరో ఉన్నారు.ఇప్పుడు దేశాన్ని పాలిస్తున్న వారు కూడా. ఎన్నికలలో తామే గెలవాలని రాష్ట్రాలన్నింటిని హస్తగతం చేసుకోవాలని దశాబ్దాలపాటు తామే అధికారంలో ఉండాలని అత్యాశకు పోతున్నారు.

-మిథునం హైదరాబాద్

## అందని వైద్యం

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఇప్పటికీ మెరుగైన వైద్యసదుపాయాలు లేకపోవడం వల్ల ప్రజలందరూ కూడా వారికి వచ్చిన వ్యాధులను నయం చేసుకోవడానికి వారి దగ్గర ఉన్న డబ్బులు సరిపోక ఇళ్లు, పొలాలు అన్ని అమ్మేసి వాటితో వచ్చిన డబ్బులతో ప్రైవేట్ హాస్పిటళ్లకు వెళ్తున్నారు. ప్రస్తుత కాలంలో చిన్న పిల్లలకి కూడా బ్లడ్ కేన్సర్, కాలేయ సంబంధిత వ్యాధులు, మెదడులో కణితులు ఇలా ఎన్నోరకాల సమస్యలు రావడం, వాటిని తగ్గించుకోవడం కోసం కొన్ని లక్షల రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. అందువల్ల ఆర్థికంగా బలహీనంగా ఉన్న కుటుంబాలపై మోయలేని భారం పడుతోంది. దాతలు అందించే ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న వారు కొన్ని వేల మంది ఉన్నారు.ఈ సమస్యల పరిష్కారానికి మాత్రం మార్గం చూపడం లేదు.

-కె. కిరణ్, కొండాపూర్, జనగామ

## సంక్షేమ హాస్టళ్లను సంస్కరించాలి

నిరుపేద విద్యార్థులకు ఉత్తమ విద్యతోపాటు వసతి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లను ఏర్పాటు చేసింది. పాలకుల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపంతో సంక్షేమహాస్టళ్లు సమస్యలకు నిలయాలుగామారాయి. దశాబ్దాల క్రితం నిర్మించిన భవనాల్లోనే నేటికీ వసతిగృహాలను కొనసాగిస్తున్నారు. ఎప్పుడు కూలుతాయోనని భయం గుప్పిట్లో విద్యార్థులు కాలం వెళ్లదీస్తున్నారు. మరికొన్ని చోట్ల అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా గదులు, మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు చోట్ల సరిపడా సిబ్బంది లేక పర్యవేక్షణ కొరవడింది. ఏ ఒక్క హాస్టల్లో మెనూ పాటించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## విభజన నష్టాన్ని కేంద్రం భరించాలి

పదిసంవత్సరాల నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కేంద్రప్రభుత్వం ఏకపక్షంగా విభజించడమే కాకుండా ఆస్తులు, అప్పుల పంపకంలో విడిపోయిన ఆంధ్రప్రదేశ్‌కి తీరని అన్యాయం చేసింది. ఏ రాష్ట్రంలో ఉన్న ఆస్తులు ఆ రాష్ట్రానికి అప్పగిస్తూ, అప్పులు మాత్రంజనాభా ప్రాతిపదికన పంచారు.ఇది చాలా అన్యాయం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తీసుకు వచ్చిన అప్పులు హైదరాబాద్, తెలంగాణ ప్రాంతానికే ఎక్కువ భాగం ఖర్చు చేశారు. రాష్ట్ర ఆదాయం మాత్రం కోస్తానుంచే ఎక్కువగా వచ్చిందన్నది నిజం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com



# దుర్గాదేవిగా అమ్మవారు

**తిరుపతి,అక్టోబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** లింగ సముద్రం మండలం మొగలిచెర్లలోని దత్తాత్రేయ మందిరంలో కొలువుదీరిన దుర్గామాత అమ్మ వారి విగ్రహాన్ని గురువారం దుర్గాదేవిగా అలంకరించారు. నవరాత్రుల్లో ఎనిమిదవరోజు గురువారం ఉదయం అమ్మవారి ప్రతిమను దుర్గాదేవిగా విశేషాభరణాలతో అలంకరణ చేశారు. దత్తాత్రేయమందిరం అర్చకులు ఉద యం నుండి సాయంత్రంవరకు ప్రత్యేక పూజ లు, నివేదనలు చేశారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ దంపతులు అమ్మవారికి ప్రత్యేకంగా ప్రసాద వితరణ చేసి భక్తులకు పంచిపెట్టారు.

# తెలుగు రాష్ట్రాల నుంచి పండుగకు

## 14 వందలకు పైగా రైళ్లు



ప్రయాణికుల రద్దీతో కిటకిటలాడుతున్న రైల్వే స్టేషన్

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 10 ప్రభాతవార్త** ప్రస్తుత దసరా, దీపావళి, చాట్ పండుగలను పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే సుమారు 1,400 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. దక్షిణ మధ్య రైల్వే అందుబాటులో ఉన్న వనరులను సమీకరించడం ద్వారా రైలు ప్రయాణికుల అవసరాలను తీర్చడానికి క్రమం తప్పకుండా సెలవు, పండుగ సీజన్‌లో ముఖ్యమైన సందర్భాలలో ప్రత్యేక రైళ్లను నడుపుతుంది. తాజాగా దసరా, దీపావళి, చాట్ పండుగల సీజన్ దృష్ట్యా అక్టోబర్, నవంబర్ మాసాలలో, తెలుగు రాష్ట్రాల నుంచి అధికంగా డిమాండ్ ఉండటంతో ఉత్తర భారతరాష్ట్రాలైన బీహార్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ వంటి తూర్పు రాష్ట్రాలకు కూడా ప్రయాణించడానికి అధిక డిమాండ్ ఉంది. ఈ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే పండుగలను దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల సౌకర్యార్థం అదనపు రద్దీని తగ్గించేందుకు వివిధ గమ్యస్థానాల మధ్య 1400కుపైగా ప్రత్యేక రైలు సర్వీసులను ప్రకటించింది. అక్టోబర్ ఒకటి నుంచి నవంబర్ ఆఖరు వరకు ఆయా నిర్ణీత తేదీల్లో నడుప బడుతున్నాయి. ప్రజల్లో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి రాబోయే రజుల్లో మరిన్ని ప్రత్యేక రైలు సర్వీసులను ప్రకటించనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే వర్గాలు వెల్లడించాయి. అలాగే ప్రయాణికుల సౌకర్యార్థం అదనపు బుకింగ్ కౌంటర్లను కూడా ఏర్పాటు చేస్తోంది. ఈ రైలు సేవలు దక్షిణ మధ్య రైల్వేలోని ప్రధాన స్టేషన్ల నుంచి తిరుపతి, నిజాముద్దీన్, విశాఖపట్నం, సాంత్రగచ్చి, గోరక్‌పూర్, అగర్తల, రక్సాల్, నాగర్‌సోల్, దానాపూర్, శ్రీకాకుళం, నాగ్‌పూర్, మాల్దాటౌన్, పాట్నా, షాలిమార్, షిర్డీ, సోలాపూర్, పూణే, ముంబై, జైపూర్ మొదలైన ప్రముఖ మార్గాలలో నడపబడుతున్నాయి. ఈ ప్రత్యేక రైళ్లలో అన్ని వర్గాల ప్రయాణికుల అవసరాలను తీర్చడానికి రిజర్వ్ బోగీలను అన్ రిజర్ వ్ బోగీలను మిశ్రమకూర్పుతో ఏర్పాటు చేయబడ్డాయి. దక్షిణ మధ్య రైల్వే రిజర్వ్ జనరల్ బోగీలలో ప్రయాణించాలనుకునేవారి కోసం జనరల్ కౌంటర్ల వద్ద క్యూలో నిలబడకుండా తమ టికెట్లను మొబైల్ యాప్‌లో యూటిఎస్ ద్వారా కొనుగోలుచేసుకొనే అవకాశం ఏర్పాటు చేయ బడినదిగా సూచించింది. భారతీయ రైల్వేలు దక్షిణ మధ్య రైల్వే అధికార పరిధిలోని హైదరాబాద్, సికింద్రాబాద్, తిరుపతి స్టేషన్లతో సహా మొత్తం రైల్వే వ్యవస్థలో 150కిపైగా రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల కోసం నవరాత్రి స్పెషల్ థాలీ పేరుతో ప్రత్యేక భోజన సదుపాయం అందుబాటులోకి తెచ్చింది. ప్రయాణికులు ఈ రుచికరమైన నవరాత్రి స్పెషల్ థాలిని రైల్వే ఐఆర్‌సిటిసి మొబైల్ యాప్ రైల్వే అధికారిక వెబ్‌సైట్స్ ద్వారా ఆన్ లైన్‌లో ఆర్డర్ చేసుకోవచ్చును. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్, పిసిసిఎం పద్మలు మాట్లాడుతూ.. తమ రైల్వే జోన్ అందించిన అదనపు ప్రయాణ సౌకర్యాన్ని రైలు వినియోగదారులు ఉపయోగించుకోవాలని, వారి ప్రయాణాన్ని సురక్షితంగా, సౌకర్య వంతంగా, ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో రోలింగ్ స్టాక్, ట్రాక్ సామర్థ్యం తదితర వనరుల లభ్యత మేరకు మరిన్ని ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టేందుకు జోన్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు ఆయన వెల్లడించారు. రైల్వే ప్రయాణికులకు అనుకూలమైన, సౌకర్యవం తమైన ప్రయాణాన్ని అందించే ప్రయత్నంలో భాగంగా డిమాండ్ అధజకంగా ఉన్న రైలు మార్గాలను క్రమం తప్పకుండా ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ నిరంతర పర్యవేక్షణ ద్వారా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా రైళ్లను సమర్థవంతంగా నడుపుతున్నామన్నారు.

# తిరుమల బ్రహ్మోత్సవాలు

## యోగముద్రలో 'బద్రీనారాయణుడు'



**తిరుమల,అక్టోబర్ 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల్లో గురువారం ఉదయం చల్లటి వాతావరణంలో, చిరు జల్లులు కురుస్తుండగా యోగముద్రలో బద్రీనారాయణుడుగా మలయప్ప స్వామి భక్తులను కటాక్షించాడు. ఏడు కొండలపై కన్నులపండువగా జరుగు తున్న శ్రీవారి వార్షిక బ్రహ్మోత్స వాలలో ఏడవరోజు గురువారం ఉదయం మలయప్పస్వామిసూర్య ప్రభామధ్య స్తుడై దివ్యకిరణకాంతుల్లో ప్రకాశిస్తూ భక్తులను ఆరోగ్యవంతుల్ని చేస్తూ దర్శనమిచ్చాడు. సప్తఅశ్వవాహనంతో రూపొందించిన సూర్యప్రభవాహనంపై శ్రీమలయప్పస్వామి రావడంతో భక్తులు గోవిందనామస్మరణలతో పులకించారు. సూర్యుడు సకలరోగ నివారకుడు. ఆరోగ్యకారకుడు. ప్రకృతికి చైతన్యప్రదాత, ఔషధీపతిఅయిన చంద్రుడుకూడా సూర్యతేజంవల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నారు. ఈ ఉత్స వంలో శ్రీవారి చుట్టూ వున్న సూర్యప్రభ సకల జీవుల చైతన్యప్రభ. సూర్యమండల మధ్యవర్తి శ్రీమన్నారయణుడే. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, సివిఎస్ఒ శ్రీధర్, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, అర్చకులు పాల్గొన్నారు.

## ముగింపునకు మూడునామాలస్వామి బ్రహ్మోత్సవాలు రేపే 'చక్రస్నానమహోత్సవం'



**తిరుమల,అక్టోబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లో సప్తగిరుల్లో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామివారికి జరుగుతున్న తొమ్మిదిరోజుల వార్షిక బ్రహ్మోత్స వ వైభవం శనివారం ఉదయంతో ముగింపుకు చేరుకుంటుంది. బ్రహ్మోత్స వాల్లో చివరి వాహనంగా అశ్వవాహనంకాగా, చివరి ఘట్టంగా చక్రస్నానమహోత్స వం నిర్వహి స్తారు. చక్రత్తాళ్వార్‌కు జరిగే ఈ పవిత్ర కార్యక్రమం ఆలయానికి పక్కనేవున్న శ్రీవరాహస్వామి ఆలయం పుష్కరిణిలో జరుగుతుంది. శనిరం ఉదయం 6గంటల నుండి 9గంటల మధ్య ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. యజ్ఞాంతంలో ఆచరింపబడే అపభృథస్నానమే చక్రస్నానమహోత్స వం. తొమ్మిదిరోజులు ఒక యజ్ఞంగా బ్రహ్మోత్స వాలు జరుగుతాయి. పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం ముందు శ్రీమలయప్పస్వామివారికి ఉభయదేవేరులకు తిరుమంజనం నిర్వహిస్తారు. పాలు,పెరుగు, నెయ్యి,తేనె కొబ్బరిజలం ఇత్యాది పవిత్రసుగంధద్రవ్యాలతో ఈ అభిషేకం చేస్తారు. శనివారం వేంకటేశ్వరస్వామికి ఎంతో ప్రీతికరమైన రోజు కావడం,అదేరోజు ముగింపుగా చక్రస్నాన పుణ్యస్నానాలాచరించేందుకు భక్తులు భారీగా తిరుమలలో ఉన్నారు. శనివారం రోజంతా పవిత్రస్నానాలాచరించవచ్చని టిటిడి అర్చకులు తెలిపారు. చక్రస్నానమహోత్స వం పుష్కరిణి వద్ద భద్రత ఏర్పాట్లు, భక్తుల నియంత్రణపై గురువారం సాయంత్రం టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, సిఇ సత్యనారాయణ, సివిఎస్ఒ శ్రీధర్, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు పరిశీలించారు.

## చంద్రప్రభపై శేషాచలాధీశుడు

**తిరుమల,అక్టోబర్ 10 ప్రభాత వార్తప్రతి నిధి:** ఏడుకొండలవాడికి వైభవంగా జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్స వాలలో ఎనిమిదవరోజు గురువారం రాత్రి చంద్రప్రభవాహన ంపై శేషాచల దీశుడు దర్శనమిచ్చాడు. శ్రీవారికి సూర్యచంద్రులు రెండునేత్రాలు. ఉద యం సూర్యప్రభలో ఊరేగిన శ్రీనివా సుడు రాత్రి నిశాకరుడైన చంద్రప్రభతో కూడిన వాహనంపై విహరించాడు. చంద్రుడు భగవంతుని మారురూపమే. చల్లనిదేవరప్రభతో శ్రీవేంకటేశ్వరుడు భక్తులకు దర్శనమిచ్చాడు. చంద్రప్రభవాహన ంపై మలయప్ప స్వామిని చూడగానే భక్తమానసంభోధు లు ఉప్పొంగు తాయి. భక్తనేత్రో త్స వాలు వికసి స్తాయి. ఈ వా హనసేవలో పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్‌న్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు.

### 'బంగారుగొడుగు' ఊరేగింపు

**తిరుమల,అక్టోబర్ 10 ప్రభాత వార ప్రతినిధి:** తిరుమ లేశునికి జరుగు తున్న సాలకట్ల జరిగే రథోత్స వానికి పైన బంగారుగొడుగు అలంకరించడం సాంప్రదాయం.



# దేశానికి తీరని లోటు

## రతన్ టాటా మరణంపై పవన్ కల్యాణ్

**విజయవాడ అక్టోబరు 10 ప్రభాతవార్త:** ప్రముఖ పారిశ్రామిక వేత్త రతన్ టాటా మరణంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంతాపం ప్రకటించారు. రతన్ టాటా సేవలను కొనియాడుతూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఆయన మరణం దేశానికి తీరనిలోటు అన్నారు. ప్రముఖ పారిశ్రామికవత్తే టాటా సన్స్ గ్రూప్ గౌరవ చైర్మన్ పద్మ భూషణ్ రతన్ టాటా మరణం భారతదేశానికి తీరనిలోటు. భారత పారిశ్రామిరంగానికే కాదు, ప్రపంచ పారిశ్రామిక రంగానికి ఆయన ఎంతో ఆదర్శంగా నిలిచారు. ఆయన నేతృత్వంలో ఉప్పు మొదలుకొని విమనాయానరంగం వరకు భారతదేశపు అణు వణువులో టాటా అనే పేరు ప్రతిధ్వనించేలా వ్యాపార సామ్రాజాన్ని విస్తరించారు. ఆయన హయాంలో టాటా అంటే భారతేశపు ఉనికిగా అంతర్జాతీయ సమాజం ముందు నిలబెట్టారు. కేవలం పారిశ్రామికవేత్తగానే కాకుండా గొప్ప మానవతావాదిగా ఆయన సమాజానికి చేసిన సేలు అనిర్వచనీయం . ఈ బాధాకరమైన సమయంలో తీవ్ర సంతాపం తెలియజేస్తూ టాటా గ్రూప్ సంస్థల కుటుంబసభ్యులకు ఆయన అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. రతన్ టాటా అనే పేరు ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతుంది. ప్రతీ తరానికి ఆదర్శప్రాయంగా నిలిచిన మహోన్నత వ్యక్తికి అంతిమ వీడ్కోలు తెలియజేస్తున్నాను అని పవన్ కల్యాణ్ తెలిపారు.

# విజయవాడలో వరదలపై వైఎస్సార్సీ చేసిన రిలే దీక్షపై స్పందించిన మంత్రి నారాయణ

**సచివాలయం,అక్టోబర్ 10,ప్రభాతవార్త :** విజయవాడ వరదలపై వైసీపీ రాజకీయం చేస్తుంది.ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు.దివిసీమ తర్వాత అంత తీవ్రస్థాయిలో బుడమేరుకు వరదలు వచ్చాయి.గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల వరదలు వచ్చాయి. కాలువలను పట్టించుకోక పోవడం, నిధులు కేటాయించకపోవడంతో బుడమేరు మూడు చోట్ల గండ్లు పడ్డాయి. ముఖ్యమంత్రి బస్సులోనే 10రోజులు ఉండి సహాయక చర్యలు పర్యవేక్షించారు.చండీఘర్ నుంచి విమానాల్లో బోట్లు తెప్పించారు.7వేల మంది మున్సిపల్ కార్మికులు విజయవాడ వరదల్లో సహాయక చర్యల్లో పాల్గొన్నారు.ఎక్కడా అంటువ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు.వైసీపీ నాయకులు దీక్షలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరనానరు.సిఎం చంద్రబాబు నాయుడు బుడమేరు వరదల్లో మోకాలి లోతు నీళ్లల్లో తిరిగారు.ప్రభుత్వాన్ని ప్రజలు మెచ్చుకోవడం ఓర్వలేక జగన్ లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడు.వైసీపీ నాయకులు ఇలాగే చేస్తే వచ్చే ఎన్నికల్లో ఒక్కసీటు కూడా రాదు.వరద ఖర్చులకు సంబంధించిన అన్ని లెక క్లు క్లియర్‌గా ఇచ్చామన్నారు.ఇంకా లెక్కలు కావాలంటే ఆర్‌టిఐ లో అప్లై చేస్తే మరింత వివరంగా ఇస్తామన్నారు.

# భారతదేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయింది

## కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి

**కావలి,(నెల్లూరు) అక్టోబరు 10 ప్రభాతవార్త** ప్రపంచం మెచ్చిన వ్యాపారదిగ్గజం రతన్ టాటా లాంటి ఒక గొప్ప వ్యక్తిని మన దేశం కోల్పో యిందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఆయన గురువారం మాట్లాడారు. ఎన్నటికీ చెరగని తన ఇంటి పేరును మాత్రం ఈ దేశానికి వదిలేసి ఆయన తనువు చాలించారన్నారు. లక్షల కోట్ల వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించి కొన్ని లక్షల కోట్ల మంది జీవితాలలో వెలుగులు నింపారన్నారు.

# 'మహారథోత్సవాన్ని' విజయవంతం చేద్దాం

## - రథచక్రాల వద్దకు భక్తులను రానీయొద్దు - టిటిడి ఇఒ,అదనపు ఇఒ



**తిరుమల,అక్టోబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవారికి అత్యంత వైభవమైన వార్షిక బ్రహ్మోత్స వాలలో మరోప్రధానమైన మహారథోత్స వం టిటిడి,పోలీసు,టిటిడి విజిలెన్స్,ఇంజనీరింగ్ విభాగాలు సమన్వయంతో వ్యవహరించి విజయవంతం చేయాలని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి ఆదేశించారు. శుక్రవారం ఉదయం 7గంటలకు రథోత్స వం జరగనుండటంతో తీసుకోవాల్సి న ఏర్పాట్లు, భద్రతా చర్యలపై గురువారం సాయంత్రం తిరుమలలోని బ్రహ్మోత్స వసెల్‌లో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఇఒ,అదనపు ఇఒ మాట్లాడుతూ రథోత్స వానికి విశేషసంఖ్యలో భక్తులు వచ్చే అవకాశంవుందని, దీనిని దృష్టిలో వుంచుకుని అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రద్దీకి తగ్గట్లు పటిష్టంగా ఏర్పాటుచేయాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, రథచక్రాలవద్దకు భక్తులు రానీయకుండా గట్టి భద్రత చేపట్టాలని అదికారులకు సూచనలుచేశారు. రథం తిరిగే క్రమంలో ఇంజనీరింగ్ అధికారులు అందుబాటులో వుండాలన్నారు. మాఢవీధుల్లో రథంకోసం వేసిన ఇసుకను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు.

# రతన్ టాటా గొప్ప మానవతా వాది..

## - డిటిఎఫ్ రాష్ట్ర నాయకుడు గోట్ల చంద్రశేఖర్

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 10 ప్రభాతవార్త** దేశంలోనే అత ంయత ప్రజాదరణ కలిగిన గొప్ప పారిశ్రామిక వేత్త, మహామనిషి రతన్ టాటా గొప్ప మానవతా వాది అని డిటిఎఫ్ రాష్ట్ర నాయకులు గోట్ల చంద్రశేఖర్, రామన్న, ఈశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు, శంకర్, ఈరన్న, జగదీష్‌లు కొనియాడారు. భారతదేశం గర్వించ దగ్గ వ్యాపార దిగ్గజం రతన్‌టాటా మృతి పట్ల వారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులు అర్పించారు. ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. వ్యాపారంలో సైతం మానవత్వ కోణం చూసిన మానవతా వాది, మహామణిషి రతన్ టాటా అని అన్నారు. సుసంపన్న కుటుంబంలో పుట్టినప్పటికీ, అత్యంత సామాన్యుడిగా సామాన్య ప్రజలు నెరవేర్చేదిశగానే ఆయన ఎప్పుడు ఆలోచించడం రతన్ టాటాకే సాధ్యమైందని చెబుతూ అందుకు నిదర్శనం మధ్య తరగతి ప్రజలకు లక్ష రూపాయలకే టాటా నానోకారును అందుబాటులోకి త ఎచ్చి సగటు మిషి ఆశలను సైతం తీర్చారన్నారు. ఒకానొకదశలో కంపెనీ నష్టాల్లో ఉండి మూసివేయాలని సూచనలు వచ్చినప్పటికీ కంపెనీ మూసేస్తే వేలాది కార్మికుల కుటుంబాలు రోడ్డున పడతాయని అది తనకు ఇష్టంలేదని నష్టాల్లో ఉన్నప్పుడు కూడా ఆత్మ విశ్వాసంతో కంపెనీని ముందుకు తీసుకెళ్లాలని వ్యక్తి రతన్ టాటా అన్నారు. ఇప్పటికే భారతదేశంలోనే అత్యున్నత పురస్కారాలను కూడా అందుకున్న రతన్ టాటా భారతరత్న బిరుదుకు అక్షరాలా అర్హుడన్నారు.

# ఉచిత ఇసుక బూటకమేనా? ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కాకాని




**నెల్లూరు రూరల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త** ఎన్నికల ముందు ఉచిత ఇసుక అందిస్తామని హామీ ఇచ్చి, అసలు ఇసుకే లభ్యం కాకుండా చేయడం అన్యాయమని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వంలో ఇసుక లభ్యం కాకపోవడంతో వినియోగదారులు, భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్న అన్నారు. గురువారం నెల్లూరు నగరం, కరెంట్ ఆఫీసర్ సెంటర్‌లోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఆనం విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మికులకు సంఘీభావం తెలియజేస్తూ చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వంలో పేరుకే ఉచిత ఇసుక తప్ప, రేట్లు గతంలో కన్న మూడింతలు పెరిగాయని తెలిపారు. ప్రభుత్వ రేషన్ బియ్యం కెజీ రూ.1 కే అందుతున్నా, నెల్లూరు జిల్లాలో ఇసుక మాత్రం కేజీ రూ. 2 రూపాయిలు పలుకుతుందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ఇసుక దోపిడి అంటూ చంద్రబాబు విష ప్రచారం చేసి, అధికారంలోకి వచ్చాక ఉచిత ఇసుక హామీని విశ్వనించాలని తెలిపారు. ప్రభుత్వ ఆదాయానికి గండిపడడంతో పాటు, ఇసుక రేటు మూడు రేట్లు పెరగడంతో తెలుగు తమ్ముళ్ళ దోపిడి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఇసుక డ్రెడ్జింగ్ విధానమంటూ, పెన్నా నదిలో ఇసుక కొల్లగొట్టడంతో, మేకపాటి గౌతమ్ రెడ్డి సంగం బ్యారేజికు ముప్పు వాటిల్లే పరిస్థితులు ఏర్పడ్డాయి అని తెలిపారు. ఇసుక బుకింగ్ చేసుకున్న తెలుగుదేశం నాయకులు బ్లాక్‌లో అమ్ముకుంటూ,

వినియోగదారుల నడ్డి విరుస్తున్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంఘీభావంగా చేపట్టిన ఉచిత ఇసుక నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భవన నిర్మాణ కార్మికులకు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్‌కు రూ.3.50 లక్షల విరాళం

## సిఎం చంద్రబాబుకు అందజేసిన మంత్రి సవిత

**విజయవాడ అక్టోబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ వరద బాధితులకు ఆర్థిక సాయం నిమిత్తం పెనుకొండ నియోజకవర్గ దాతలు అందజేసిన రూ.3.50 లక్షలను సీఎంఆర్ఎఫ్ కు రాష్ట్ర బీసీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత అందజేశారు. ఈ మేరకు గురువారం మంత్రి మండలి సమావేశం అనంతరం సీఎం చంద్రబాబుకు మంత్రి చెక్ లను అందజేశారు.

# వరద బాధితులకు న్యాయం జరిగే వరకు మా దీక్ష ఆగదు: వైఎస్సార్సీ

**విజయవాడ అక్టోబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** వరద బాధితులకు తక్షణమే నష్ట పరిహారం ఇవ్వాలని వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా విజయవాడలో జరిగినదీక్షలో వైఎస్సార్సీపి నాయకులు దేవినేని అవినాష్ మల్లాది విష్ణు వెల్లంపల్లి శ్రీనివాస్ మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. వీరంతా మాట్లాడుతూ వరద బాధితులకు అన్ని విధాలుగా తోడుగా ఉండడానికి నిరాహారా దీక్షలు చేస్తున్నామన్నారు.

# విడిది మండపాల నిర్మాణాలకు మోక్షమెప్పుడో?

## నాలుగు నెలలు అయినా పట్టించుకోని పాలకులు!

**శ్రీకాళహస్తిరూరల్,అక్టోబర్ 10 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున గతంలో తాము చేపట్టిన ధార్మిక,భక్తుల సౌకర్యార్థం చేపట్టిన పనులు నాలుగు నెలలు గడచినా ఆవగింజంత కూడా కదల్లేదని మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శివమెత్తారు. గురువారం ఆయన కైలాసగిరుల్లో నిర్మించటానికి పునాదుల,పిల్లర్లు వేసిన నిర్మాణాలకు రాజకీయ గ్రహణం పట్టిందన్నారు.భక్తుల సౌకర్యాల కల్పనకు దూర దృష్టితో చూడాలి తప్ప రాజకీయంగా కాదన్నారు. తాము భక్తుల కోసం చేపట్టిన విడిది గృహాలు, మండపాలు, ఆలయాలను అభివృద్ధిని కాంక్షించే తెలుగుదేశం నాయకుడు పరిశీలించి పూర్తి చేయాలని అంజూరు తారక శ్రీనివాసులుకోరారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన కైలాసగిరి పర్వత పంక్తుల్లో ఏడాదిలో రెండు సార్లు గిరి ప్రదిక్షణ నెలలో ఒక సారి పౌర్ణమి రోజు రాత్రి గిరి ప్రదక్షిణ జరుగుతుందన్నారు.ఈ నేపద్యంలో ఆధ్యాత్మిక చింతనతోనూ,టూరిజం అభివృద్ధి కి తాము అధికారంలో ఉన్నపుడు 9 చోట్ల విడిది మండపాలతో పాటు పనస కోనలో పురాతన కాలం,పురాణ కాలం నాటి ఆలయ జీర్ణోద్ధారణను చేపట్టామన్నారు. మండపాల్లో స్వామి అమ్మవార్ల విడిదితో పాటు భక్తుల్లో పవిత్రతా భావాన్ని పెంపొందించుటకు చేపట్టిన మండపాలను పూర్తి చేయాలని కోరారు. ఇక్కడ దేవుని విడిదికి షామియానాలు వేసి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,
**ఋణగ్రహీత'ల చిరునామా:** మెస్సర్స్ శ్రీ వెంకట సాయి ఈశ్వర పౌల్ట్రీస్, ప్రొప్రయిటర్ : **శ్రీమతి మారెడ్డి దివ్య**, భర్త : ఎమ్. అనిల్ కుమార్, డోర్ నెం.1-5ఎ, భీమోలు గ్రామం, గోపాలపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా. **శ్రీ మారెడ్డి అనిల్ కుమార్**, తండ్రి : ఎమ్. జగ్గారావు, డోర్ నెం.1-5ఎ, భీమోలు గ్రామం, గోపాలపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా. **శ్రీ తోట రామ చంద్రుడు**, తండ్రి : ఎన్. సీతారామయ్య, డోర్ నెం.12-21, అశోక్ నగర్, పరింపూడి గ్రామం, కొయ్యలగూడెం మండలం, ఏలూరు జిల్లా. **శ్రీమతి మారెడ్డి దివ్య**, భర్త : ఎమ్. అనిల్ కుమార్, డోర్ నెం.1-5ఎ, భీమోలు గ్రామం, గోపాలపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా. **శ్రీమతి తోట శైలజ**, భర్త : టి. రామచంద్రుడు, డోర్ నెం.12-21, అశోక్ నగర్, పరింపూడి గ్రామం, కొయ్యలగూడెం మండలం, ఏలూరు జిల్లా.

**సర్ / మేడమ్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.01-03-2023**న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.01-03-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.3,27,44,479/-** (అక్షరాల మూడు కోట్ల ఇరవై ఏడు లక్షల నలభై నాలుగు వేల నాలుగు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే) + **తేది.02.03.2023** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.10.05.2023**న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.14-05-2023**న **(సాక్షి : పశ్చిమ గోదావరి జిల్లా ఎడిషన్ (తెలుగు)** మరియు **ది హన్స్ ఇండియా : విజయవాడ ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.01-03-2023**న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

**ఆస్తి-1:** పశ్చిమ గోదావరి జిల్లా, పరింపూడి రెవెన్యూ గ్రామం, పోలవరం ఆర్ & బి రోడ్డు దగ్గర, ఆర్.ఎస్.నెం.541/1 లోని ఎ.2.72 సెంట్లు, ఆర్.ఎస్.నెం.88/1 లోని ఎ.0.24 సెంట్లు, ఆర్.ఎస్.నెం.87 లోని ఎ.4.67 సెంట్లు లేదా 22602.79 చ॥గ॥లు, ఆర్.ఎస్.నెం.92 లోని ఎ.1.86 సెంట్లు లేదా 9002.39 చ॥గ॥లు, మొత్తం ఎ.9.49 సెంట్లు లేదా 45931.60 చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ నివాస స్థలం యావత్తు ఆస్తి రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.3822/2015, తేది.23.03.2015 ప్రకారం శ్రీ తోట రామచంద్రుడు, తండ్రి : టి. సీతారామయ్య గారికి చెందినది. **హద్దులు: తూర్పు** : పాలి వీర రాఘవులు గారి భూమి, **దక్షిణం** : కడగట్ల మహాలక్ష్మి గారి భూమి, **పడమర** : కాలువ, **ఉత్తరం** : రోడ్డు.

**ఆస్తి-2 : ఐటమ్ నెం.1 :** పశ్చిమ గోదావరి జిల్లా, వేగేశ్వరపురం సబ్ రిజిష్ట్రీ ఆఫీస్, గోపాలపురం మండలం, భీమోలు గ్రామం & గ్రామ పంచాయితీ, భీమోలు చెరువు దగ్గర, ఆర్.ఎస్.నెం.265/2బి (పాత ఆర్.ఎస్.నెం. 265) లోని ఎ.1.70 సెంట్లు లేదా 8228 చ॥గ॥లు విస్తీర్ణం గల యావత్తు ఆస్తి శ్రీ మారెడ్డి అనిల్ కుమార్, తండ్రి : ఎమ్. జగ్గారావు గారికి చెందినది (రిజిష్టర్డు పార్టీషన్ డీడ్ నెం.848/2005, తేది.24.05.2005). **డాక్యుమెంట్ ప్రకారం హద్దులు : తూర్పు:** మారెడ్డి కృష్ణమూర్తి గారి భూమి, **దక్షిణం:** కంకిపాటి వి.వి. సత్యనారాయణ గారి భూమి, **పడమర** : గండోతు ప్రభావతి గారి భూమి, **ఉత్తరం** : మారెడ్డి జగ్గారావు గారి భూమి.

**ఐటమ్ నెం.2 :** పశ్చిమ గోదావరి జిల్లా, వేగేశ్వరపురం సబ్ రిజిష్ట్రీ ఆఫీస్, గోపాలపురం మండలం, భీమోలు గ్రామం & గ్రామ పంచాయితీ, భీమోలు చెరువు దగ్గర, ఆర్.ఎస్.నెం.265/2డి (పాత ఆర్.ఎస్.నెం. 265) లోని ఎ.1.63 సెంట్లు లేదా 7889.2 చ॥గ॥లు విస్తీర్ణం గల యావత్తు ఆస్తి శ్రీ మారెడ్డి అనిల్ కుమార్, తండ్రి : ఎమ్. జగ్గారావు గారికి చెందినది (రిజిష్టర్డు పార్టీషన్ డీడ్ నెం.2959/2020, తేది.04.12.2020). శ్రీమతి తోట శైలజ, భర్త : టి. రామచంద్రుడు మరియు శ్రీ మారెడ్డి అనిల్ కుమార్, తండ్రి : ఎమ్. జగ్గారావు వారి మధ్య అమలు చేయబడినది. **హద్దులు: తూర్పు** : మారెడ్డి కృష్ణమూర్తి గారి భూమి, **దక్షిణం** : మారెడ్డి అనిల్ కుమార్ గారి భూమి, **పడమర** : అనిశెట్టి నాగేశ్వరరావు గారి భూమి, **ఉత్తరం** : తోట శైలజ గారి భూమి.

(ఎ.1.70 సెంట్లు & ఎ.1.63 సెంట్లు) మొత్తం ఎ.3.33 సెంట్లు లేదా 16117.20 చ॥గ॥లు కలిపి ఒకే ప్లాట్‌గా కలదు, దీనిలో ఎ.సి. షీట్ రూఫ్ చికెన్ షెడ్స్, గ్రోవర్ షెడ్, గోడౌన్, లేయర్ షెడ్ & ఆఫీస్ రూమ్‌లు (వాస్తవానికి మొత్తం ప్లింత్ ఏరియా దాదాపు 55908 చ॥అ॥లు) "శ్రీ వెంకట సాయి ఈశ్వర పౌల్ట్రీస్" పేరున కలవు. **హద్దులు: తూర్పు:** మారెడ్డి కృష్ణమూర్తి గారి భూమి, **దక్షిణం:** మారెడ్డి అనిల్ కుమార్ గారి భూమి, **పడమర:** రోడ్డు, **ఉత్తరం** : తోట శైలజ గారి భూమి.

**ఆస్తి-3 : బ్రాయిలర్ యూనిట్ యొక్క మెషినరీ యావత్తు :** **i.** MS make meshes including feeding line with motors, Nipple drinking line with drip cup, Ventilation Centrifugal Fan with motor, Cooling pad with distribution pad and cooling gutt, Environmental control panel and Air circulation Fan for 23,000 birds capacity (Area of shed is : 345'x40' (3 sheds). **ii)** Feed Mixing Plant including Raw material conveyor, Grinder and mixer. **iii)** Feed supplying pipes for 3 sheds along with motors. **iv)** Generator 45 KVA.

తేది: 10-10-2024
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా





# శ్రీ రాజరాజేశ్వరిదేవి అలంకరణలో వాసవీమాత..

## మండలంలో వైభవంగా దేవి శరన్నవరాత్రుల వేడుకలు..

**అంబాజీపేట,అక్టోబర్ 10, ప్రభాతవార్త..**
దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా అంబాజీపేట మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న అమ్మవార్ల ఆలయాల వద్ద గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంబాజీపేట బస్ స్టేషన్ సమీపంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు శ్రీ రాజ రాజేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు చంద్రమౌళి సూర్య సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో ధనుష్ శర్మ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ ప్రాంతంలో అన్న సమారాధన నిర్వహించారు. స్థానిక పశువుల మార్కెట్ వద్ద ఉన్న శ్రీ విజయ కనకదుర్గ ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించి,నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాచవరం ఇటికాలమ్మ, మహాలక్ష్మి అమ్మవార్ల ఆలయం,అంబాజీపేట పెద్దవీధి శివారు శ్రీ వీణా శ్యామలాంబ సమేత చంద్రశేఖర స్వామి ఆలయం, పెద్దవీధి శివారు శ్రీరాంనగర్లో ఉన్న బేతాళ స్వామి ఆలయంలో శ్రీ విజయ భేతాళుడికి, మాచవరం పక్షుల రావిచెట్టు వద్ద శ్రీరాంనగర్లోను ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మండలం పలు గ్రామాల్లో అమ్మవారి ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఇంద్ర ధనుస్సు విరిసింది... ప్రకృతి పులకించింది...



**కోనసీమ బ్యూరో, అక్టోబర్ 10, ప్రభాతవార్త**
మండపేట లో గురువారం ఇంద్రధనస్సు విరిసింది. ప్రకృతి పులకించింది. తెల్లవారు ఝామున వర్షం కురిసింది. కాసేపటికి ఎండ తీవ్రత పెరిగింది. మధ్యాన్నం తిరిగి చినుకులు పడ్డాయి. ఈ గ్యాప్ లో గుమ్మిలేరు రోడ్ లోని శ్రీ స్వామి అయ్యప్ప స్వామి ఆలయం వద్ద ఇంద్ర ధనుస్సు కనువిందు చేసింది. ఆహ్లాదకరమైన పచ్చని కొబ్బరి చెట్లు పైనుండి ఇంద్రధనస్సు అందంగా కనిపించింది.

# ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, అక్టోబర్ 10, ప్రభాతవార్త**



లయన్స్ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో గురువారం జనని మానసిక వికలాంగుల సంస్థ లో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూర్వ గవర్నర్ లయన్ గ్రంథి వెంకటేశ్వరరావు విచ్చేసి భౌతిక ఆరోగ్యతోపాటు మానసిక ఆరోగ్యం కూడా ప్రతి ఒక్కరికి అవసరమని మానసిక రోగులను అందరూ ఆదరించాల్సిన అవసరాన్ని తెలియ చేసారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన క్లబ్ అధ్యక్షులు మద్దుల వి ఎస్ శ్రీరామగుప్త మాట్లాడుతూ మానసిక రోగులను మనం ఆదరించి, మన లో కలుపుకోవడం వలన, వాళ్ళు త్వరలో మిగిలిన సమాజంలో కలిసి ,మంచి మార్పులకు దారితీస్తుందని అన్నారు. అనంతరం జననీ లోని మానసిక అనారోగ్యం తో ఉన్న పిల్లలకి కేరం బోర్డు వంటి ఆట వస్తువులు,ఫ్రూట్స్,బిస్కెట్స్ పంచి పెట్టి వాళ్ళని ఆడిస్తూ టైం వినియోగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లయన్ వెన్నా కుమార్ స్వామి, క్లబ్ అడ్మిన్ లయన్ గ్రంధి వసంతకుమారి ,లయన్ బుచ్చిరాజు ,లయన్ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా మీనాక్షి అమ్మవారిని దర్శించుకుని ఎమ్మెల్యే సత్య ప్రభ పూర్ణకుంభంతో ఘన స్వాగతం

## ఆలయంలో ప్రత్యేక పూజలు



**శంకవరం అక్టోబర్ 10 ప్రభాతవార్త** భక్తితో కొలిచేవారికి కొంగుబంగారంగా విరాజిల్లుతున్న దుర్గా మీనాక్షి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. శరన్నవరాత్రి మహోత్సవాలు పురస్కరించుకొని స్థానిక శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ గురువారం అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ఆమెకు ఆలయ నిర్వాహకులు గ్రామస్తులు మేళ తాళాలు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు అనంతరం ఆలయంలో ఆలయ పురోహితులు సతీష్ కుమార్ శర్మ ఎమ్మెల్యే సత్య ప్రభ తో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కుమారుడు తులసి ఆనందరావు తులసి సాత్విక్ దంపతులు ఎమ్మెల్యే సత్య ప్రభ ను సాలువా పూలమాలతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. అదే విధంగా స్థానిక నాయకులు వెన్నా శివ పర్వత సురేష్ లను సాలువతో సత్కరించారు. అనంతరం కత్తిపూడి లో గల కనకదుర్గాలయంలో అమ్మవారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏళ్ల జగదీష్ అంబటి రాంబాబు పిర్ల అప్పారావు ,ఉగ్గిరాల నాగేశ్వరరావు ,గాబు కృష్ణ, కాలింగ్ జనార్ధన్, కొయ్య రమణ, దేశ లింక వెంకటరమణ ,బుర్ర వాసు ,గాబు శివ, సాధన ల లక్ష్మి బాబు, జనసేన నాయకులు కరణం సుబ్రహ్మణ్యం గాబు సుభాష్ కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టాటా మృతికి కామన సంతాపం...

**కోనసీమ బ్యూరో, అక్టోబర్ 10 ప్రభాతవార్త**
పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మృతి చెందడం పట్ల అఖిల భారత కాంగ్రెస్ పార్టీ సభ్యులు కామన ప్రభాకరరావు గురువారం విడుదల చేసిన ప్రకటన లో తీవ్ర సంతాపాన్ని తెలిపారు. రతన్ టాటా మృతి దేశ పారిశ్రామిక రంగం కు తీరనీ లోటు అని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ దేశంలో అనేక లక్షల మందికి ఉద్యోగాలు కల్పించి కోట్ల మంది ప్రజలకు జీవనాధారం కల్పించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ దేశంలో ప్రజలకు కష్టం వచ్చినదంటే వేల కోట్ల రూపాయలు ఇచ్చి సహాయం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. టాటా ట్రస్టు ను ఏర్పాటు చేసి ప్రజలకు అండగా నిలిచిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయన నెలకొల్పిన సంస్థలు ఈ దేశ అభివృద్ధి కి పాటుపడ్డాయని శ్లాఘించారు. ఆయన మరణం తో ఒక గొప్ప దేశ భక్తుడిని కోల్పోయామని పేర్కొన్నారు. ఆయన మృతికి తన సంతాపాన్ని , సానుభూతి నీ వ్యక్తం చేశారు. భగవంతుడు ఆయన కు ముక్తిని ప్రసాదించాలని ప్రార్ధించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే బత్తుల

**రాజమహేంద్రవరం రూరల్ అక్టోబర్ 10, ప్రభాతవార్త**



రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం, బొల్లేదుపాలెం గ్రామంలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు దేవి నవరాత్రులు పురస్కరించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ , బత్తుల వెంకటలక్ష్మి , బత్తుల వందనాంబిక తదితరులు.
ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు భారీగా పాల్గొన్నారు.

# కోటిపల్లి- నరసాపురం రైల్వేలైను పనులు చేపట్టాలి : జిల్లా కలెక్టర్

**కోనసీమ బ్యూరో, అక్టోబర్ 10, ప్రభాతవార్త**



కోటిపల్లి- నరసాపురం ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్లో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ రైల్వే నిర్మాణ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం అమలాపురం కలెక్టరేట్లో కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ అలైన్మెంట్ కు సంబంధించి క్షేత్రస్థాయిలో వివిధ శాఖల పరిధిలో ఉన్న సమస్యల పై జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ , రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ లైన్ డిపార్ట్మెంట్ల అధికారులతో సమావేశమై సమీక్షించారు. గత నెలలో కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ అలైన్మెంట్లో భాగమైన అమలాపురం మండలం బట్నవిల్లి -మల్కిపురం మండలం గుడిమెళ్ళంక వరకు ఉన్న ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్ కు సంబంధించి క్షేత్రస్థాయిలో డిపార్ట్మెంట్ల వారీగా ఉన్న సమస్యలను తెలుసుకోవడానికి రైల్వే లైన్ అలైన్మెంట్ వెళుతున్న గ్రామాలలో వివిధ శాఖల అధికారులతో బృందాలు నియమించి సర్వే చేశారు. ఆయా బృందాలు శాఖల వారీగా ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్లో ఉన్న సమస్యలను గుర్తించి జిల్లా యంత్రాంగానికి నివేదిక సమర్పించారు. ఆయా సమస్యలను పరిష్కరించడానికి క్షేత్రస్థాయి అధికారులతో గురువారం సమావేశం నిర్వహించి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బట్నవిల్లి నుంచి గుడిమె ళ్ళంక వరకు రైల్వే లైన్మెన్ కు సంబంధించి క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ రైల్వే నిర్మాణ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శివకోడు చింతపల్లి దగ్గర ప్రతిపాదిత రైల్వే లైన్ గెయిల్ పైప్లైన్ ను క్రాస్ అవుతుందని అక్కడ ఓవర్ బ్రిడ్జి నిర్మించాల్సి ఉంటుందని గెయిల్ అధికారులు జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. మామిడి కుదురు మండలం కొండాలమ్మ చింత వద్ద కూడా ఓఎన్జిసి పైప్లైన్లను ప్రతిపాదిత రైల్వే అలైన్మెంట్ లైన్ క్రాస్ అవుతుందని.. పైప్ లైన్లకు డామేజ్ అవ్వకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఓఎన్జిసి అధికారులు తెలిపినట్లు పేర్కొన్నారు. మల్కిపురం మండలం గుడిమెల్లంక గ్రామంలో 10 ఎకరాల విస్తీర్ణంలో చెరువు ఉందని.. ఆ చెరువు మీద ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్ వెళుతుందని .. సంబంధిత గ్రామపంచాయతీ ప్రజలను ఒప్పించే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. రెవిన్యూ డివిజనల్ అధికారులు తహసిల్దార్లు రైల్వే లైన్ అలైన్మెంట్ లో భాగంగా క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను క్రోడీకరించి రైల్వే అధికారులకు అందించడం జరుగుతుందని.. రైల్వే అధికారులు వాటికి తగ్గట్టు అవసరమైన చోట్ల ఓవర్ బ్రిడ్జిలు నిర్మించడం రైల్వే లైన్ అలైన్మెంట్లో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం వంటివి చేస్తూ రైల్వే నిర్మాణ పనులు మొదలుపెట్టాలని కలెక్టర్ సూచించారు. రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ మాట్లాడుతూ.. రైల్వే లైన్ కోనసీమ ప్రజల చిరకాల స్వప్నమని.. కోనసీమ ప్రాంతంలో రవాణా సౌకర్యాలు తక్కువగా ఉన్నాయని.. ఎట్టి పరిస్థితుల్లోనూ రైల్వేలైన్ను నిర్మించాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను రవాణా చేయడానికి రైల్వే మార్గం చౌకైనదన్నారు. 2000 సంవత్సరంలో శంకుస్థాపన చేసిన రైల్వే లైన్ను ఇప్పటికీ పూర్తి చేయకపోవడం బాధాకరమన్నారు. ప్రతిసారి రైల్వేలైన్మెంట్లు మారుస్తున్నారని.. ఇంతవరకు భూసేకరణ పూర్తి చేయలేదని.. అలైన్మెంట్, భూ సేకరణ పూర్తి చేసి కోనసీమ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమైన రైల్వే లైన్ నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. రాజకీయంగా అన్ని రకాలుగా రైల్వే నిర్మాణానికి సహకరిస్తామని నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరితగతిన రైల్వే లైన్ పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి నిషాంతి, అమలాపురం కొత్తపేట రామచంద్రపురం రెవిన్యూ డివిజనల్ అధికారులు కే మాధవి, శ్రీకర్, కతీబ్ కౌశర్ బానో, రైల్వే అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి రామలింగరాజు, వివిధ జిల్లా అధికారులు తహసిల్దారులు, ఓఎన్జిసి గెయిల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త సేకరణపై అవగాహన...

## ప్లాస్టిక్ కవర్లు నిషేధం... వార్డు ల్లో అర్ పి లు పర్యటన...



**రాజమహేంద్రవరం రూరల్ అక్టోబర్ 10, ప్రభాతవార్త**
మండపేట మునిసిపల్ కమిషనర్ టివి రంగారావు ఆదేశాలతో పట్టణం లో తడి పొడి చెత్త సేకరణ పై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. వార్డుల్లో మహిళా శక్తి సంఘాలు అర్ పి లు ఇంటింటా పర్యటించారు. మునిసిపాలిటీ లో ప్లాస్టిక్ కవర్లు నిషేధం అమలు చేస్తున్నారని తెలిపారు. తప్పనిసరి గా వస్త్ర సంచి ని మార్కెట్ లకు తీసుకువెళ్లాలని కోరారు. ఇంటి కి చెత్త సేకరణ సిబ్బంది వచ్చినప్పుడు తడి పొడి చెత్త వేర్వేరు గా ఇవ్వాలన్నారు. డబుల్ డస్ట్ బిన్ లు తప్పక ఉపయోగించలన్నారు. డ్రైన్ ల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త చెదరాలు వెయ్యకూడదన్నారు. డ్రైన్ లో నీరు నిలవ ఉంటె దోమలు విపరీతం పెరిగి వ్యాధులకు కారణం అవుతాయన్నారు. ప్రజా ఆరోగ్యం దృష్టి లో ఉంచుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ కోరారు.

# లలితాదేవికి మహా భోగ నివేదన

## 108 పిండివంటలతో నివేదన



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 10 ప్రభాతవార్త**
ప్రసిద్ధిగాంచిన దుర్గాడ శివాలయంలో శ్రీ లలితా దేవికి, గర్భాలయంలో సూర్యదేవునికి, ఉమాదేవి అమ్మవార్లకు, లక్ష్మీ నారాయణులకు, గణపతికి, శివునికి ..ఏకకాలంలో అష్టోత్తర కలశాభిషేకం వైభవంగా జరిగింది... ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు దత్తు సోదరులు సౌభాగ్య స్త్రీలచే మహాగణపతి పూజ, పుణ్యాహవాచన, మహన్యాస పారాయణ గావించి.. 27 ద్రవ్యాలతో, 27 కలశాలతో.. అభిషేకాలు నిర్వహించారు... అమ్మవారికి 108 రకాల పిండి వంటలతో "మహాభోగ నివేదన" చేశారు.. నీరాజన హారతి, మంత్రపుష్పములు సమర్పించారు.. అమ్మకి మహా బోగ నివేదన సమర్పించడంతో నివేదన పదార్థాలను తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు ఆలయ సేవా సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు...

# వాహన మహోత్సవాన్ని శాంతియుతంగా నిర్వహించుకోవాలి.. డీఎస్పీ గోవిందరావు..

**అంబాజీపేట,అక్టోబర్ 10, ప్రభాతవార్త..**
వేడుకలు,ఊరేగింపులు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని కొత్తపేట డిఎస్పి వై.గోవిందరావు ఉత్సవ కమిటీ నిర్వాహకులకు సూచించారు. ఈ నెల 16న నిర్వహించబోయే శ్రీ విజయ బేతాళ స్వామి వాహన మహోత్సవం సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులతో డీఎస్పీ గోవిందరావు అవగాహన సమావేశాన్ని గురువారం నిర్వహించారు. స్థానిక పెద వీధిలోని ఏ వి ఆర్ గ్రాండ్ మినీ కల్యాణ మండపంలో విజయభేతాళ స్వామి ఉత్సవ కమిటీ చైర్మన్ శీలం సత్య అర్జున మోహన్ రావు, అంబాజీపేట, మాచవరం శ్రీ శెట్టిబలిజ అభ్యుదయ సంక్షేమ సంఘం అధ్యక్షులు దొమ్మేటి రామారావుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ శ్రీ విజయ బేతాళ స్వామి వాహన మహోత్సవాన్ని గతంలో జరిగిన రీతిలో సంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవాలన్నారు. వాహన ఊరేగింపులో అశ్లీల నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని



హెచ్చరించారు. అలాగే సినీ, రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను ఏర్పాటు చేయవద్దని సూచించారు. వాహన మహోత్సవంలో సంఘ విద్రోహక చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాహన మహోత్సవం,ఊరేగింపులో పోలీస్ భద్రత కల్పిస్తామని, పోలీస్ నియమ,నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వివిధ పాలాల నుండి వచ్చే దేవతామూర్తుల వాహనంల వివరాలను ఇవ్వాలని, వాహనం ఊరేగించే వాహనాల డ్రైవర్ల కు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలన్నారు. ప్రతి వాహనం నుండి కమిటీ సభ్యుల నాలుగు పేర్లు ఇవ్వాలని, వాహనాల వద్ద ఉండే వాలంటీర్లకు ప్రత్యేక డ్రస్ కోడ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. కొంతమంది యువకులు మద్యం సేవించి సైలెన్సర్లు తీసిన మోటారు సైకిల్ లను పెద్ద శబ్దంతో నడుపుతూ తీర్థ మహోత్సవంనకు వచ్చే భక్తులు, మహిళలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇటువంటి వారిపై కఠిన చర్యలు తప్పమన్నారు. ఈ అవగాహన సమావేశంలో పి.గన్నవరం సిఐ ఆర్. భీమరాజు,అంబాజీపేట ఎస్సై కె.చిరంజీవి,ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, సంక్షేమ సంఘం సభ్యులు బొంతు పెదబాబు, మట్టపర్తి రాము,గుత్తుల సూర్యనారాయణ,దొమ్మేటి సాయికృష్ణ,దొమ్మేటి సత్యమోహన్,మట్టపర్తి సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



తక్షణమే బిసి కుల సర్వే ప్రారంభించాలన్న

# ప్రభుత్వ నిర్ణయంపై హర్షం

సిఎం రేవంత్‌కు బిసి సంక్షేమ సంఘం నేతల కృతజ్ఞతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 10:** తెలంగాణలో బీసీ సామాజిక,ఆర్థిక,కుల సర్వే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ బీసీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. గురువారం జూబ్లీ హిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బీసీ సంక్షేమ సంఘం నేతలు కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,డిప్యూటీ సిఎం భట్టి విక్ర మార్కకు బీసీ సంక్షేమ సంఘం నేతలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే శ్రీహరి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీ వులు, బీసీ సంక్షేమ సంఘం నేతలు ఉన్నారు.

## బిజెపి కార్యాలయానికి మాజీ మంత్రి మల్లారెడ్డి

మనుమరాలి వివాహానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందజేత

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి బిజెపి కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసారు. గురువారం బిజెపి కార్యాలయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఉన్నారన్న విషయం తెలుసుకుని అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డితో కలిసి అక్కడికి వెళ్లారు. తన మనుమరాలి వివాహానికి రావాలంటూ ఆహ్వానించారు. ఇటీవలే ఏపీ సిఎం చంద్రబాబు, ఆ తరువాత రోజు తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి వివాహ ఆహ్వానపత్రికను అందించారు.

# నాబార్డుకు సహకరిస్తాం

## సిజిఎం భాస్కర్‌కు డిప్యూటీ సిఎం విక్రమార్క హామీ

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ అభివృద్ధిలో జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) చేస్తున్న కృషి భవిష్యత్‌లో కూడా కొనసాగిస్తుందని ఆశిస్తున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆభిలాషించారు. నాబార్డుకు తమ ప్రభుత్వ అన్ని విధాలుగానూ సహకరిస్తుందని హామీ ఇచ్చారు. నాబార్డు తెలంగాణ ప్రాంతీయ కార్యాలయం చీఫ్ జనరల్ మేనేజర్ బి ఉదయభాస్కర్ గురువారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎంతో భేటీ అయ్యారు. ఇటీవలే నాబార్డు తెలంగాణ ప్రాంతీయ కార్యాలయానికి చీఫ్ జనరల్ మేనేజర్ బాధ్యతలు చేపట్టిన ఉదయభాస్కర్ తొలిసారి గురువారం విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు.

తెలంగాణలో నాబార్డ్ చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, కార్యకలాపాలు గురించి ఈ సందర్భంగా ఆయన వివరించారు. తెలంగాణలో నాబార్డ్ దశాబ్ద కాలంలో చేపట్టిన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులు, కార్యక్రమాలు, వాటి ఫలితాలు గూర్చి వివరించే ఒక సావనీర్‌ను డిప్యూటీ సీఎంకు అంద చేశారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి తోడ్పడిన నాబార్డ్ అమలు చేసిన కార్యకలాపాలను గూర్చి ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం విక్రమార్కకు నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ భాస్కర్ వివరించారు. ఈ సందర్భంగా విక్రమార్క రాష్ట్రంలో నాబార్డు చేపట్టిన కార్యక్రమాలు, చేస్తున్న అభివృద్ధిని అభినందించారు. ఈ భేటీలో నాబార్డు జనరల్ మేనేజర్ ఆర్ గణపతి కూడా ఉన్నారు.

## ఎడ్‌సెట్ స్పెషల్ రౌండ్‌లో

## 3,222 మందికి సీట్ల కేటాయింపు

17లోపు కాలేజీల్లో చేరాలి

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్ సెట్–2024 కౌన్సెలింగ్‌లో భాగంగా గురువారం స్పెషల్ రౌండ్ సీట్ల కేటాయింపు చేశారు. 5,439 కన్వీనర్ సీట్లకు గానూ .. 5114 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు.. వారిలో 3,222 సీట్లు కేటాయింపు చేశారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 14 నుంచి ఈ నెల 17 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే రెండు విడతల్లో సీట్ల కేటాయింపును చేపట్టగా.. స్పెషల్ సీట్ల కేటాయింపును చేశారు. తుది విడతలో 11,087 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వారిలో 6928 మందికి సీట్ల కేటాయింపు చేశారు. ఎడ్‌సెట్–2024 కౌన్సెలింగ్‌కి సంబంధించిన నోటిఫికేషన్‌ను జూలై 31న జారీ చేసి కౌన్సెలింగ్‌ను కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. మొదటి విడతలో ఆగస్టు 31న సీట్ల కేటాయింపు చేయగా.. ఈ నెల 5 వరకు కాలేజీల్లో చేరడానికి అవకాశం కల్పించారు. మిగిలిన సీట్ల కోసం రెండో విడత, తుది విడత సీట్ల కేటాయింపును సెప్టెంబర్ 26న చేపట్టారు. 6928 మందికి సీట్లు కేటాయింపు చేశారు. మొదటి విడతలో కన్వీనర్ కోటాలో 14,211 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటి కోసం 16,841 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వారిలో 9817 మందికి సీట్లు కేటాయింపు చేశారు. వారిలో 4,841 మంది కాలేజీల్లో చేరినట్లు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ రమేష్ బాబు తెలిపారు.

## ఎంఎంవి సెలెక్టెడ్ జాబితా విడుదల

వెబ్‌సైట్‌లో 113 మంది లిస్టు

టిజిపిఎస్‌సి సెక్రటరీ నవీన్ నికోలస్

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రవాణా శాఖలోని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్(ఏఎంవీఐ) పోస్టుల మెరిట్ జాబితాను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ) గురువారం విడుదల చేసింది. ఏఎంవీఐ పోస్టులకు ఎంపికైన 113 మంది అభ్యర్థుల లిస్టును కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రవాణా శాఖలో ఖాళీగా ఉన్న ఏఎంవీఐ పోస్టుల భర్తీ కోసం డిసెంబర్ 31, 2022లో నోటిఫికేషన్ నంబర్ 31–2022ను టీజీపీఎస్సీ జారీ చేసింది. అనంతరం పరీక్షలను నిర్వహించిన కమిషన్.. సెలెక్షన్ లిస్టును గురువారం ప్రకటించింది. సెలెక్టెడ్ అభ్యర్థుల వివరాలను వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని తెలిపారు.

# పోలీసు శాఖలో ఘనంగా ఆయుధ పూజ

## పలు జిల్లాలు, కమిషనరేట్లలో నిర్వహించిన అధికారులు

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** దసరా నవమి ఉత్సవాలలో భాగంగా గురువారం నాడు పోలీసు శాఖలో పలు జిల్లాలలో ఆయుధ పూజ ఘనంగా జరిగింది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లతో పాటు పలు కమిషనరేట్లు, కొన్ని జిల్లాల పోలీసు విభాగాలలో సాంప్రదాయబద్ధంగా ఆయు ధాలకు అధికారులు పూజలు నిర్వహించారు. హైదరాబాద్‌లో ఆయుధ పూజలు పేట్లబుర్జులోని సిటీ సాయుధ బలగం హెడ్ క్వార్టర్స్‌లో కొత్వాల్ ఆనంద్ నేతృత్వంలో జరిగింది, సైబరాబాద్‌లో కమిషనర్ అవినాష్ మొహంతి గచ్చిబౌలిలోని కమిషనరేట్‌లో నిర్వహించగా, రాచకొండ కమిషనరేట్ వరకు వస్తే అంబర్‌పేట్‌లోని సాయుధ బలగం విభాగ ంలో కమిషనర్ గొట్టె సుధీర్ బాబు నేతృత్వంలో జరిగాయి. దీంతోపాటు పలు కమిషనరేట్లు, ఇంకొన్ని జిల్లాలలో కూడా ఆయుధ పూజలు జరిగాయి. అయితే డిజిపి కార్యాలయంలో శుక్రవారం ఆయుధ పూజలు నిర్వహించేందుకు ఉన్నతాధికారులు నిర్ణయం చారు. దీంతో పాటు గురువారం ఆయుధ పూజలు నిర్వహించని చోట శుక్రవారం నిర్వహించనున్నారు. కాగా ఆయుధ పూజల సందర్భంగా తుపా కులు, ఇతర ఆయుధాలకూ శాస్త్రోక్తంగా పూజరుల చేత వేదమంత్రాలు చదివించి మరీ పూజలు చేశారు. దీంతోపాటు పలుచోట్ల పోలీసు స్టేషన్లలోనూ ఈ ఆయుధ పూజలు ఘనంగా జరిగాయి. పూజల తరువాత ఒకటి రెండు రోజులు ఆ యుధాలు పూజా ప్రదేశంలోనే ఉంచాల్సి ఉండడంతో ఈ ప్రదే శంలో భద్రతను పెంచారు.

## మంత్రి శ్రీధర్‌బాబుచే ప్రపంచస్థాయి హెచ్‌ఆర్ సదస్సు పోస్టర్ విడుదల



**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** జెఎన్ టియు ఆడిటోరియంలో జరగనున్న ప్రపంచస్థాయి హెచ్‌ఆర్ సదస్సు పోస్టర్‌ను మంత్రి శ్రీధర్ బాబు విడుదల చేశారు. గురువారం సచివా లయంలో పోస్టర్ ను విడుదల చేశారు. ఈనెల 27న జెఎన్ టియు హెచ్ ఆడిటోరియంలో ఈ సదస్సు జరగ నుంది. ఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఫెడరే షన్ వ్యవస్థాపకుడు రోహిత్ రాజ్, సహ వ్యవస్థా పకులు మినింధర్‌రెడ్డి, లక్ష్మీతెలజలు ఉన్నారు.

## కొత్త జిల్లాలకు బదిలీ చేసిన

## ఉద్యోగులను తీసుకురండి

జిల్లాల పునర్విభజన తరువాత కొత్త జిల్లాలకు బదిలీ చేసిన ఉద్యోగులను తిరిగి వెనక్కు తీసుకు రావాలని కోరుతూ 317 జిఒఎస్ లోకేటెడ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కోరారు. గురువారం సచివా లయంలో మంత్రిని కలిసి వినతి పత్రం అందించారు.

ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అజయ్‌కుమార్, గౌరవాధ్య క్షులు మధుకర్‌రెడ్డి, కోశాధికారి, రాథోర్ ప్రకాష్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.సాయిరాం, గౌరవ అధ్యక్షులు ఉన్నారు.

# బతుకమ్మ సంబురాలపై కెటిఆర్ ఆరోపణలు అర్థరహితం

దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 10 ప్రభాతవార్త:** బతుకమ్మ సంబురాలపై మాజీమంత్రి కెటిఆర్ చేస్తున్నవి అర్థరహిత, అసత్య ఆరోపణలు అని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం సిఎల్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మాజీమంత్రి కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. రాష్ట్రంలో బతుకమ్మ పండగ వాతావరణం లేదన్నట్లు కెటిఆర్ గ్రామాలు ఆడుతున్నారన్నారు. తీసుకెళ్తుందన్నారు.

ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ కెటిఆర్ అబద్ధాల పుట్టలా తయారు అయ్యాడని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విషం చిమ్మడమే లక్ష్యంగా కెటిఆర్ అబద్ధాలను వండి వార్చుతు న్నారన్నారు. ప్రజాపాలనను ఓర్వలేక ఇష్టానుసారంగా విమర్శలు చేస్తున్న కల్వకుంట్ల తారకరామారావు కాదు, కల్వకుంట్ల గోబెల్స్ రావు అన్నారు. మూసి ప్రక్షాళనపై కెటిఆర్ మాట్లాడే మాటలు మూసి కంపు కంటే దారుణంగా ఉన్నాయన్నారు. మూసికి పట్టిన మురికి ముందే కెటిఆర్‌కు పట్టిన మురికి కంపును వదిలిస్తామన్నారు.

బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా విధ్వంసం చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో డిపిఆర్ కూడా కాని మూసీ సుందరీకరణ ప్రాజెక్టులో లక్షల కోట్ల అవినీతి జరిగిందంటూ దివాళ కోరు మాట్లాడు మాట్లాడుతున్నారన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన పట్ల చాలా సంతోషంగా ఉన్నారన్నారు. ప్రజాపాలనతో స్వేచ్ఛా వాయువులు పీల్చుకుం టున్నారని రుణమాఫీతో అన్నదాతలు ఆనందంగా ఉన్నారని, ఆర్‌టిసి ఉచిత ప్రయాణంతో ఆడబిడ్డలు సంతోషంగా పుట్టింటికి వెళ్తున్నార న్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అధికారం కోల్పోయిన బాధలో కల్వకుంట్ల కుటుంబమే కళ్లల్లో నిప్పులు పోసుకుంటుందని, ఈ సందర్భంగా కల్వకుంట్ల కుటుంబంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రోడ్లు, డ్రెయిన్ పనులను నాణ్యతతో పూర్తి చేయాలి

చింతగుర్తిలో విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

గ్రామాల్లో కొత్త ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు అవసరం

రఘునాథపాలెం మండలంలోని పలు గ్రామాల్లో

అభివృద్ధి పనులకు మంత్రి తుమ్మల శంకుస్థాపన



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం అర్బన్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** గ్రామాల్లో చేపట్టిన రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత,జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. గురువారం మంత్రి అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్‌తో కలిసి రఘునాథపాలెం మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రఘునాథపాలెం మండలంలో మంత్రి పర్యటించి ఎంజిఎన్ ఆర్ఈజిఎస్ నిధులు అంచనా విలువ రూ.51.50 లక్షలతో వి.వి. పాలెంలో చేపట్టిన అంతర్గత (14) సి.సి. రోడ్ల నిర్మాణ పనులకు రూ.68లక్షలతో చింత గుర్తి గ్రామంలో చేపట్టిన (13) సి.సి.రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు రూ.45 లక్షల 50 వేలతో గణేశ్వరంలో చేపట్టిన (24) సి.సి.రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు రూ.12లక్షలతో చెరువుకొమ్ము తండాలో చేపట్టిన (5),సి.సి.రోడ్ల నిర్మాణ పనులకు రూ.20లక్షలతో వేపకుంట్లలో చేపట్టిన (3) సి.సి.రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వి.వి.పాలెం గ్రామంలో ఐడిసి కార్పొరేషన్ క్రింద ప్రాజెక్టులో ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా సమస్యల వివరాలను తెలుసుకున్న మంత్రి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. చింతగుర్తి గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్య పరిష్కారానికి వర్షాలు తగ్గే ముందే అవసరమైన మేర విద్యుత్ స్తంభాలను ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి విద్యుత్‌శాఖ అసిస్టెంట్ ఇంజనీర్‌ను ఆదేశించారు. గ్రామంలో నూతన ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, రెవెన్యూ అధికారులకు సూచించారు. చెరువులకు సర్వే నిర్వహించి ఆక్రమణలకు గురికాకుండా ట్రెంచ్ ఏర్పాటు చేయాలని, చెరువుకొమ్ము గ్రామంలో పాత పైపులైన్లను మరమ్మత్తు చేయించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు సాధు రమేష్‌రెడ్డి మండల ఇంచార్జి మలీదు జగన్, మండల నాయకులు తమ్మినేని నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి ఎర్రగడ్ల హనుమంతరావు, మాజీ ఆత్మ చైర్మన్ లక్ష్మణ్‌రెడ్డి,చెరుకూరి పూర్ణ, లాలు, వి.వి.పాలెం సొసైటీ చైర్మన్ రావూరి సైదా బాబు, వేపకుంట్ల మాజీ సర్పంచ్, రమేష్, చింతగుర్తి మాజీ మాలోతు లక్ష్మి, ఎంపిటిసి ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తాజా ఉపాధ్యాయుల పోస్టుల్లో వర్గీకరణ అమలు అసాధ్యం

ఎస్సీ వర్గీకరణకు రాజ్యాంగ సవరణచేసి చట్టబద్ధత తేవాలి

ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** ఉపాధ్యా యుల తాజా నియామక ప్రక్రియలో ఎస్సీ రిజర్వే షన్ వర్గీకరణ అమలు చేయడం సాంకేతి కంగా అసాధ్యం అని ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి తెలి పారు. గురువారం సిఎల్‌పిలో మీడి యాతో ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఇదిఇప్పు న్యాయపరమైన చిక్కులు వచ్చి మొత్తం ఉద్యోగ నియామక ప్రక్రియ స్తంభించిపోయే అవకాశం ఉంటుందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. భవిష్యత్‌లో జరుగబోయే ఉద్యోగ నియామకాలు అన్ని వర్గీకరణ ప్రకారమే జరిగేలా చూడటమే కాకుండా భవిష్యత్‌లో ఏలాంటి వివాదాలు లేకుండా చట్టబద్ధంగా ఉండేలా ప్రభుత్వం ఏక సభ్యకమిషన్‌ను నియమించిందని అన్నారు. రిజర్వేషన్ అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు స్వేచ్ఛను ఇవ్వడంలేదని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్‌పార్టీ రిజర్వేషన్ అణగారిన కులాలకు ఉండని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మందకృష్ణమాదిగ కోరుతున్నట్లు నోటిఫికేషన్ వర్గీకరణను అనుకూలంగా ఇవ్వలేదని నోటిఫికేషన్ ఇచ్చినాక పరిస్థితులు మాత్రమే ఉంటాయని అలా కాదని ముందుకుపోతే న్యాయపరమైన చిక్కులు వచ్చి మొత్తం ఉద్యోగ నియామక ప్రక్రియ స్తంభించిపోయే అవకాశం ఉంటుందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. స్థానిక పరిస్థితులను అనుసు రించి సామాజిక ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయడానికి స్వేచ్ఛను ఇవ్వే విధంగా రాజ్యాంగ సవరణ చేసి చట్టబద్ధత చేయాల్సిన అవసరం చెందిన అంతమ లబ్ధిదారుడు కూడా అనుభవిం చాలనే తపనతతో యుపిఏ ప్రభుత్వం హయాంలో ఎస్సీ వర్గీకరణ కోసం ఉషామెహ్రా కమిషన్ వేసిం దని గుర్తుచేశారు. ఆ కమిషన్ ఇచ్చిన నివేదిక వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పును ప్రభావితం చేసిందని ఆయన చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థలలో విద్యా, ఉద్యోగాల్లో సామాజిక వెనుకబాటు తనంను పరిగ ణలోకి తీసుకుని జనాభా ప్రాతిపదికన బలహీన వర్గాలకు రిజర్వేషన్ కల్పించేలా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేయాలని ఆయన కోరారు. బిసి కులాల ఎ.బి.సి, డి ఉండని ఆయన అన్నారు.కెసిఆర్ బుద్ధిమంతుడైతే అఖిల పక్షంను తీసుకొని కేంద్రం వద్దకువెళ్లితే ఈపాటికి వర్గీకరణ అయ్యేదని ఆయన అన్నారు. బిజెపి ఎన్నిక ముందు ఒక మాట ఎన్నికల తరువాత మరో మాట మాట్లాడటం పరిపాటైందని అన్నారు.

# ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలలపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య



సమావేశంలో అభివాదం చేస్తున్న గుజ్జకృష్ణ, మల్లురవి, ఆర్.కృష్ణయ్య, గొరిగె మల్లేష్‌యాదవ్ తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** గురుకుల పాఠశాలలను విలీనం చేసి వాటి స్థానంలో ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీ పాఠశాలలను కలిపి నియోజక వర్గానికి ఒకటిచొప్పున ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తామని ఇటీవల సిఎం ప్రకటించారని అయితే దీనిపై బిసి సంఘాలు దళిత సంఘాలకు అనుకూల వ్యతిరేక అభిప్రాయాలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈనేపథ్యంలో వాటిపై స్పష్టతను ఇచ్చేందుకు ప్రభుత్వం ఏపక్షంగా వెళ్లకుండా అన్ని రాజకీయపార్టీలు, సంఘాలతో అఖిలపక్షం ఏర్పాటు చేయాలని బిసినక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, మాజీ ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం తెలంగాణ బిసి ఫ్రంట్ చైర్మన్ గొరిగె మల్లేష్‌యాదవ్ అధ్యక్షత సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలలపై సమగ్ర చర్చ' పేరుతో రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. దీనికి ఆర్.కృష్ణయ్యతోపాటు కాంగ్రెస్‌నేత మల్లురవి వివిధ సంఘాల ప్రతినిధులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఇప్పటివరకు మొత్తం గురుకుల పాఠశాలలు బిసిలకు 330 ,ఎస్సీలకు 246, మైనార్టీలకు 206,ఎస్టీలకు 146 ఉన్నాయని ప్రభుత్వం అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకటి చొప్పున ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు మంజూరు చేస్తే ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికే అద్దెభవనాల్లో ఉన్న గురుకులాలకు సొంత భవనాలు కట్టించాలని, విద్యార్థులకు మెస్‌చార్జీలు పెంచాలని, టీచర్ల సంఖ్యను పెంచాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. మల్లురవి మాట్లాడుతూ అఖిలపక్ష సమావేశ ఏర్పాటు కోసం తనవంతు కృషి చేస్తానని దీనిపై సిఎం, డిప్యూటీ సిఎంలతో మాట్లాడతానన్నారు. ఎస్సీ,ఎస్టీ,బిసిల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

# డిఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయుల్లో 9 వేల మంది చేరికలు!

నేడూ కొనసాగనున్న జాయినింగ్ రిపోర్ట్

డిఇఒ ఆఫీసుల్లో రిపోర్ట్ చేస్తున్న ఉపాధ్యాయులు

10,006 మందికి నియామక పత్రాలు అందజేత

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకం కోసం నిర్వహించిన డీఎస్సీ–2024లో ఎంపికైన 10వేల 6 మంది ఉపాధ్యాయుల్లో సుమారు 9వేల మందికిపైగా గురువారం జాయినింగ్ రిపోర్ట్‌ను ఇచ్చారు. 33 జిల్లాల్లోని డీఈవో ఆఫీసుల్లో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు జాయినింగ్ రిపోర్ట్‌ను ఇచ్చారు. మిగిలినవారు జాయినింగ్ రిపోర్టింగ్ ఇవ్వడానికి నేడు (శుక్రవారం) కూడా అవకాశం కల్పించారు. కేవలం నియామక పత్రాలు అం దుకున్నవారు మాత్రమే జాయినింగ్ రిపోర్ట్ ఇవ్వాలని జిల్లా విద్యా శాఖాధికారులు స్పష్టం చేశారు. ఇప్పటికే డీఎస్సీ–2024లో ఎంపికైన వారిలో 90 శాతం మంది జాయినింగ్ రిపోర్ట్ చేయగా మిగిలిన 10 శాతం మంది నేడు చేసే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. దీంతో దసరా తరువాత నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కాగానే పాత ఉపా ధ్యాయులతోపాటు.. కొత్త ఉపాధ్యాయులు కూడా స్కూళ్లలో పాఠాలు బోధించనున్నారు. రాష్ట్రంలో 11,062 పోస్టులకు డీఎస్సీ–2024 నిర్వహించగా.. వాటిలో 1:3 మెరిట్‌లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిన తరువాత 10వేల 6 మంది అభ్యర్థులు 1:1 జాబితాలో ఎంపిక చేశారు. డిఎస్సీ–2024కి ఎంపికైన వారికి హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియామక పత్రాలను అందజేశారు. వారిలో 90 శాతం మంది గురువారం జాయినింగ్ రిపోర్ట్ ఇవ్వగా.. మరో 10శాతం మంది నేడు రిపోర్ట్ చేయనున్నారు.

## ప్రభుత్వరంగ సంస్థల్లో స్టాండింగ్ కౌన్సిళ్లను నియమించండి

టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పలు ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థల స్టాండింగ్ కౌన్సిళ్ల నియామకాలను వెంటనే చేపట్టాలని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్‌నర్సారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియమితులైన వారే స్టాండింగ్ కమిటీలో కౌన్సిళ్లుగా కొనసాగుతున్నారన్నారు. త్వరలో చేపట్టబోయే పలు ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థల స్టాండింగ్ కౌన్సిల్ నియామకాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన న్యాయవాదులకు అవకాశం కల్పించాలని సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు.

# ఆర్టీసీ కార్మికులకు దసరాలోగా బాండ్ డబ్బులు చెల్లించాలి

హనుమంతుముదిరాజ్ డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** టీజీఎస్ఆర్టీసీలో కొత్తకొత్త పథకాలు అవలంబిస్తూ ఆర్టీసీ ఉద్యోగులను ఆయోమయానికి గురి చేస్తున్నారని టీజీఎస్ఆర్టీసీ టీజేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.హనుమంతు ముదిరాజ్ అన్నారు. 2013 వేతన సవరణ సంబంధించి బాండ్ డబ్బులు చెల్లించలేని వారికి దసరాలోపు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈమేరకు ఆయన గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆర్టీసీ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు కండక్టర్లకు ఒకసారి, డ్రైవర్లకు ఒకసారి, గ్యారేజ్ సిబ్బందికి ఒకసారి డబ్బులు ఇస్తూ వివక్షకు గురి చేస్తున్నారని ఆరోపించారు. 2013కు సంబంధించి వేతన సవరణ బకాయి బాండు డబ్బులు ఎడిసి కంట్రోలర్స్‌కు, క్లరికల్ సిబ్బందికి, సూపర్వైజర్లకు, ఆఫీస్ సిబ్బందికి, ఆసుపత్రి సిబ్బందికి, డాక్టర్లకు చెల్లించకపోవడం వివక్షకు గురి చేయడమేనని పేర్కొన్నారు. ఒకే డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న వారికి ఒక్కో కేటగిరికి ఒక్కోసారి డబ్బులు ఇస్తూ నిరుత్సాహానికి గురి చేయడం సరైన విధానం కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇలాంటి విధానం ఆర్టీసీలో ఎప్పుడూ జరగలేదన్నారు. వెంటనే దసరాలోపు మిగతావారికి 2013కు సంబంధించిన వేతన సవరణ బాండ్ డబ్బులు చెల్లించాలని ఈ సందర్భంగా ఎండిని డిమాండ్ చేశారు. ఎండికి చిత్తశుద్ధి ఉంటే 2013కు సంబంధించిన వేతన సవరణ బాండ్ డబ్బులు వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా హనుమంతు ముదిరాజ్ డిమాండ్ చేశారు.



## సిఎం రేవంత్‌రెడ్డితో బండారు విజయలక్ష్మి భేటీ

అలయ్ బలయ్‌కు ఆహ్వానం

**హైదరాబాద్, అక్టోబరు 10 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి కలిశారు. అలయ్ బలయ్ కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. జూబ్లీ హిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అలయ్ బలాయ్ కార్యక్రమానికి రావాల్సింది ఆహ్వాన పత్రికను బండారు విజయలక్ష్మి అందజేశారు. కాగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆధ్వ ర్యంలో ఈనెల 13న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్ బలయ్ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతి బింబించేలా, సమాజంలో ఆత్మీయత, అనుబంధాలకు ప్రతీకగా బండారు దత్తాత్రేయ, కుటుంబసభ్యులు ప్రతియేటా అలయ్‌బలయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

## బతుకమ్మకుంటను పరిరక్షించాలి

ప్రజల కోసమే కొట్లాడుతా : మాజీ ఎంపి వి.హెచ్

**హైదరాబాద్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** నగరంలోని బతు కమ్మకుంటలో మహిళలు బతు కమ్మ ఆడేవరకు పోరాటం చేస్తానని పిసిసి మాజీ అధ్య క్షుడు, మాజీ ఎంపి వి.హను మంతరావు అన్నారు. బతు కమ్మకుంట కోసం తాను పోరా టం చేస్తుంటే బిఆర్ఎస్ నేత ఎడ్ల సుధాకర్‌రెడ్డి తనపై అసత్య ఆరోపణలు చేస్తూ పరువునష్టం దావా వేస్తానని ప్రకటిస్తున్నారని, దీనికి హనుమంతరావు భయపడదని ఆయన స్పష్టం చేశా రు.


నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్

(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

జోనల్ కార్యాలయం, #3-6-666, బాష్టి భాంబర్స్, ప్లాట్ నెం.10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029, తెలంగాణ రాష్ట్రం.

ఫోన్ నెం.040-29701389, మొబైల్: 7842287168

టెండర్ ఆహ్వాన ప్రకటన (ఇ-టెండర్)

హ్యాండ్లింగ్ మరియు రవాణా కాంట్రాక్టర్ యొక్క నియామకం కొరకు

M/s నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (NFL) అనే ఒక మల్టీప్రొడక్ట్ CPSU, దిగువ పేర్కొన్న రేక్ పాయింట్ వద్ద 2 సంవత్సరాల కాలానికి NFL ఎరువుల రెగ్యులర్ హ్యాండ్లింగ్ మరియు రవాణా కాంట్రాక్టర్ నియామకం ఉద్దేశిస్తోంది. ఒక్కొక్క రేక్ పాయింట్ కొరకు టెండర్ వివరాలు చూడవచ్చును. వెబ్‌సైట్: www.nationalfertilizers.com మరియు URL: https://gem.gov.in/ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

| రాష్ట్రం | రేక్ పాయింట్లు | చివరి తేదీ |
| --- | --- | --- |
| ఆంధ్రప్రదేశ్ | కృష్ణా కెనాల్, గుంటూర | 30.10.2024 |
| | రాజమండ్రి | 01.11.2024 |

ఇ-టెండర్లకు మాత్రమే అంగీకరించబడతాయి. టెండర్‌కు సవరణ / చేర్పు ఏదైనా పై వెబ్‌సైట్‌లో మాత్రమే ప్రచురించబడతాయి.

జోనల్ మేనేజర్

## కనకదుర్గమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు



**మామిడికుదురు. అక్టోబర్10 ప్రభాతవార్త.**
దేవీ నవరాత్ర ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజైన గురువారం దుర్గాష్టమి సందర్భంగా కనకదుర్గమ్మ వారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మగటపల్లి గాయత్రి త్రిశక్తి పీఠంలో వేదనభట్ల రామశర్మ ఆశీస్సులతో బ్రహ్మశ్రీ చెరుకుమిల్లి లక్ష్మణశాస్త్రి,గోవిందవర్జుల రామశర్మ ఆధ్వర్యంలో సామూహిక లక్ష కుంకుమార్చన,బాలపూజ, దంపతీపూజ,గురుపూజ,సాయంత్రం జ్యోతిర్లింగార్చన పూజలు వైభవంగా నిర్వహించారు. ఈపూజల్లో 500 మంది ముత్తైదువలు పాల్గొన్నారు. పాశర్లపూడి బాడవ అమ్మవారి సన్నిధిలో కుమారీ పూజ, సుహాసిని పూజ,శమీపూజ, గోపూజ,ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. పెదపట్నంలంక కనకదుర్గమ్మ ఆలయంలోని అమ్మవారు మహాగౌరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మామిడికుదురు విజయదుర్గమ్మకు పారిజాత పుష్పాలతో విశేష అర్చన జరిపించారు. అప్పనపల్లి,బి.దొడ్డ వరం,నగరం,లూటుకుర్రు,ఆదుర్రు, పాశర్లపూడిలంక, కొమరాడ, పెదపట్నం, ఈదరాడ, మాకనపాలెం, గెద్దాడ, మొగలికుదురు, గోగన్నమఠం, కరవాక గ్రామాల్లోని ఆలయాల్లో దుర్గాష్టమి పూజలు ఘనంగా నిర్వహించారు.

## ధరల పట్టికను బహిరంగపర్చాలి.. తహసీల్దార్ వెంకటేశ్వరి



**అంబాజీపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త..**
నిత్యవసర వస్తువుల విక్రయాల రోజు వారి ధరల పట్టికను వినియోగదారులకు కనిపించేలా ఆయా వ్యాపార సంస్థలు, దుకాణాలు, షాపుల వద్ద బహిరంగపరచాలని తహసీల్దారు జె.వెంకటేశ్వరి సూచించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంబాజీపేట మండలంలోని పలు గ్రామాల్లో కిరాణా దుకాణాలు, బియ్యం షాపులు, కూరగాయల దుకాణాలు,సూపర్ మార్కెట్లను ఎంఎస్ఓ ఎస్.సత్యనారాయణ, డిప్యూటీ తహసిల్దార్ సిహెచ్. వెంకటేశ్వరరావు, ఆర్ఐ కె. ఏడుకొండలు, వీఆర్వోలు గురువారం పరిశీలించారు. ఈ సందదర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు షాపు నిర్వాహకులకు ధరలపై సూచనలు చేస్తున్నామన్నారు. ఉల్లిపాయ,టమాట, బంగాళదుంపలు,వంట నూనె, బియ్యం, కందిపప్పుల ధరలను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని సూచించామన్నారు.ప్రతీ రోజు ధరల పట్టిక బహిరంగంగా ఉంచాలని తెలిపామన్నారు అధిక ధరలు వసూలు చేస్తున్నారని వినియోగదారుల నుండి ఫిర్యాదులు వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించామని తెలిపారు. ధరల నియంత్రణ కోసమే ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు జి.రమణ.జి.వెంకటేశ్వరరావు, ఐ.వి.వి.రమేష్,డీలర్ డి.ఏడుకొండలు పాల్గొన్నారు.

## జనసేన నేతలను సత్కరించిన
# అమలాపురం జనసైనికులు



**అమలాపురంరూరల్ ప్రభాతవార్త అక్టోబర్ 10**
ఇటీవల రాష్ట్ర మార్క్ ఫెడ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన గుండుబోగుల పెదకాపు, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ లు అమలాపురం విచ్చేసిన సందర్భంగా వారిని అమలాపురం జనసేన పార్టీ నాయకులు కలసి శుభాకాంక్షలు తెలిపి, ఇరువురిని ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే వరప్రసాద్ మాట్లాడుతూ జనసేన పార్టీని గ్రామస్థాయి నుంచి పార్టీ మరింత బలోపేతమయ్యేలా జనసైనికులు కృషి చేయాలని అలానే పార్టీ కోసం కష్టపడిన నాయకులకు, కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు నల్లాశ్రీధర్, మున్సిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను, పడాల నానాజీ, తిక్కా ప్రసాద్, లింగోలు పండు, ఆర్.డి.యస్.ప్రసాద్,వాకపల్లి వేంకటేశ్వరరావు, కొప్పుల నాగమానస,పోలిశెట్టి కన్నా, నల్లా వెంకటేశ్వరరావు,పెదమల్లు మణికంఠ, గట్టెం వీరు తదితరులు పాల్గొన్నారు.

## జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ కార్యక్రమం

**రాజమహేంద్రవరం అక్టోబర్ 10, ప్రభాతవార్త** ఎదురులేని ప్రయాణంలో ఛానల్ ఉన్నతికి తమవంతు కృషి చేస్తున్న ప్రతిభావంతులైన నటీనటులు, కళాకారులు, దర్శకులు, రచయితలు, నిర్మాతలు.. అందరినీ గౌరవిస్తూ అందించే సత్కారమే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ అని ప్రతిష్ఠాత్మక జీ తెలుగు కుటుంబ అవార్డులను అందుకుని మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలని నటీనటులను ప్రోత్సహిస్తుందని తెలిపారు.ప్రతి ఏటా ఘనంగా జరిగే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ వేడుక ఈ సంవత్సరం మరింత వైభవంగా జరిగిందని . జీ తెలుగు తారలు, టాలీవుడ్ ప్రముఖులతో సందడిగా సాగిన జీ తెలుగు కుటుంబం అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమ మొదటి భాగం అక్టోబర్ 12 సాయంత్రం 6 గంటలకు, జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు. టాలీవుడ్ ప్రముఖులు, బుల్లితెర నటీనటులతో సందడిగా సాగిన జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2024 పార్ట్ 1 కార్యక్రమానికి ఎనర్జిటిక్ జోడీ రవి- లాస్య వ్యాఖ్యాతలుగా వ్యవహరించారని జీ తెలుగు సీరియల్స్ కుటుంబాలన్నీ కలగలసి ఊరేగింపుతో ఘనంగా మొదలైన కార్యక్రమం అద్భుత ప్రదర్శనలు, అనుభవాలు, భావోద్వేగాల సమాహారంగా సాగుతుందన్నారు టాలీవుడ్ సీనియర్ నటీనటులు భానుచందర్, అర్చన ఈ కార్యక్రమానికి హాజరై తమ అనుభవాలను పంచుకుని నవ్వులు పూయించారని జీ తెలుగు సీరియల్ జంటలతో సాగే మ్యూజికల్ డాన్స్ వార్లో సరిగమప సింగర్స్ పోటాపోటీ ప్రదర్శన ఆకట్టుకుంటుందన్నారు అంతేకాదు, ఈ వేడుకకు మెగాబ్రదర్ నాగబాబు ముఖ్య అతిథిగా హాజరై జీ తెలుగుతో తన అనుబంధాన్ని పంచుకున్నారని . మెగాస్టార్ చిరంజీవి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ చోటు దక్కించుకున్న సందర్భంగా డ్రామా జూనియర్స్ చిన్నారుల ప్రత్యేక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంటుందన్నారు. సీనియర్ నటీమణులు అన్నపూర్ణమ్మ, వై.విజయ సీరియల్ కోడళ్లతో చేసే సంభాషణ కడుపుబ్బా నవ్విస్తుందని . అద్భుతమైన ప్రదర్శనలతో వినోదంగా సాగే ఈ కార్యక్రమంలో అభిమాన నటులు ఏ అవార్డు గెలుచుకున్నారో తెలుసుకోవాలంటే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2024 కార్యక్రమాన్ని మిస్ కాకుండా చూడాలన్నారు.

## జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు చండీయాగం

### -హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులు



**జగ్గంపేట/గండేపల్లి అక్టోబర్ 10 (ప్రభాతవార్త):**
జగ్గంపేట మండలం ఇర్రిపాకలో జ్యోతుల నెహ్రూ స్వగృహం నందు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు చండీయాగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జగ్గంపేట కో-ఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షురాలు జ్యోతుల మణి దంపతులు హాజరయ్యారు. భవాని భక్తులకు బిక్ష ఏర్పాటు చేసి తాంబూలం అందించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ దంపతులు మాట్లాడుతూ జిల్లాలోని నియోజకవర్గంలోని ప్రజలకు, రైతులకు, అన్ని వర్గాల వారికి ఆ దుర్గాదేవి కటాక్షం లభించాలని ఆ అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టేనని అందరికీ మంచి జరగాలని ఈ చండీయాగం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట సునీత,ఎస్ వి ఎస్ అప్పలరాజు,పోతుల మోహనరావు,కోర్పు సాయి తేజ,కందుల చిట్టిబాబు,తోట రవి, తోట గాంధీ,వీరం రెడ్డి కాశిబాబు,జీను మణి బాబు,అడబాల వెంకటేశ్వరరావు,జాస్తి వసంత్,చదరం చంటిబాబు అధిక సంఖ్యలో భవానీలు భక్తులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై
## దాబా హెూటల్స్ రెస్టారెంట్లు తనిఖీ

### -సిఐ వైఆర్ కె శ్రీనివాస్



**గండేపల్లి అక్టోబర్ 10 (ప్రభాతవార్త):**
జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు పర్యవేక్షణలో జగ్గంపేట సిఐ వైర్ కే శ్రీనివాస్ సిబ్బంది తో జాతీయ రహదారిపై ఉన్న దాబా హెూటల్స్ అండ్ రెస్టారెంట్లను పరిశీలించారు. జగ్గంపేట సర్కిల్ పరిధిలోని ఎన్ హెచ్ 16 జాతీయ రహదారి రాజమండ్రి రోడ్డు వైపు నీలాద్రి రావు పేట నుండి మురారి వరకు ఉన్న దాబా హెూటల్ లను,ఫ్యామిలీ రెస్టారెంట్లను,హర్యానా పంజాబీ,బీహార్ హెూటల్ లను తనిఖీ చేశారు.హెూటల్స్ వద్ద సీసీ కెమెరా మోనిటరింగ్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా సీఐ వైఆర్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ హెూటల్స్ యొక్క పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే వాహనాలను నిలుపుదల చేసేలా చూడాలని సూచించారు.జాతీయ రహదారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నిలుపరాదన్నారు. హోటల్స్ ఎదుట పూర్తిస్థాయిలో లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా హెూటల్స్ లో మద్యం సేవించరాదని హెచ్చరించారు. దూరప్రాంతాలు ప్రయాణించే ప్రయాణికులు హెూటల్స్ వద్ద వాహనాలు ఆపినప్పుడు వారి యొక్క సామాన్లను భద్రంగా, చూసుకోవలసిన బాధ్యత,దొంగతనాల గురించి తెలియపరిచే విధంగా ప్లెక్సీలు, మైక్ అనౌన్స్మెంట్ ఏర్పాటు చేయాలన్నారు.ఆయన వెంట గండేపల్లి ఎస్ఐ శివనాగ బాబు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ఆధ్యాత్మిక భావనలు పెంపొందించుకోవాలి

### ఎమ్మెల్యే సత్య ప్రభ



**శంకవరం అక్టోబర్ 10 ప్రభాతవార్త** ఆధ్యాత్మిక భావనలు పెంపొందించుకోవడం ద్వారా మనసుకు ప్రశాంతత లభిస్తుందని ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు శరన్నవరాత్రి మహెూత్సవాలు పురస్కరించుకుని మండలంలోని వజ్ర కూటం గ్రామంలోని రామాలయం వద్ద అమ్మవారి ప్రతిమను నెలకొల్పారు వందలాది భవాని మాలదారులు నిత్యం అమ్మవారిని పూజిస్తున్నారు శరన్నవరాత్రుల పరిష్కరించుకుని ఏర్పాటుచేసిన భారీ అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్యే సత్య ప్రభ పాల్గొని అన్నదానం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురాతన హిందూ ధర్మాన్ని ఆచార సాంప్రదాయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని గ్రామాల్లో భక్తి భావాలు పెంపొందుతున్నాయని ఆమె పేర్కొన్నారు అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువత అధ్యక్షులు కీర్తి సుభాష్ రాష్ట్ర టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు వెన్న శివ సీనియర్ టిడిపి నేత పర్వతసురేష్ గాబు కృష్ణ కీర్తి సురేష్ కీర్తి మురళి కాలింగ్ బుచ్చిరాజు సకురు విష్ణు మచ్చ గంగరాజు బొమ్మిడి సత్తిబాబు రాజాల చిట్టిబాబు కీర్తి నంది బాబు రమణ కాలింగ్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సత్య శ్రీ రోడ్ కనకదుర్గమ్మ ఆలయంలో.. శరన్నవరాత్రి వేడుకలు...



**మండపేట అక్టోబర్ 10, ప్రభాతవార్త**
మండపేట సత్య శ్రీ రోడ్ కనకదుర్గమ్మ ఆలయంలో గురువారం విశేష పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు.సత్యశ్రీ రోడ్ శ్రీ కనకదుర్గ గణపతి ఆలయం అర్చకులు రెడ్డి వాసు దేవుడు శర్మ ఆద్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు.భవాని భక్తులు విశేష సంఖ్యలో తరలి వచ్చారు.అమ్మవారి దుర్గాదేవి అవతారం లో దర్శనమిచ్చారు.భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి ప్రత్యేక పూజలు జరిపారు.

## రైతు బజార్ విజయ దుర్గా ఆలయం లో విశేష పూజలు...



**మండపేట అక్టోబర్ 10, ప్రభాతవార్త**
మండపేట గాంధీనగర్ రైతు బజార్ వద్ద వెలసిన శ్రీ విజయ దుర్గా దేవి అమ్మవారి 45 వ వార్షికోత్సవం సందర్భంగా విశేష పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు.రైతు బజారు శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఆలయం అర్చకులు బండారు కామరాజు ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. గురువారం అమ్మవారు దుర్గాదేవి అవతారం లో భక్తులకు దర్శనమిచ్చారు.

## శ్రీ కామాక్షి దేవి సమేత ఏకాంబేశ్వర స్వామి ఆలయం వద్ద రేపు చండి హెూమం... భక్తులు తరలి రావాలి...



**మండపేట అక్టోబర్ 10, ప్రభాతవార్త**
మండపేట టౌన్ హాల్ వద్ద ఉన్న చరిత్ర ప్రసిద్ది చెందిన శ్రీ కామాక్షి దేవి సమేత ఏకాంబేశ్వర స్వామి ఆలయం వద్ద రేపు శుక్రవారం చండి హెూమం నిర్వహించనున్నారు. ఆలయ అర్చకులు బంటుమిల్లి చంద్రశేఖర శాస్త్రి ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రులు భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. శ్రీ దేవీ శరన్నవ రాత్రులు సందర్భం గా ఆలయం వద్ద ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.శుక్రవారం ఆలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో చండి హెూమం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు బంటుమిల్లి చంద్రశేఖర శాస్త్రి తెలిపారు.
భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

## రామచంద్రాపురంలో దుర్గాదేవి కి ప్రత్యేక పూజలు



**కిర్లంపూడి/గండేపల్లి అక్టోబర్ 10 (ప్రభాతవార్త):**
కిర్లంపూడి మండలం రామచంద్రపురంలో వెలసిన కనకదుర్గ అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో దుర్గాష్టమి సందర్భంగా జగ్గంపేట జనసేనపార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చీర సారె సమర్పించారు.ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, గొల్లయ్య,దత్తయ్య, గోవింద్,రేవూరి శ్రీను, బచ్చల రాజు,కాయల మణికంఠ జనసైనికులు పాల్గొన్నారు.

# రతన్ టాటాకు నచ్చిన “కడియం కుర్రాడు”

## ఏడేళ్లుగా ఈమెయిల్ పరిచయాలు - మూడుసార్లు ఆయనతో భేటీ

**ఉమ్మడితూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 10 ప్రభాతవార్త**
ఆరు లక్షల కోట్ల రూపాయల సంస్థకు అధిపతి రతన్ టాటా ను స్వయంగా చూసినవారే అరుదుగా ఉంటారు. ఇక ఆయనతో కలిసి ఫోటో తీయించుకోవడం పెద్ద అదృష్టంగా భావిస్తుంటారు. అటువంటి ప్రపంచ పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా తూర్పుగోదావరి జిల్లా కడియంకు చెందిన ఓ పాతికేళ్ల కుర్రాడిని ఇష్టపడ్డాడు అంటే నమ్మడం కాస్త కష్టంగానే ఉంటుంది. కాని ఇది వాస్తవం.అలాగని కడియం నర్సరీ మొక్కలు కొనుగోలు సందర్భంలో ఈ పరిచయం ఏరగపడిందనుకుంటే పొరపాటే. రతన్ టాటాకు ఉన్న ఎన్నో విభిన్నమైన అభిరుచులకు దగ్గరగా ఉండడమే ఈ కుర్రాడు ఆయనకు ఇష్టుడు అయ్యాడు. ఏడేళ్లుగా వారిరువురూ ఈమెయిల్ మెసేజ్ ల ద్వారా పరిచయాలు పెంచుకున్నారు. రతన్ టాటా అభిరుచులకు అనుగుణంగా ఈ కుర్రాడు మెసేజ్ లు, బొమ్మలు పంపించడమే ఇందుకు కారణంగా పేర్కొవచ్చు.

**పర్యావరణ ప్రేమికులు రతన్ టాటా**

రతన్ టాటా అంటే పారిశ్రామంగా అభివృద్ధి చెందడంతో పాటు ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం గురించే మనందరికీ తెలుసు. కాని వీటితోపాటు పర్యావరణం అంటే ఈయనకు పట్టరాని అభిమానం.ఈ సృష్టిలో ప్రతి జీవరాశి సుఖంగా జీవించాలనే ఆలోచనలో ఈయన ఉంటారు. అందుకు తగిన సహాయ సహకారాలు అందిస్తారు కూడా. అంతరించిపోతున్న ఎన్నో జాతుల మనుగడకు పాటుపడుతుంటారు. అయితే కడియం మండలం కడియపులంక గౌతమి నర్సరీ యువ రైతు మార్గాని వెంకట శేషు ఎంబీఏ చదువుకునే సమయంలో అన్ని రంగాల్లోనూ రతన్ టాటా ఉండడాన్ని గుర్తించారు. దీంతో అసలు రతన్ టాటా అభిరుచులు ఏంటి అనేదానిపై ఆరా తీయడం మొదలుపెట్టారు. ఆయన మొక్కలతో పాటు పశుపక్షాదులపై ఎలాంటి అభిమానాన్ని చూపెడతారనేది అవగాహన చేసుకున్నారు.

దీంతో రతన్ టాటా అభిరుచులకు అనుగుణంగా కొన్ని కొటేషన్లను తయారుచేసి ఆయన పెర్సనల్ ఈమెయిల్ కు శేషు మెసేజ్ చేస్తుండే వారు. 2017 కాలం నుంచి ఈ మెసేజ్ లు పంపడం ప్రారంభించారు. వాటిల్లో కొన్ని నచ్చడంతో పర్సనల్ సెక్రటరీలు రతన్ టాటాకు చూపించడం మొదలు పెట్టారు. అలా కొద్ది రోజులు గడిచేసరికి ఆయనను మరింత ఆకట్టుకునేలా కొన్ని బొమ్మలు వేయించి ఈ కుర్రాడు పంపించారు.అవి రతన్ టాటా కు





అమితంగా నచ్చాయి. అందుకనే ఈ కుర్రాడు పంపే మెసేజ్ లు, బొమ్మలను తరచూ చూస్తూ ఉండేవారు. ఈ క్రమంలో ఆయనను స్వయంగా కలవాలనే శేషు కోరికను రతన్ టాటా పరివేక్షక బృందం అవకాశం ఇచ్చారు.శేషు పుట్టిన రోజున ఆయన ఆశీస్సులు తీసుకునే అదృష్టం కలిగింది. ముంబయి రతన్ టాటా బంగ్లాలో శేషు కలయిక రెండు నిమషాలకు అనుమతులు రాగా కలిసిన తర్వాత మరింత సమయం రతన్ టాటా ఈ కుర్రాడుతో గడిపారంటే శేషుపై ఉన్న అభిమానం ఎలాంటిదో స్పష్టమవుతుంది.

**అమ్మ చేసిన లడ్డూను రతన్ టాటా ఇష్టపడ్డారు**

చిన్న వయసులో రతన్ టాటా అభిరుచులకు అనుగుణంగా ఉండడం వల్ల తనను ఎంతగానో అభిమానించారని శేషు తెలిపారు. రెండు ఏళ్ల క్రితం మా అమ్మానాన్నలు మిమ్మల్ని చూడాలని కోరుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లగా వెంటనే అవకాశం కల్పించారన్నారు. అయితే తల్లిదండ్రులు వీరబాబు,సత్య లు రావాల్సిన విమానం అనివార్య కారణాల వల్ల ఆలస్యమైంది. దీంతో ఆయన మాకు ఇచ్చిన సమయానికి వెళ్ళలేని పరిస్థితి. అయితే ఈ విషయాన్ని ఆయన దిష్టి తీసుకెళ్లగా గంటన్నర ఆలస్యం అయినప్పటికీ వారిని కలుసుకునే అవకాశం ఇచ్చారు. ఇటువంటి కుమారుడు ఉండటం మీ అదృష్టమని తనను కొనియాడారని శేషు తెలిపారు. ఇదిలా ఉండగా ఆయన డ్రై ఫ్రూట్ లడ్డూలను ఇష్టంగా తింటారని తెలిసి మా అమ్మతో తయారు చేయించి పంపించగా వాటిని తిని బాగున్నాయని మెసేజ్ పంపినట్లు తెలిపారు.

ఈ జనవరిలో రతన్ టాటా ను కలిసినప్పుడు ఎంతో ఆరోగ్యంగా ఉన్నారని ఆయన అనారోగ్యానికి గురయ్యారనే వార్తలు రావడంతో ఆయన కార్యాలయానికి ఫోన్ చేసి అడగ్గా త్వరలోనే కోలుకుంటున్నారని చెప్పారని ఇంతలో ఇలా జరగడం బాధాకరమని శేషు తెలిపారు.ఆయన భౌతికంగా లేకపోయినప్పటికీ ఆయన ఆశయాలు సజీవంగా ఉంటాయని,ఆయనలేని లోటు నాకు మాకుటుంబానికి తీరనదని శేషు కన్నీటి పర్యంతమై తెలిపారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# అంచెలంచెలుగా శిఖరాగ్రానికి

## క్షేత్ర స్థాయి నుంచి ఛైర్మన్ దాకా ఎదిగిన రతన్

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** పారిశ్రామిక దిగ్గజం రతన్‌టాటా వృద్ధాప్య సమస్యలపై చికిత్స పొందుతూ కన్నుమూసిన సంగతి తెలిసిందే. క్షేత్రస్థాయినుంచి అంటే ఫ్యాక్టరీలో ఒక చిరుద్యోగిగా జీవితాన్ని ప్రారంభించి అంచలంచెలుగా ఎదుగుతూ టాటాగ్రూప్ ఛైర్మన్ స్థాయికి ఎదిగారు. ముంబయి బ్రీచ్‌కాండీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాసవిడిచిన రతన్‌టాటా జీవితం కూడా భావితరాలకు మార్గదర్శకం. టాటాగ్రూప్ వ్యవస్థాపకుడు జంషెడ్జీ టాటాకు రతన్‌టాటా మునిమనవడు. 1937 డిసెంబరు 28న ముంబైలో సూని టాటా, నావల్‌టాటాలకు జన్మించారు. అయితే రతన్‌టాటా పదేళ్ల వయసులో తల్లితండ్రులు విడిపోయారు. దీనితో నాయనమ్మ నవాజ్‌బాయ్ టాటా వద్దరతన్ పెరిగారు. దేశంలోని వివిధప్రాంతాల్లో విద్యనభ్యసించారు. అమెరికా బిజినెస్‌స్కూలులో కూడా చదువుకున్నారు. 1961లో టాటాస్టీల్స్‌లో చిరుద్యోగిగా చేరినఆయన విభిన్న హోదాల్లోపనిచేసారు. 1971లో నేషనల్‌రేడియో అండ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ డైరెక్టర్ ఇన్‌ఛార్జిగాను, 1981లో టాటా ఇండస్ట్రీస్ ఛైర్మన్‌గాను పలుబాధ్యతలు నిర్వర్తించారు. కాంపియన్ స్కూలులోను, బాంబేలోని కేథడ్రల్ జాన్ కానన్ సంస్థల్లో చదువుకున్న తర్వాత 17వఏట 1955లో అమెరికాలోని కార్నెల్ యూనివర్సిటీలో ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్‌లలో పట్టభద్రుడయ్యారు. 1962 లోనే ఆర్కిటెక్చర్ డిగ్రీ సాధించారు. 1962లో టాటాకు చెందిన ఆనాటి టెల్కోలో చిరుద్యోగిగా చేరారు. 1963లో టిస్కోలో చేరారు. టిస్కో ఇంజనీరింగ్ డివిజన్‌లో 1965లో టెక్నికల్ అధికారిగా ఎదిగారు. 1969లో టాటాగ్రూప్‌నకు ఆస్ట్రేలియాలోనివాసిత ప్రతినిధిగా పనిచేసారు. 1970లో భారత్‌కు వచ్చి టిసిఎస్‌లో చేరారు. 1971లో నెల్కో కంపెనీకి డైరెక్టర్ ఇన్‌ఛార్జిగా పనిచేసారు. 1974లో టాటాసన్స్ బోర్డు డైరెక్టర్‌గా బాధ్యతలుచేపట్టారు. 1975లో హార్వర్డ్ బిజినెస్ స్కూలునుంచి అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ కోర్సు పూరితచేసారు. 1981లో టాటాఇండస్ట్రీస్ ఛైర్మన్‌గా ఎంపికయ్యారు. 1986నుంచి 1989వరకూ ఎయిర్‌ఇండియా ఛైర్మన్‌గా వ్యవహరించారు. 1991 మార్చి 25న జెఆర్‌డి టాటానుంచి టాటాసన్స్ ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. 1991లో టాటాగ్రూప్‌ను మొత్తం పునర్వ్యవస్థీకరించారు. 2000వ సంవత్సరం నుంచి టాటాగ్రూప్ కొనుగోళ్లుప్రారంభించింది. టట్లీ, కోరస్, జాగ్వార్, లాండ్‌రోవర్, బ్రన్నర్ మాండ్, జనరల్‌కెమికల్‌ఇండస్ట్రీయల్ ప్రొడక్ట్స్‌ను కొనుగోలుచేసారు. తన కలలప్రాజెక్టు టాటా నానోను 2008లో ప్రారంభించారు. 2008లో పద్మవిభూషన్ పురస్కారంతో భారత ప్రభుత్వం సత్కరించింది. 2012లో టాటాసన్స్‌నుంచి ఛైర్మన్‌గా వైదొలిగారు. 50 ఏళ్లపాటు టాటా గ్రూప్‌ను ఖండాంతరాల్లోవిస్తరించారు.



గురువారం ముంబయిలో రతన్ టాటా భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న అభిమానులు

# పారిశ్రామిక యుగకర్త టాటా



గురువారం ముంబయిలో రతన్‌టాటా భౌతిక కాయంవద్ద నివాళులర్పిస్తున్న అమిత్‌షా, షిండే, ఫడ్నవిస్, తదితర నాయకులు

# సత్యసాయిపై ఎనలేని అభిమానం

**పుట్టపర్తి (కలెక్టరేట్), అక్టోబరు10, ప్రభాతవార:** ప్రముఖ పారిశ్రామిక దిగ్గజం, పద్మవిభూషణ్ రతన్ టాటాకు ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తితో ఆత్మీయ అనుబంధం ఉంది. రతన్‌టాటా భగవాన్ సత్యసాయి బాబాకు ప్రియ భక్తుడని చెప్పవచ్చు. ఆయన లక్షల కోట్లకు అధిపతి అయినప్పటికీ భగవాన్ సత్యసాయి ముందు సామాన్యభక్తుడిగా వ్యవహరించేవారు. స్వామి దర్శనం కోసం గంటల తరబడి ప్రశాంతి నిలయంలో తోటి భక్తులతో పాటు అత్యంత సాదాసీదాగా నేలపై కూర్చొని వేచి ఉండడం, మోకాళ్లపై కూర్చొని బాబా పాదాలకు నమస్కరించేవారు. పుట్టపర్తికి వచ్చిన ప్రతిసారి సమయం దొరికినప్పుడల్లా భక్తి పారవశ్యంలో మునిగిపోయేవారు. అంతేకాకుండా బాబా వారి జన్మదినోత్సవాలను కళ్ళారి చూసి తరించడమేకాకుండా అన్న ప్రసాదాల వితరణ కార్యక్రమాన్ని దగ్గరుండి చూసుకునేవారు. పదిరోజులకు ముందే ప్రశాంతి నిలయం చేరుకొని ట్రస్ట్ వారిని సమన్వయం చేసుకొని అన్నప్రసాద వితరణకు అవసరమైన ఏర్పాట్లలో లీనమయ్యే వారు. భక్తులకు ప్రశాంతి నిలయం బయట అన్నదానం చేయడంతో పాటు, సాయిదర్శనానికి రాలేని వృద్ధులు, భక్తుల కుటుంబాలను ఆయనే స్వయంగా అన్నప్రసాదాలను పార్శిల్ చేయించి పంపేవారని భక్తులు పేర్కొంటున్నారు. బాబా తన సేవా సంస్థల్లో అతి కొద్ది మందికి మాత్రమే సేవలు అందించే భాగ్యాన్ని బాబా ప్రసాదించేవారు. అలాంటి వారిలో రతన్‌టాటా ఒకరు. ఆయన 2010వ సంవత్సరంలో భగవాన్ సత్యసాయి బాబా పుట్టిన రోజు పండుగ సందర్భంగా శ్రీసత్యసాయి విద్యావాహినిని రూ.144కోట్లతో ప్రారంభించారు. కోవిడ్ సమయంలో కూడా రూ.1500 కోట్లతో కరోనా వ్యాక్సిన్‌కొరకు వెచ్చించడం, రూ.6 వేల కోట్ల ఆస్తిని భారత దేశ ప్రజలకు అంకితం చేస్తానని ప్రకటించడం ఆయన మహోన్నత వ్యక్తిత్వానికి నిదర్శనం. ప్రపంచంలో ఎన్నో దేశాలు తిరిగినా, పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో దొరికే మానసిక ప్రశాంతత మరెక్కడా తనకు లభించలేదని స్వయంగా రతన్‌టాటా చెప్పేవారని పలువురు భక్తులు పేర్కొంటున్నారు. తన వ్యాపారంలో వచ్చే లాభాలలో 66 శాతం వరకు సామాజిక సేవా కార్యక్రమాలకు వెచ్చించి రతన్‌టాటా లక్షలాదికుటుంబాల్లో వెలుగులు నింపారని, అంతగొప్ప దాన గుణం ఆయనకు అలవడడానికి శ్రీసత్యసాయి బోధనలే ముఖ్యకారణమని భక్తులు చర్చించుకుంటుండడం విశేషం.



పుట్టపర్తి సత్యసాయితో రతన్ టాటా (ఫైల్)



## నాయకత్వంలో ఆయనే నాకు ఆదర్శం

### ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా మృతి ప్రతి ఒక్కరినీ ఎంతగానో బాధించింది. ఈ క్రమంలో ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి సంతాపం తెలిపారు. నైతిక సమస్యలతో నాలో సందిగ్ధత, గందరగోళం ఎదురైనప్పుడల్లా రతన్ టాటా నాకు నైతిక దిక్సూచిగా నిలిచారు. రతన్ వంటి ఆప్తమిత్రుడిని కోల్పోవడం చాలా బాధాకరం. విలువలతో కూడిన నాయకత్వంలో ఆయనే నాకు ఆదర్శం అంటారు నారాయణమూర్తి.

టాటా గ్రూప్‌లో తొలి మహిళా ఇంజనీర్‌గా పనిచేశాను. నేను ఆయన్ను చాలా మిస్ అవుతాను. నా జీవితంలో ఆయనలాంటి వారిని ఇప్పటివరకు కలవలేదు. ఆయన్ను కోల్పోవడం చాలా బాధాకరం అన్నారు రాజ్యసభ ఎంపి సుధామూర్తి.



రతన్ టాటాతో సీఎం చంద్రబాబు (ఫైల్)

## అవినీతికి టాటా ఎలా దూరంగా ఉన్నారంటే?

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** అవినీతి, లంచం అనే పదాలను తన దరికి చేరనివ్వలేదు రతన్ టాటా. ఓ సందర్భంలో ఆయన చెప్పిన మాటలే అందుకు నిదర్శనం. ఆ అంశాల గురించి తన స్నేహితుడితో జరిగిన సంభాషణను టాటా ఓ సందర్భంలో వెల్లడించారు. ఆ మాటలు ఇప్పుడు మరోసారి వైరల్‌గా మారాయి. ఒక వ్యాపార ఒప్పందం కోసం సంబంధిత మంత్రికి రూ.15 కోట్లు చెల్లించాలని స్నేహితుడు ఒకరు రతన్‌టాటాకు సలహా ఇచ్చారు. అందుకు ఆయన తిరస్కరించారు. అవినీతికి ఎలా దూరంగా ఉంటున్నావని అప్పుడు ఆ మిత్రుడు ప్రశ్నించారు. అందుకు స్వీయ నియంత్రణ అవసరం. అది మీరు ఎప్పటికీ అర్థం చేసుకోలేరు అని టాటా ఆయనకు బదులిచ్చారు. ఈ రోజు ఎలాంటి అవినీతికి పాల్పడలేదనే విషయాన్ని గుర్తు చేసుకుని నిద్రకు ఉపక్రమించాలని కోరుకుంటానని ఆ ఇంటర్వ్యూలో ఈ లెజెండ్ వెల్లడించారు. గొప్ప మానవతావాదిగా పేరు తెచ్చుకున్న రతన్ టాటా మరణంపై దేశం మొత్తం ఆవేదన చెందుతోంది.

## 'నానో'కారుతో మధ్యతరగతి కలలు సాకారం




నానో కారు విడుదల సందర్భంగా రతన్ టాటా, అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి మోడీ (ఫైల్)

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** టాటా నానో ఇప్పటితరానికి పెద్దగా పరిచయం లేకపోయినా 20 ఏళ్లక్రితం అదో పెద్ద సంచలన చిన్నకారు. టాటాగ్రూప్‌నుంచి లక్షరూపాయలకే కారు అనగానే అప్పటివరకూ కారుకొనాలన్న ఊహలేనివారికి కూడా కొనుగోలుచేయాలన్న ఆసక్తిపెరిగింది. మధ్యతరగతికోసం లక్షరూపాయలకే కారు తీసుకొస్తామన్న రతన్‌టాటా ఇచ్చినమాటకోసం నష్టాలకుసైతం సిద్ధపడి నానోకారును రోడ్లపైకి తెచ్చారు. మధ్యతరగతి కుటుంబాలు స్కూటర్లపై పిల్లల్ని స్కూళ్లకు తీసుకెళుతున్న దృశ్యాలుచూసి చలించిన రతన్‌టాటా మదిలో నానోకారు మెదిలింది. సాధ్యం కాదని చాలామంది పెదవి విరిచినా అసాధ్యాన్ని సుసాధ్యంచేసిచూపించారు. బెంగాల్‌లో ఏర్పాటు చేయాలని భావిస్తే అప్పట్లో మమతా బెనర్జీ ఉద్యమం చేసారు. దీనితో ఈప్రాజెక్టును గుజరాత్‌కు తరలించారు. తొలుత 2008 ఢిల్లీలోని ఆటో ఎక్స్‌పోలో నానోకారు ఆవిష్కరించి 2009లో మార్కెట్‌లోకి విడుదలచేసారు. నానోకారు మొత్తంగా 2.75 లక్షల యూనిట్లను మాత్రమే విక్రయించింది. చీపెస్ట్‌కారు అని ముద్రపడటం కూడా అమ్మకాలబ్రేక్‌కు ఒక కారణమని రతన్‌టాటా స్వయంగా వెల్లడించారు. 2019లో నానోప్రస్థానం ముగిసింది. తనకు మాత్రం టాటా ఇండికా అంటేప్రాణం అంటూ ఒక సందర్భంలో రతన్‌టాటా చెప్పుకొచ్చారు.

**అవమానించిన కంపెనీనే కొనుగోలుచేసిన టాటా!**


దేశంలో అత్యంత పురాతన పారిశ్రామిక గ్రూప్‌గా ఉన్న టాటాగ్రూప్ కార్లతయారీలోకూడా ప్రవేశించింది. 1998లో ఇండికా పేరుతో తొలి హ్యాచ్‌బ్యాక్‌ను తీసుకొచ్చింది. డీజిల్ ఇంజిన్‌తో వచ్చిన ఈ కారు ఆశించిన ఫలితాలివ్వలేదు. ఏడాదికే కార్లతయారీవ్యాపారం విక్రయించాలన్న నిర్ణయానికి రతన్‌టాటా వచ్చారు. అదే సమయంలో అమెరికాకు చెందిన ఆటోమొబైల్‌కంపెనీ ఫోర్డ్ అందుకు ముందుకువచ్చింది. 1999లో ఇరుకంపెనీలప్రతినిధులు భేటీ అయ్యారు. బాంబే హౌస్‌లో ఈ భేటీ జరిగింది. టాటాగ్రూప్ నుంచి రతన్‌టాటాతోపాటు పలువురుపాల్గొన్నారు. ఫోర్డ్‌కంపెనీ ఛైర్మన్ బిల్‌ఫోర్డ్‌కూడా ఉన్నారు. ఈసమావేశంలో రతన్‌టాటాను అవమానించారు. మీకు ఏమీ తెలియనపుడు కార్ల తయారీని ఎందుకు ప్రారంభించారు అంటూ బిల్‌ఫోర్డ్ రతన్‌టాటాను ఉద్దేసించి అన్నారు. ఆ మాటలకు రతన్ టాటా నొచ్చుకున్నారని ఆసమావేశంలో పాల్గొన్న వ్యక్తులు ఒకసందర్భంలో చెప్పారు. సమావేశం తర్వాత తీవ్ర అవమానభారంతో ఉన్న రతన్‌టాటా కార్ల వ్యాపారం విక్రయం విరమించుకున్నారు. తొమ్మిదేళ్ల తర్వాత మాంద్యం దెబ్బకు ఫోర్డ్ కుదేలయింది. కంపెనీ దివాలాతీసింది. ఆ కంపెనీకి చెందిన జాగ్వార్, ల్యాండ్‌రోవర్‌బ్రాండ్లను టాటా గ్రూపు 2.3 బిలియన్ డాలర్లకు కొనుగోలుచేసింది. అదే బిల్‌ఫోర్డ్ రతన్ టాటాకు ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు. ఇపుడుఅదే కంపెనీ టాటా మోటార్స్‌కు పెద్ద ఎత్తున లాభాలు తెచ్చిపెడుతోంది.

**రతన్‌టాటా ఫైటర్‌జెట్ పైలట్‌కూడా!**

రతన్‌టాటాకు స్పీడ్ కార్లు అంటే ఎంతో ఇష్టం అదే సమయంలో ఆయన విమానాలునడిపే ఒక మంచి పైలట్‌కూడా ఆయన పేరిట అరుదైన రికార్డు ఉంది. 69 ఏళ్లవయసులో ఫైటర్‌జెట్‌ను నడిపిన రికార్డుసాధించారు. అమెరికా ఆయుధ తయారీ సంస్థ ఆయన్ను స్వయంగా ఎఫ్16 విమానం నడిపేందుకు ఆహ్వానించింది. ఆయనకు జెట్‌విమానాలు, హెలికాప్టర్లు నడిపే లైసెన్సుకూడా ఉంది. 2007లో బెంగళూరులో ఏరో ఇండియా షో జరిగింది లకీడ్ మార్టిన్ కూడా తమ ఫైటర్‌జెట్లనుప్రదర్శించింది. ఆసంస్థ నాడు టాటాను ఆఫైటర్ విమానం నడిపేందుకు ఆహ్వానించింది. ఈప్రయాణంలో ఆయన కోపైలట్‌గా వ్యవహరించారు. ఆ మర్నాడే బోయింగ్ సంస్థకు చెందిన ఎఫ్ 18 సూపర్ హార్నెట్ విమానం నడిపారు. సుమారు 69ఏళ్ల తర్వాత విమానయాన సంస్థ ఎయిర్‌ఇండియా తిరిగి రతన్ టాటా హయాంలోకి వచ్చింది.

**టిసిఎస్ నికరలాభాలు రూ.12వేల కోట్లు!**

టాటాగ్రూప్‌సంస్థల గౌరవఛైర్మన్ ఆకస్మికమృతితో పారిశ్రామిక రంగంలో విషాదం అలుముకుంది. అయినా కూడా టాటాగ్రూప్‌లోని ఐటిసేవల సంస్థ టిసిఎస్ క్రమం తప్పకుండా తన ఆర్థిక ఫలితాలనుప్రకటించింది. ఓవైపు వొర్లి క్రిమేటోరియంలో రతన్‌టాటా అంత్యక్రియలు జరుగుతుండగా మరోపక్క టిసిఎస్‌ఫలితాలుప్రకటించింది. జులై సెప్టెంబరు త్రైమాసికంలో కంపెనీ 11,909 కోట్ల నికరలాభం ఆర్జించింది. గత ఏడాది ఇదేకాలంలో 11,342 కోట్లు సాధిస్తే కంపెనీ ఐదుశాతం పెరుగుదలనమోదుచేసింది. అయితే సంతాపసూచకంగా కంపెనీ తన మీడియా సమావేశం రద్దుచేసింది. కంపెనీ ఆదాయం కూడా 8శాతం వృద్ధిచెంది 64,259 కోట్లుగా నమోదయింది. గత ఏడాది ఇదేకాలంలో 60,698 కోట్లుగా ఉంది. ఒక్కోషేరుకు రూ.10 చొప్పున మధ్యంతర డివిడెండ్ చెల్లించేందుకు కంపెనీ బోర్డు నిర్ణయించింది. నవంబరు ఐదున డివిడెండ్ చెల్లిస్తారు. అక్టోబరు 18ని రికార్డుతేదీగా నిర్ణయించింది. టిసిఎస్‌షేర్ 0.56 నష్టంతో బిఎస్ఇలో 4228.40వద్ద ముగిసింది.



## రతన్‌టాటాతో అది ఓ తీపిజ్ఞాపకం

### కేంద్రమంత్రి పీయూష్ గోయెల్

**ముంబై, అక్టోబరు 10:** దిగ్గజ పారిశ్రామికవేత్త టాటా గ్రూప్స్ అధిపతి రతన్ టాటా మరణ వార్తతో భారతీయుల గుండె బరువెక్కింది. రతన్ టాటా మృతిపై స్పందించిన కేంద్రమంత్రి పీయూష్ గోయల్ సంతాపం తెలియజేశారు. ఆ మహనీయుడితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న ఆయన కంటతడి పెట్టారు. 'చాలా యేళ్లక్రితం ఆయన ఓసారి మాఇంటికి వచ్చారు. అల్పాహారం చేస్తున్న సమయంలో కేవలం ఒక సాధారణ దోస, ఇడ్లీ, వడ సాంబార్‌ను మాత్రమే తీసుకున్నారు. ఇంటి నుంచి వెళ్లేపోయేముందు నా భార్య మనసులోని భావాన్ని అర్థం చేసుకున్నారు. మీరు నాతో ఫొటో తీసుకోవాలని అనుకుంటున్నారు..? అని ఆమెను అడిగారు. ఆయనతో కొన్ని నిమిషాలైనా గడపాలని చాలా మంది ఆశిస్తుంటారు. ఆయనతో గడిపిన ప్రతీ క్షణం ఓ మధురైన జ్ఞాపకం' అంటూ ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రతన్ టాటాతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ కన్నీరు పెట్టుకున్నారు.

# 16 యేళ్ల నాటి ఆ ఘటన ఇప్పటికీ మెలిపెడుతుంది!

## తాజ్ హోటల్ ఉగ్రదాడిపై రతన్ టాటా భావోద్వేగం

**ముంబై, అక్టోబరు 10:** ఎవరికైనా ముంబై అనగానే మొదట జ్ఞప్తికి వచ్చేది తాజ్‌మహల్ హోటల్. దేశంలోనే పేరుగాంచిన వ్యాపార దిగ్గజాలు, అంతర్జాతీయ సెటబ్రిటీలు, రాజకీయ నాయకులు, సంపన్నులు ముంబైలో సేదదీరడానికి వచ్చే ప్రదేశం. అడుగడుగునా రాజసం ఉట్టిపడే ఈ హోటల్ విశిష్టత గురించి ప్రపంచానికి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సరిగ్గా 16 యేళ్ల క్రితం పాకిస్థానీ ఉగ్రవాదులు జరిపిన బాంబు పేలుళ్ల కారణంగా తాజ్ హోటల్‌కు తీరని నష్టం వాటిల్లింది. ఆ ఘటన తర్వాత నెల రోజుల్లో తిరిగి తెరుచుకున్న తాజ్ హోటల్.. కొన్ని నెలల్లోనే తిరిగి పుంజుకుంది. ఆనాడు తాము ఎదుర్కొన్న సవాళ్లను.. గతంలో ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో టాటా గ్రూప్ ఛైర్మన్ రతన్ టాటా పంచుకున్నారు. తన జీవితంలో ఎదుర్కొన్న అత్యంత కఠిన సమయాల్లో అదీ ఒకటని రతన్ టాటా గతంలో తెలిపారు. '60 గంటల పాటు తాజ్ మహల్ హోటల్‌ను ఉగ్రవాదులు ముట్టడించారు. ఎంతో మంది అతిథులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఆ సమయంలో నేనెంతో భావోద్వేగానికి లోనయ్యా. నాటి సంఘటనను తలచుకుంటే ఇప్పటికీ మనసుకు ఎంతో కష్టంగా ఉంటుంది. ఆ దాడి మా వ్యాపారంపై తీవ్ర ప్రభావం చూపింది. అదే సమయంలో ఉక్కు మార్కెట్ ప్రపంచవ్యాప్తంగా కుప్పకూలింది. బ్యాంకింగ్ వ్యవస్థ ఆవిరైపోయింది. అయినప్పటికీ.. మళ్లీ హోటల్‌ను పునరుద్ధరించేందుకు మా సంస్థ సిద్ధమైంది' అని ఆయన తెలిపారు.

ఉగ్ర దాడి జరిగిన నెలరోజుల తర్వాత హోటల్‌ను తరిగి తెరిచారు. దాడి ప్రభావంతో హోటల్‌కు పూర్వవైభవం రావడానికి చాలా సమయమే పట్టింది. తాజ్‌ను బాగు చేసేందుకు రతన్ టాటా ఒక బిలియన్ డాలర్లకు (ప్రస్తుతం డాలర్‌తో రూపాయి విలువ ప్రకారం.. 8 వేల కోట్లకు) పైగా వ్యయం చేశారు. 21 నెలలపాటు పునరుద్ధరణ పనులు కొనసాగాయని ఆయన వెల్లడించారు. 'వాస్తవానికి ఆ ఘటన తర్వాత నాకు బాధ్యత రెట్టింపు అయ్యింది. ఒకవైపు టాటా గ్రూపు బాధ్యతలను చూడడంతోపాటు మరోవైపు.. టాటా సన్స్ భద్రతకు ఎలాంటి హాని కలగకుండా చూడడం. అది నాకు ఎంతో కష్టకాలం' అని తెలిపారు.


కాగా..1903లో జంషెడ్‌జీ టాటా ముంబయిలో ప్రతిష్ఠాత్మకంగా తాజ్ హోటల్‌ను స్థాపించారు. రెండు ప్రపంచ యుద్ధ సమయంలో తాత్కాలికంగా ఆస్పత్రిగా సేవలందించింది.



చిన్నతనంలో సైకిల్ తొక్కుతున్న టాటా (ఫైల్)

ఉగ్రదాడిలో తాజ్ హోటల్‌లో మరణించిన సబ్బంది, అతిథులకు గౌరవిస్తూ.. స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయడం రతన్ టాటా ఔన్నత్యానికి నిదర్శనం.

## మొబైల్‌కూడా వాడని రతన్‌టాటా సోదరుడు



**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** అంతర్జాతీయంగా బహుళ జాతి సంస్థలను నెలకొల్పి లక్షలాది మందికి ఉపాధి కల్పించిన రతన్ టాటా మరణం పారిశ్రామిక రంగానికి తీరనిలోటు అని పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు కూడా ప్రకటించారు. ఆనంద్ మహీంద్ర, రిలయన్స్ ముకేష్ అంబాని, కుమార మంగళం బిర్లా, గౌతమ్ ఆదాని, అనిల్ అగర్వాల్ వంటిప్రముఖులు రతన్‌టాటా మృతిపట్లప్రగాఢ సంతాపం ప్రకటించారు. రెండుదశాబ్దాలకుపైగా టాటాగ్రూప్‌నకు ఛైర్మన్‌గా ఉన్న రతన్‌టాటా వృద్ధాప్య సమస్యలతోనే తుదిశ్వాస విడిచారు. రతన్‌టాటా సోదరుడు జిమ్మీనావల్ టాటాకు డబ్బుపైకానీ, విలాసాలపైకానీ పెద్దగా ఆసక్తిలేదు. టాటాగ్రూప్‌లో జిమ్మికి కూడా వాటా ఉంది. అయితే కుటుంబ వ్యాపారంపై జిమ్మీక అసలు ఆసక్తిలేదు. సోదరుడు రతన్‌టాటాలాగే అరుదైన వ్యక్తిత్వం ఉన్నవ్యక్తి. ముంబయిలోని ఒక డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్‌లోనిరాడంబరంగా ఉన్నారు. ఆయన మొబైల్‌ఫోన్‌కూడా వినియోగించరు. పుస్తకాలు, వార్తాపత్రికలద్వారానే సమాచారం తెలుసు కుంటుంటారు. గత ఏడాదిజిమ్మీ పుట్టినరోజున రతన్‌టాటా తన తమ్ముడితో కలిసి దిగిన ఫోటోను సోషల్‌మీడియాలోషేర్‌చేయడంతో జిమ్మీగురించి బయటిప్రపంచానికి తెలిసింది. ఎంతో ఇష్టమైన తన సోదరుడు రతన్ మరణవార్త తెలుసున్న జిమ్మీ వీల్‌ఛైర్‌లోనే వచ్చి నివాళి అర్పించారు.

11-9-TERA PAGE 8:11-9-TERA PAGE 8.qxd 10/10/2024 6:39 PM Page 1




# మంచు విష్ణుకి అనుకూలంగా ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులు



మంచు విష్ణుకి వ్యతిరేకంగా యూట్యూబ్ ఛానెళ్లలో ఉన్న విడియోలు, కంటెంట్‌ను తొలగించాలని ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులు జారీచేసింది. వ్యక్తి ప్రతిష్ఠ దిగజార్చేలా ఉన్న కంటెంట్‌ను వెంటనే తొలగించాలని కోర్టు తీర్పునిచ్చింది. ఆయన స్వరం, ఆయన పేరు, ఆయన తీసిన సినిమాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా దుర్వినియోగం చేయొద్దని హెచ్చరించారు. ఈ మేరకు పది యూట్యూబ్ లింక్‌లకు హైకోర్టు స్వీట్ వార్నింగ్ ఇచ్చింది. ఈ తీర్పు సోషల్ మీడియాలో నటులు, వారి కుటుంబాలపై అవమానకరమైన సమాచారాన్ని అరికట్టేందుకు విష్ణు మంచు చేపట్టిన విస్తృత ప్రయత్నాలను బలపరుస్తోంది. మూవీ ఆర్టిస్ట్ అసోయేషన్ అధ్యక్షుడిగా, విష్ణు మంచు అనైతిక యూట్యూబ్ ఛానళ్లపై అవమానకమైన సమాచారాన్ని పోస్ట్ చేసే వారిపై చర్యలు తీసుకోవడంలో ముందడుగు వేశారు. ఇప్పటి వరకు ఆయన చర్యల ద్వారా 75 అవమాన కరమైన యూట్యూబ్ లింకులు తొలగించబడ్డాయి. ఇది సెలబ్రిటీలకు ఒక సురక్షితమైన వాతావరణం కల్పించడం కోసం ముందడుగు పడినట్లు అయింది. అవమానకరమైన విషయాలు, ఏ పద్ధతిలోనైనా ప్రచురణ లేదా ప్రచారం చేయకుండా కోర్టు తీర్పునిచ్చింది. విష్ణు మంచు పేరు, స్వరం, చిత్రము, లేదా ఏ ఇతర ప్రత్యేక లక్షణాలను వాణిజ్య లేదా వ్యక్తిగత ప్రయోజనం కోసం అనధికారికంగా వినియోగించ కూడదని తెలిపింది. విష్ణు మంచు వ్యకిత్వ/ప్రచారం హక్కులను అపహరించడం, దుర్వినియోగం చేయడం వంటివి చేయకూడదని కోర్టు ఉత్వర్వులు ఇచ్చింది. అవమానకరమైన విషయాలు, ఏ పద్ధతిలోనైనా ప్రచురణ లేదా ప్రచారం చేయకుండా కోర్టు తీర్పునిచ్చింది. విష్ణు మంచు పేరు, స్వరం, చిత్రము, ఏ ఇతర ప్రత్యేక లక్షణాలను వాణిజ్య, వ్యక్తిగత ప్రయోజనం కోసం అనధికారికంగా వినియోగించకూడదని తెలిపింది. విష్ణు మంచు వ్యక్తిత్వ/ ప్రచారం హక్కులను అపహరించడం, దుర్వినియోగం చేయడం వంటివి చేయకూడదని కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. అవమానకరమైన సమాచారాన్ని కలిగిన లింకులని నిలిపివేయాలని ఐటి, టెక్నాలజీ మంత్రిత్వ శాఖలను కోర్టు ఆదేశించింది. నిందితులు 48 గంటలలోపు అన్ని ఉల్లంఘనల విషయాలను తొలగించవలసి ఉంటుంది. లేకపోతే యూట్యూబ్ ఈ విషయాలను నిరోధించి, నిలిపివేయవలసి ఉంటుందని కోర్టు తెలిపింది. కోర్టు ఇచ్చిన ఈ ఆదేశం ప్రముఖ వ్యక్తుల డిజిటల్ హక్కులను రక్షించడంలో ఒక కీలక ముందడుగు అని ప్రఖ్యాత న్యాయవాది ప్రవీణ్ ఆనంద్ అభివర్ణించారు. ఈ ముఖ్యమైన ఆదేశంతో, కళాకారుల గౌరవాన్ని రక్షించాలనే విష్ణు మంచు సంకల్పానికి మరింత బలం చేకూరినట్లు అయింది.

# 'ఆదిపర్వం' ఫస్ట్ లుక్ రిలీజ్

టాలెంటెడ్ యాక్ట్రెస్ మంచు లక్ష్మి బర్త్ డే సందర్భంగా ఆదిపర్వం సినిమా నుంచి ఆమె క్యారెక్టర్ ఫస్ట్ లుక్ రిలీజ్, ఈ నెల 31 గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తున్న మూవీ. రావుల వెంకటేశ్వర్ రావు సమర్పణలో అన్విక్సా ఆర్ట్స్ పతాకంపై ఏఐ ఎంటర్ టైన్‌మెంట్స్ కలయికలో నిర్మించిన చిత్రం ఆదిపర్వం. ఈ సినిమాలో మంచు లక్ష్మి ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. మరో కీలక పాత్రను ఆదిత్యం ఓం పోషిస్తున్నారు. ఎర్రగుడి నేపథ్యంలో అమ్మఆరి చుట్టూ అల్లుకున్న పీరియాడిక్ ప్రేమకథతో గ్రాఫిక్స్ ప్రధానంగా ఆదిపర్వం చిత్రాన్ని రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ మేగోటి. ఆదిపర్వం సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఈ నెల 31న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. టాలెంటెడ్ యాక్ట్రెస్ మంచు లక్ష్మి పుట్టిన రోజు సందర్భంగా ఆదిపర్వం చిత్రంలో ఆమె క్యారెక్టర్ ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. ఆమె క్యారెక్టర్ ఫస్ట్ లుక్ ఆసక్తి కరంగా ఉండి ఆకట్టుకుంటోంది. ఇప్పటి దాకా మంచు లక్ష్మి చేయని, ఓ సరికొత్త పాత్రలో ఆమె ప్రేక్షకులను అలరించబోతున్నారు. దర్శకుడు సంజీవ్ మేగోటి మాట్లాడుతూ, ముందుగా మంచు లక్ష్మికి పుట్టిన రోజు శుభాకాంక్షలు. అన్విక్సా ఆర్ట్స్, ఎఐ ఎంటర్‌టైన్‌మెంట్స్ సహకారంతో నేను అనుకున్న స్థాయిలో ఒక గొప్ప చిత్రంగా ఆదిపర్వంను మలిచానన్న సంతృప్తి మిగులుతోంది. మంచులక్ష్మి, ఆదిత్యం ఓం, శి కంఠమనినేని, ఎస్తేర్ పాత్రలకు జనం నీరాజనం పలుకుతారు. వాల్ల పర్‌ఫార్మెన్స్ మెయొరబుల్‌గా ఉంటాయి. 1974-90 మధ్య కాలంలో జరిగిన యధార్ధ ఘటనల సమాహారంగా ఈ సినిమాను రూపొందించాను. అమ్మోరు. అరుంధతి చిత్రాల తరహాలో దుష్టశక్తికి, దైవ శక్తికిమధ్య జరిగే యుద్ధమే ఈ సినిమా. ఇలాంటి మూవీ ఈ మధ్య కాలంలో రాలేదు. మా మూవీలో గ్రాఫిక్స్ హైలైట్ అవుతాయి. ఈ నెల 31న థియేటర్స్‌లో మా ఆదిపర్వం సినిమాను చూడండి అన్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఘంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, మంచు లక్ష్మికి బర్త్ డే విశేష్ చెబుతున్నాం. రెట్రో ఫీల్‌తో గుడ్ లవ్ స్టోరీగా ఆదిపర్వం మొదలై కంప్లీట్ యాక్షన్ థ్రిల్లర్‌గా మిమ్మల్ని చూపు తిప్పుకోకుండా ఆకట్టుకుంటుంది. ఆదిపర్వం సినిమాకు మీ సపోర్ట్ ఇస్తారని ఆశిస్తున్నాం అన్నారు.



## కాదంబరి హోమియోపతి క్లినిక్ షురూ

హైదరాబాద్, దిల్‌సుఖ్ నగర్, గడ్డి అన్నారం, అస్మాంగడ్ ప్రాంతంలోని వి.కె.ధాగే నగర్ మెయిన్ రోడ్‌లో కాదంబరి హోమియోపతి క్లినిక్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి రాజకీయ నాయకులు, సినీ, టివి నటులు, స్థానిక ప్రముఖులు, వైద్యులు, క్లినిక్ సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయిశ్రీ మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలన్న లక్ష్యంతో కాదంబరి హోమియోపతి క్లినిక్‌ను ప్రారంభించామని తెలిపారు. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని అమ్మలాంటి



వైద్యంహోమియోపతి అని తెలిపారు. నేటి తరానికి మేటి వైద్యం హోమియోపతి అని, తాను వైద్య ప్రముఖుల దగ్గర నేర్చుకున్న విద్యని అస్మాంగడ్ ప్రాంత వాసులకు అందుబాటులోకి తీసుకురావడం ఆనందంగా ఉందన్నారు. గడ్డి అన్నారం ప్రాంత కాలనీల నాయకులు వచ్చి విశేష్ అందించడం సంతోషంగా ఉందన్నారు. కాదంబరి హోమియోపతి క్లినిక్ ప్రారంభ వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ ఎన్ రాంచందర్ రావు, కార్పొరేటర్ కొత్త కాపు అరుణ, నాయకులు జిట్టా సురేందర్ రెడ్డి, మాదిగల విజయ భాస్కర్ రెడ్డి, నవీన్ పాటియాల, విహెచ్‌పి రుద్రరాజు రమేష్, సుభాష్ మూలా, గోవింద్ రాజు, తదితరులు పాల్గొన్నారు.



## 'ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్' ఫస్ట్ లుక్, టైటిల్ లాంచ్

డియర్ మేఘ, భాగ్ సాలే వంటి డిఫరెంట్ మూవీస్‌తో ప్రేక్షకుల్ని ఆకట్టుకున్న నిర్మాణ సంస్థ వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ అర్జున్ దాస్యన్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సంస్థ ప్రస్తుతం తమ ప్రొడక్షన్ న.4గా ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ చిత్రంలో రాహుల్ విజయ్, నేహా పాండే హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్ సినిమా ఫస్ట్ లుక్, టైటిల్‌ను వర్సటైల్ యాక్టర్ రానా దగ్గుబాటి లాంచ్‌చేశారు. టైటిల్ ఇంట్రెస్టింగ్‌గా ఉండి ఆకట్టుకుందన్న రానా, మూవీ టీమ్‌కు బెస్ట్ విశేష్ అందించారు. ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్ సినిమాను హిలేరియస్ ఫన్ రైడ్‌గా నూతన దర్శకుడు అశోక్ రెడ్డి కడదూరి రూపొందిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు. నటీనటులు: రాహుల్ విజయ్, నేహా పాండే, అజయ్ ఘోష్, మురళీధర్ గౌడ్, గెటప్ శ్రీను, రచ్చరవి, రవివర్మ, గంగవ్వ, జయశ్రీ తదితరులు.

## 'రామ్ భజరంగ్' ఫస్ట్ లుక్ విడుదల!



సన్ రైజ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మాత స్వాతిసుధీర్ నిర్మిస్తున్న సినిమా రామ్ భజరంగ్, రాజ్ తరుణ్, సందీప్ మాధవ్ హీరోలుగా నటిస్తున్న రామ్ భజరంగ్ సినిమాకు సి.హెచ్. సుధీర్ రాజు దర్శకత్వం వహిస్తున్నారు. మణిశర్మ సంగీతం అందిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ దాదాపు పూర్తి అయ్యింది. దసరా సందర్భంగా రామ్ భజరంగ్ ఫస్ట్ లుక్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఫస్ట్ లుక్ పోస్టర్ చాలా ఆసక్తికరంగా మాసీగా ఉందని, ఇద్దరు హీరోలు రాజ్ తరుణ్, సందీప్ మాధవ్ చాలా డిఫరెంట్ లుక్స్, గెటప్స్‌లో ఉన్నారని పాజిటివ్ కామెంట్స్ వస్తున్నాయి. గదర్ 2 హీరోయిన్ సిమ్రత్ కౌర్, బిచ్చగాడు ఫేమ్ సట్న టీటస్, ఛాయా దేవి, మనసా రాధాకృష్ణన్ హీరోయిన్స్‌గా నటిస్తున్న ఈ సినిమాలో రాజా రవీంద్ర, రవి శంకర్, షఫీ, శివరామారాజు వెంకట్, సత్యం రాజేష్, ధనరాజ్, రచ్చ రవి, ఐశ్వర్య ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. మణిశర్మ సంగీతం అందిస్తోన్న ఈ సినిమాకు అజయ్ విన్సెంట్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. రాజ్ తరుణ్, సందీప్ మాధవ్ చాలా డిఫరెంట్ లుక్స్‌లో ఈ మూవీలో కనిపించబోతున్నారు. 1980 బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ సినిమాలో యాక్షన్‌తో పాటు ఫ్యామిలీ ఎలిమెంట్స్ ఉండబోతున్నాయి. 2025లో ఐదుభాషల్లో ఈ సినిమాను విడుదల చేయడానికి చిత్రయూనిట్ ప్లాన్ చేస్తోంది.




# 'జిగ్రా' ప్రీ రిలీజ్ ఈవెంట్

ఆలియా భట్ వేదాంగ్ రైనా ప్రధాన పాత్రల్లో నటించిన జిగ్రా చిత్రం అక్టోబర్ 11న రిలీజ్ కాబోతోంది. జిగ్రా చిత్రాన్ని తెలుగులో ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా రానా విడుదల చేస్తున్నారు. పాన్ ఇండియా డైరెక్టర్ ఎస్.ఎస్.రాజమౌళి, గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌లు విడుదల చేసిన జిగ్రా తెలుగు ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంది. ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్, రానా దగ్గుబాటి, సమంతలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. త్రివిక్రమ్, సమంత చేతుల మీదుగా బిగ్ టిక్కెట్ లాంచ్ చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఆలియా భట్ మాట్లాడుతూ, నేను మెసెజ్ చేసిన వెంటనే వచ్చిన త్రివిక్రమ్‌కి థాంక్స్. మీరు మాట్లాడిన ప్రతీ మాట గుండెల్ని తాకింది. ఆన్ స్క్రీన్, ఆఫ్ స్క్రీన్‌లో సమంత రియల్ హీరో. సమంత తన నటనతో సినిమా పరిశ్రమలో నిలబడ్డారు. సమంతకు, నాకు సరిపోయే కథను త్రివిక్రమ్ రాస్తే బాగుంటుందనిపిస్తోంది. ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత ఈ చిత్రంతో వస్తున్నాను. ఆర్‌ఆర్‌ఆర్ సినిమా తర్వాత తెలుగు ప్రేక్షకులతో కనెక్షన్ ఏర్పడింది. నాటు నాటు పాను నా కూతురు రాహా ఎప్పుడూ వింటూనే ఉంటుంది. మంచి చిత్రాన్ని ప్రేమించడం, ఆదరించడంలో తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ముందుంటారు. అందుకే నా గంగుభాయ్, బ్రహ్మాస్త్ర సినిమాను తెలుగులో రిలీజ్ చేశాం. జిగ్రా కోసం వాసన్ బాలాతో పనిచేయడం ఆనందంగా ఉంది అన్నారు. త్రివిక్రమ్ మాట్లాడుతూ, నాకు ఇష్టమైన ఇద్దరు హీరోయిన్లుగా ఆలియా, సమంత ఇక్కడే ఉన్నారు. రజనీకాంత్‌కి అన్ని భాసల్లో ప్యాన్స్ ఉన్నారు. ఆ తర్వాత సమంతకే ఉన్నారనిపిస్తుంది. జిగ్రా ట్రైలర్ చూస్తే, థియేటర్‌కు వచ్చి సినిమా చూడు అని పిలిచినట్లుగా అనిపించింది. జిగ్రా కోసం ఆలియా ఎంత కష్టపడ్డారో ట్రైలర్ చూస్తే అర్థం అవుతోంది. ఈ మూవీ కోసం ఫిజికల్‌గానూ కష్టపడ్డారు. కొన్ని సార్లు ట్రైలర్ చూస్తేనే సినిమా సూపర్ హిట్ అని చెప్పొచ్చు. వాసన్ బాలా సినిమా అంటే నా పెద్ద కొడుక్కి చాలా ఇష్టం. ఫలితం గురించి ఆలోచించకుండా సినిమాను తీసే ధైర్యం వాసన్‌కి ఉంది. రాహుల్‌తో గుంటూరు కారం సినిమాను చేశారు. ప్రయత్నపూర్వకంగా ఏదైనా చేసే సక్సెస్ కాదనిపిస్తుంది. ఏదైనా సరే సహజంగా జరిగిపోవాలనేది నమ్ముతాను. నది ప్రవాహంలా ఉండాలనిస్తుంది. అందులో కొన్ని సార్లు గెలవొచ్చు. ఓడిపోవచ్చు. సమంత సెట్‌లో ఓ డైనమేట్‌లా ఉంటుంది. ఈ ఈవెంట్‌లో ఆలియాని చూస్తే కూడా డైనమేట్‌లా అనిపించింది అన్నారు. సమంత మాట్లాడుతూ, ఆలియా నటన అంటే చాలా ఇష్టం హీరోయిన్లుగా మాపై కొంత బాధ్యత ఉంటుది. అమ్మాయిలు వారి జీవితాలకు వాళ్లే హీరోలు అని చెప్పేందుకు అప్పుడప్పుడు ఇలాంటి కథలు చెప్పాల్సి వస్తుంది. ఆలియా ఒకవైపు నటిస్తూనే మరోవైపు సినిమాలు నిర్మిస్తూ ఉన్నారు. రాహుల్‌తో 15యేళ్ల బంధం. త్రివిక్రమ్‌తో మూడు చిత్రాలు చేశాను. సురేశ్ ప్రొడక్షన్స్ నుంచి నాకు మంచి చిత్రాలు వచ్చాయి. వీళ్లంతా నా జిగ్రాలు. ఈ చిత్రం పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. వాసన్ బాలా అద్భుతంగా తీశారు. వేదాంగ్‌కు మంచి సక్సెస్ రావాలి. రాహుల్ ప్రతీ ప్రయాణంలో నేను ఉన్నాను. రానా గత నెలలోనే ఓ ఫీమేల్ ఓరియెంటెడ్ చిత్రాన్ని ఇచ్చారు. ఇప్పుడు జిగ్రాలు ఇస్తున్నారు. ప్రతీ అమ్మాయికి రానా లాంటి బ్రదర్ ఉండాలి. తెలుగు ప్రేక్షకులు ఎంతగా ప్రేమిస్తారు అనేది జిగ్రాతో ఆలియాకు మరింత తెలుస్తుంది. తెలుగు ప్రేక్షకులు ప్రేమ వల్లే నేను ఈ రోజు ఇలా ఈ స్థాయిలో ఉన్నాను అన్నారు. రానా మాట్లాడుతూ, బాహుబలి కోసం ధర్మప్రొడక్షన్ ముందడుగు వేసింది. ఆలియా సేన జిగ్రాతో మరింత ఎక్కువ అవ్వాలని కోరుకుంటున్నాను. సమంతతో ఓ బేబీ చేశాం. వాసన్ బాలాకు ఆల్ ది బెస్ట్. అక్టోబర్ 11న ఈ చిత్రం రాబోతోంది. అందరూ చూడండి అన్నారు.



# 'లగ్గం' ట్రైలర్ లాంచ్

సినిమా ప్రమోషన్స్ కొత్తగా చేయాలి, బజ్ క్రియేట్ చేయాలి, ప్రేక్షకుల్లోకి సినిమా తీసుకెళ్లాలి అనే ఉద్దేశంతో డిఫరెంట్ ఐడియాలతో ముందుకొస్తున్నారు. లగ్గం టీమ్. రెగ్యులర్గా సినిమా ఇండస్ట్రీలో ఉన్న టాప్ హీరోస్, లేక టాప్ ప్రొడ్యూసర్‌లతో టీజర్, ట్రైలర్స్ లాంచ్ చేపించడం అనేది మనం చూస్తున్నదే. కానీ వీటన్నింటినీ దాటి ఇప్పటి వరకు ఎవ్వరు చేయని విధంగా తమ సినిమా ప్రమోషన్స్ మొదలుపెట్టింది లగ్గం సినిమా టీమ్. సినిమా మొదలుకొని పాటలు, పోస్టర్స్, టీజర్ అంటూ వరుసగా రోజు ప్రేక్షకులను పలకరిస్తూ రీల్ పెట్టు-చీరపట్టు అనే డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ప్రమోషన్స్ మొదలుపెట దూసుకుపోతుంది. ఒకవైపు లగ్గం ట్రావెలర్ ఊరూరా తిరుగుతూ లగ్గం గిఫ్ట్స్ అందిస్తూ అందరికీ చేరువ అవుతుంది. అదే తరహాలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కోసం మరోకొత్త ఐడియాతో ముందుకు వచ్చింది టీమ్. లగ్గం సినిమా ట్రైలర్‌ని ఒరిజినల్‌గా లగ్గం చేసుకుంటున్న నూతన వధూవరులతో లాంచ్ చేపించింది. ఇంజాపూర్ ఎస్‌పిఆర్ శ్రీరస్తు కన్వెన్షన్‌లో జరిగిన ఒక వివాహ వేడుకలో లగ్గం సినిమా టీమ్ అంతా పాల్గొని వధూవరులు మండపంలోనే గోవర్ధన్ అనూషల చేత లగ్గం సినిమా ట్రైలర్‌ని లాంచ్ చేసింది చిత్ర యూనిట్. లగ్గం టీమ్ ఇచ్చిన సర్‌ప్రైజ్‌కి ఆ లాగ్గానికి వచ్చిన ప్రతీ ఒక్కరు ఆశ్చర్య పోవడమే కాక వెరైటీ సినిమా ప్రమోషన్ చూసి అభినందించారు. ఇది లైఫ్ లాంగ్ మాకు గుర్తుండి పోయే లగ్గం అని వధూవరులు భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో సినిమా దర్శకుడు రమేష్ చెప్పాల చిత్ర నిర్మాత సుభిషి ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత వేణుగోపాల్ రెడ్డి, చిత్ర యూనిట్ పాల్గొన్నారు. నటీనటులు్ సాయి రోనక్, ప్రజ్ఞ నగ్ర, రాజేంద్రప్రసాద్, రోహిణి, సప్తగిరి, ఎల్బి, శ్రీరామ్, కృష్ణుడు, రఘుబాబు, రచ్చరవి, కనకవ్వ,వడ్లమని శ్రీనివాస్, కావేరి, చమ్మక్ చంద్ర, చిత్రం శ్రీను, సంధ్య గంధం, టి.సుగుణ, లక్ష్మణ్ మీసాల, ప్రభావతి, కంచరపాలెం రాజు, ప్రభాస్ శ్రీను, వివా రెడ్డి, సత్య ఏలేశ్వరం, అంజిబాబు, రాదండి సదానందం, కిరీటి, రవివర్మ, తదితరులు ప్రముఖపాత్ర పోషించారు.



# క్రీడామైదానానికి సొంతంగా రూ.60 లక్షలు ఇచ్చిన పవన్


క్రీడామైదానానికి రిజిస్ట్రేషన్ పత్రాలను నిర్వాహకులకు అందిస్తున్న పవన్ కల్యాణ్

**విజయవాడ అక్టోబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** అన్నమయ్య జిల్లాలోని మైసూరవారిపల్లి పాఠశాలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన సొంత నిధులతో క్రీడా మైదానాన్ని అందు బాటులోకి తీసుకొచ్చారు. ఇటీవల మైసూరవారిపల్లి గ్రామసభకు వెళ్లినప్పుడు అక్కడి పాఠశాలకు ఆటస్థనం లేదన్న విషయాన్ని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకొచ్చారం. దసరాలోపు ఏర్పాటుచేస్తానని ఇచ్చిన మాట మేరకు తన సొంత ట్రస్టు నుంచి రూ. 60 లక్షలతో ఎకరం స్థలాన్ని కొనుగోలు చేసి గ్రామ పంచాయతీ పేరిట రిజిస్ట్రేషన్ చేయించారు. ఇందుకు సంబంధించిన పత్రాలను బుధవారం రాత్రి మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాన్ మాట్లాడుతూ రాజీకీయాల్లోకి రావడానికి ముందే ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశంలో పవన్ కల్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్సు పేరిట ట్రస్టు మొదలుపెట్టాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీదర్ అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రాజంపేట సబ్ కలెక్టర్ నిదియా దేవి, మైసూరవారిపల్లి సర్పంచి కారుమంచి సంయుక్త తదితరులు పాల్గొన్నారు.

# కోనలో విజయలక్ష్మీ దేవిగా అమ్మవారు

**పెంచలకోన (నెల్లూరు),అక్టోబరు10ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి పట్టమహిషి శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారికి నిర్వ హిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా ఎనిమదవ రోజైన గురువారం దుర్గాష్టమి సందర్భంగా ఆదిలక్ష్మీ అమ్మవారికి విజయలక్ష్మీ దేవి అలంకారం నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం అమ్మవారి మూలమూర్తికి వస్త్ర సమర్పణ,పుష్పాలంకరణ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు అమ్మవారికి పాలు,పెరుగు, తేనే.నెయ్యి,పంచదాలతో పాటు, పలు రకాలైన పండ్ల రసాలు,సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజనం(అభిషేకం), నిర్వహించారు. తదుపరి అమ్మవారికి విజయ లక్ష్మీదేవి అలంకారం నిర్వహించారు. సాయం త్రం అమ్మవారి మూలమూర్తికి పూలాంగి సేవ నిర్వహించారు. సాయంత్రం సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.

# నవరాత్రుల పూజలతో సందడిగా అమ్మవారి ఆలయాలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 10 ప్రభాతవార్త** 'దుర్గాష్టమి. శనివారం. సాధారణంగానే దుర్గాష్టమి రోజు ఆలయాలకు భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. గురువారం దుర్గాష్టమి రావటంతో శ్రీకాళహస్తీశ్వ రాలయంతో పాటు అనుబంధ ఆలయాలు శక్తి ఆలయాలు కిట కిట లాడాయి. ముఖ్యంగా మహిళా భక్తులు విశేషంగా హాజరై అమ్మవార్లకు మొక్కులు తీర్చుకొనుటకు ఆలయాలు కిట కిట లాడాయి. అమ్మవారికి నిర్వహించే అభిషేకాల్లో మహిళ భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా దేవస్థానం కనకాచలంపై వెలసిన దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. కనకాచలంను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సూచనలతో ఆలయ ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ తన సిబ్బందిని పరుగులు తీయించారు.ఈ ఏడాది భక్తుల సౌకర్యార్థం చక్కగా షెడ్డులను ఏర్పాటు చేసారు. అంతేకాక కొండపై వెలసిన దేవేరి దుర్గమ్మను దర్శించుకోలేని వారి కోసం కొండ దిగువ భాగాన కృష్ణారెడ్డి మండపంలో అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. మహిళా భక్తులకు మొక్కులు తీర్చుకొనుటకు ప్రత్యేక ఏర్పాట్ల నిర్వహించారు. ఎప్పటి కప్పుడు శుభ్రం చేయటానికి సదు పాయాలు కల్పించారు. ఇక్కడ మహిళా భక్తుల సౌకర్యార్థం దేవస్థానం దశలవారి అభివృద్ధిని చేపట్టారు. ఒక నాడు కేవలం చిన్న గుడికి పరిమితమైన కనకాచలం నేడు దర్శనీయ స్థానాల్లో ఒకటిగా విరాలజిల్లుతుంది. ధార్మిక క్షేత్రంగా ప్రసిద్ది చెందిన శ్రీకాళహస్తిలో దేవస్థానం తో పాటు అనుబంధ దేవాలయాలు చాలా ఉన్నాయి అన్ని చోట్ల దసరా పూజలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. దేవస్థా నంకు అనుబంధంగా ముత్యాలమ్మ, ఏడుగంగ మ్మలు నిలుచుస్థలం, కొత్తపేటలోని శీతలాంబ ఆలయం, శీతలాంబ ఆలయం ఏర్పాట్లు నిర్వహించారు.

# పుంగనూరు మార్పునకు జనసేన శ్రీకారం

## వేణుగోపాల్‌రెడ్డిని కలిసిన టిడ్కో చైర్మెన్ అజయ్, జనసేన అధ్యక్షుడు పసుపులేటి



**పుంగనూరు అక్టోబరు 10 ప్రభాతవార్త** రాష్ట్రంలోనే కీలక నియోజక వర్గమైన పుంగనూరులో రాజకీయ సామాజిక రంగాలలో మార్పులు తీసుకు వచ్చేందుకు జనసేన అధినాయకుడు ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాన్ అభీష్టం మేరకు కార్యాచరణ రంగం సిద్దం అవుతున్నట్లు తెలుస్తోంది. ఇందుకు నిదర్శనంగా రాష్ట్ర టిడ్కో చైర్మెన్ వేములపాటి అజయ్‌కుమార్, ఉమ్మడి చిత్తూరు జిల్లాల జనసేన పార్టీ అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్ గురువారం స్థానిక సంఘసంస్కర్త ఎన్.వేణుగోపాల్‌రెడ్డిని పుంగన వారు చదళ్లలోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. సంఘసంస్కర్తగా పేదల పక్షాననిలబడి వారి విద్యా వైద్య ఆరోగ్య ఆర్థిక సామాజిక అవసరాల కోసం ఒకటిన్నర దశాబ్దాంగా కృషి చేస్తున్న వేణుగోపాల్‌రెడ్డితో దాదాపు వారు మూడు గంటలకు పైగా పలు విషయాలపై చర్చించారు. ఈసందర్భంగా గ్రామంలో వేణుగోపాల్‌రెడ్డి పునర్‌నిర్మించిన శ్రీసప్తమాతృక సమేత శ్రీ చౌడేశ్వరీదేవి ఆల యాన్ని సందర్శించారు. నవరాత్రి ఉత్సవాలలో ఉదయం జరిగిన శ్రీరాజరాజేశ్వరి మాత సేవలో పాల్గొన్నారు. వేదపండితులు వారిరువురిని ఆశీర్వదించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో అజయ్‌కుమార్ మాట్లాడుతూ సమాజానికి రాజకీయానికి ప్రజలకు రాష్ట్రానికి ఇప్పుడు వేణుగోపాల్‌రెడ్డి లాంటి సేవకుల అవ సరం ఎంతైనా ఉందన్నారు. అమ్మవారి దయవల్ల పుంగనూరు ప్రజలు త్వరలో సంతోషకరమైన వార్త వింటారని ఆయన చెప్పారు. పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ ఇప్పుడు రాజకీయాలకు వారి అవసరం ఉందని జాయ్ ఆప్ గివింగ్ తెలిసిన వారికి సముచిత స్థానం కల్పించాలని తమ అధినాయకుడి అభీష్టమన్నారు. ప్రజల కోసం ప్రజల నేతగా ఎదిగే వారే నేటి రాజకీయాలకు అవసరమని ప్రజాధనం కొల్లగొట్టే వారి కాలయం పోయిందని ఆ రాజకీయాలు మట్టిలో కలిసిపోయాయన్నారు. ఇప్పుడు జనసేనకు వేణుగోపాల్‌రెడ్డి లాంటి మాణిక్యం అవసరం ఉందన్నారు. ఈసందర్భంగా వారి రువురిని జిల్లాజనసేన కార్యదర్శి పగడాల రమణలను ఎన్వీఆర్‌ట్రస్టు ఆధ్వర్యంలో వేణుగోపాల్‌రెడ్డి, కార్యదర్శి శివకుమార్‌రెడ్డిలు సన్మానించారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో విచారణ త్వరితగతిన పూర్తిచేయాలి : కలెక్టర్ విజయకృష్ణన్

**అనకాపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త** ఎస్ సి ఎస్ టి అట్రాసిటీ కేసులలో విచారణ త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ విజయక్రిష్ణణ్ తెలిపారు. గురువారం కలెక్టరు కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మోనటరింగు కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ సి, ఎస్ టి అట్రాసిటీ కేసులలో విచారణ త్వరితగతిన పూర్తి చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పెండింగు కేసులపై సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. కమిట ఈసమావేశంలో చర్చించిన అంశాలపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్ సి ఎస్ టి అట్రాసిటీ కేసులలో బాదితులకు నష్టపరిహారం పెండింగు బిల్లు చెల్లింపునకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎస్ ప ఇఎం దీపిక మాట్లాడుతూ కమిటీ సభ్యులు తెలియజేసిన విషయాలపై చర్యలు తీసుకుంటామని పౌర హక్కులు దినోత్సవాలకు కమిటీ సభ్యులకు సమాచారం అందిస్తామని తెలిపారు. సమావేశంలో ముందుగా జిల్లా సాంఘిక సంక్షేమ , సాధికారత అధికారి కె రాజేశ్వరి జిల్లాలో పెండింగుకేసులు విరాలను తెలియజేసారు. గత సమావేశంలో చర్చించిన సమస్యలపై తీసుకున్న చర్యలను కేసులువారీగా తెలియజేశారు. విచారణలో 85కేసులు పిటి కేసులు 293 పెండింగు కలదన్నారు. కమిటీ సభ్యులు ఎం అప్పలరాజు మాట్లాడుతూ కేసులపై తీసుకున్న చర్యలు రిపోర్టులను కమిటీ సభ్యయలకు ముందుగా అందించాలని కోరారు. ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహిత సెక్షన్లపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వసతి గృహాలలో మౌళిక సదుపాయాలు కొరత తీవ్రంగా ఉందని ఎలక్ట్రికల్ షాక్ మూలంగా ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రహారీ గోడలు మరుగుదొడ్లు లేకపోవడం మూలంగా విద్యార్థినలు యిబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యలను పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఇతర సభ్యులు మాట్లాడుతూ ఎస్ సి, ఎస్ టి అట్రాసిటీ కేసులకు అవసరమైన కులదృవపత్రాలను మంజూరు చేయాలన్నారు. కేసుల విషయమై పోలీసు స్టేషనుకు వెళ్లినప్పుడు కమిటీ సభ్యులకు తగిన ప్రాధాన్యత కల్పించాన్నారు. కళాశాలలో డ్రగ్ వినియోగం పెరుగుతుందని దానివలన విద్యార్ధుల భవిష్యత్తు పాడవడమేకాకుండా ఆడపిల్లలు బడిమానివేసే పరిస్థితులు నెలకొంటున్నాయని వాటిపై పోలీసు వారు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

సమావేశంలో జాయంటు కలెక్టరు ఎం జాహ్నవి జిల్లా ఎస్ పి ఎం దీపిక, జిల్లా రెవిన్యూ అధికారి బి దయానిధి రెవిన్యూ డివిజనల్ అధికార్లు వి వి రమణ, షేక్ ఆయిషా, డిఎస్‌పిలు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రమణమూర్తి డిఐపిఆర్ఒ కె ఇంద్రావతి, కమిటీ సభ్యులు ఎం అప్పలరాజు, కె అప్పారావు, జి మరియమ్మ కె వెంకటరమణ, బి అప్పారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నాలుగు నెలల్లో వ్యవస్థలు నిర్వీర్యం :మాజీ సిఎం జగన్



**విజయవాడ,అక్టోబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల ప్రణాళికలో అన్ని అంశాలను చిత్తశుద్ధితో అమలు చేసి,ప్రజల మధ్యకు తమ హయంలోని ప్రభుత్వం మాత్రమే చేయగలిగిందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.చంద్రబాబు మాదిరిగా అసత్యాలు తాము చెప్పలేదని, ప్రభుత్వ ఆర్ధిక పరిస్థితులకు మించి సంక్షేమ కార్యక్రమాలు చేస్తామని ప్రజలను పక్కద్రోవ పట్టించలేదన్నారు.అవాస్తవాలు చెప్పి ఉంటే మళ్ళీ అధికారం మనదేన్నారు.మన సీట్లు ఎక్కువ రాకపోవచ్చును,కానీ విడివిడిగా చూసుకుంటే కూటమి పక్షాలతో సమంగా ప్రజలు మనకు అండగా నిలిచారన్నారు.రేపల్లె నియోజకవర్గ కార్యకర్తలు.,నాయకులతో ఆయన పార్టీ పరిస్థితులపై మాట్లాడారు. ప్రజలకు ఈ నాలుగు నెలల్లోనే కూటమి ప్రభుత్వం భ్రమలో నిలిపిందన్నారు.ప్రచార,ఆర్భాటం తప్ప కూటమి ప్రభుత్వం చేసిందేమి లేదన్నారు.నాయకులకు వ్యక్తిగత భద్రతపై చంద్రబాబు,ఆయన అనుచర మంత్రులు చేస్తున్న వ్యాఖ్యలు ఆశ్చర్యం వేస్తున్నాయన్నారు.తనకు మద్దతుగా నిలిచారనే కక్షతో ఎందరో పార్టీ నాయకులు,మాజీ ఎంపీలు,ప్రస్తుత ప్రజా ప్రతినిధులపై తప్పుడు కేసులు బనాయించారన్నారు.ఈ నాలుగు నెలల్లో రాష్టంలో అధికార పార్టీ నేతల కక్ష సాధింపు చర్యలతో శాంతిభద్రతలకు భంగం కలిగిందన్నారు.రేపల్లె నియోజకవర్గంలో అనుకొని పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి.అయితే ప్రజలు మనతో ఉన్నారు.పార్టీ అత్యంత బాధ్యతాయుతంగా కొందరు నాయకులకు ఎంతో చేసింది.పార్టీ నిర్ణయాలను గౌరవించలేని వారు వెళ్ళిపోయారు.పార్టీలో ఉండి ద్రోహం చేసే కన్నా వెళ్ళి పోవచ్చునన్నారు.అయిదేళ్ళ కాలంలో తలెత్తుకుని తిరిగాం.,మంచి పాలన ఇచ్చాం,పార్టీలకు అతీతంగా అందరికి లబ్ది అందించామన్నారు.పనులు చేసాం కాబట్టే ధైర్యంగా పలు కార్యక్రమాల నేపథ్యంలో ఇంటింటికి వెళ్ళాం.మేనిపెస్టో అనేది చెత్తబుట్టలో వేసేది కాదనే విషయాన్ని తెలియజేసామన్నారు.ఎన్నికల ప్రణాళిక పవిత్ర గ్రంధమని మన పార్టీ మాత్రమే చెప్పింది..వెలుగు తరువాత చీకటి తప్పదు,ఆ తరువాత వెలుగు రాక తప్పదు.చంద్రబాబు మాటల్లో డొల్లతనం ప్రజలు గురిస్తున్నారన్నారు.ఎవ్వరికి భయపడకండి,మీతో నేనుంటాను,తనపై పార్టీ పెట్టిన దగ్గర నుంచి తప్పుడు కేసులు పెట్టడం,ఇబ్బందులు పెట్టడం వాళ్ళకు అలవాటై పోయింది.నేను దేనికి భయపడను,మీతోనే ఉంటానన్నారు.మన ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తోందన్నారు.దేవుడిని కుడా రాజకీయాల్లోకి లాగే నీచసంస్కృతి చంద్రబాబుదన్నారు.ప్రజలకు నిజాలు తెలుసునన్నారు.వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులుగా గాదె మధుసూదనరెడ్డి,ఇంటూరి రాజగోపాల్‌ను నియమించినట్లు ఈ సమావేశంలో వెల్లడించారు.

**రతన్‌టాటా మృతికి వైఎస్ జగన్ సంతాపం** రతన్ టాటా మృతికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్ర సంతాపం వెల్లడించారు.దేశ పారిశ్రామిక రంగానికి ఆయన నిజమైన ఐకాన్ అన్నారు.ఆయన టాటా గ్రూప్స్ ద్వారా అందించిన సామాజిక సేవ కార్యక్రమాలు మరువలేని వన్నారు.ఆయన మృతి దేశానికి తీరని లోటన్నారు.

# మహిషాసుర మర్దనిగా దుర్గమ్మ


వేదపండితులను సత్కరిస్తున్న మంత్రి ఆనం రామనారాయణ, మంత్రి సత్యకుమార్ యాదవ్‌లు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి శ్రీ దుర్గమ్మవారు గురువారం దుర్గాష్టమి సందర్భంగా తన నిజరూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. నిజరూపంలో దుర్గమ్మ ను దర్శించుకోటానికి భక్తుల రద్దీ పెరిగింది.

**- నేడు శ్రీ మహిషాసుర మర్ధని దేవిగా దుర్గమ్మ:** శుక్రవారం నవమి సందర్భంగా దుర్గమ్మవారు శ్రీ మహిషాసుర మర్ధనీ దేవిగా దర్శనమిస్తారు.

**- జగన్మాత చెంత చతుర్వేద పండిత సభ:** బెజవాడ కనకదుర్గమ్మ ఆలయంలో గురువారం చతుర్వేద పండిత సభ నిర్వహించి ఆ పండితులను ఘనంగా సత్కరించారు. జగన్మాత దుర్గమ్మవారిగా కొలువైన దుర్గాష్టమి రోజు దేశం నలుమూలల నుండి వచ్చిన వేదపండితుల మంత్రాభిషేకంతో ఆలయ ప్రాంగణం కళకళలాడింది. ఇంద్రకీలాద్రి ఆలయంలోని శ్రీ మల్లికార్జున మహామండపంలో నాలుగు వేదాలైన రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదాలతో వందలాది వేదపండితులు శ్రీ అమ్మవారిని ప్రస్తుతించారు. ఈ సందర్భంగా వేదపండితులకు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఘనసత్కారంచేశారు. 130 మంది ఘనాపాఠీలకు రు.6వేలు, 262 మంది క్రమాపాఠీలకు రు.5వేలు, సభాధ్యక్షులకు రు.10వేలు అందించారు. కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, ఈఓ కెఎస్ రామారావు పాల్గొన్నారు. దుర్గమ్మవారిని గురువారం ప్రముఖ నిర్మాత ఏఎం రత న్నం, పంచాయితీరాజ్ కమీషనర్ కృష్ణతేజ, మంత్రి సత్యకుమార్ యాదవ్, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ , ఎమ్మెల్యే సుజనా చౌదరి తదితర విఐపిలు దర్శించుకున్నారు.

# త్వరలో అందుబాటులోకి శాప్ యాప్ : మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

**విజయవాడ, అక్టోబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధ్యక్షతన క్రీడా సంఘాలతో రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) భేటీ నిర్వహించారు. క్రీడా విధానం,భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. క్రీడారంగాన్ని నవీకరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలను మొదలయ్యా యని మంత్రి వెల్లడించారు. త్వరలోనే సిఎం చేతుల మీదుగా శాప్ యాప్ ప్రారంభి స్తామన్నారు. సిఎం చంద్రబాబు ఆదేశాలతో క్రీడా సంఘాలతో చాలాకాలం తర్వాత సమావేశం ఏర్పాటు చేసామని తెలిపారు.జ శాప్ చైర్మన్ రవినాయుడు తెలిపారు. శాప్ ఎండి గిరీష్,పలు క్రీడా సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# శ్రీ దుర్గాదేవి గా వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి

**రాపూరు,(నెల్లూరు),అక్టోబరు10ప్రబాతవార్త** అర్యవైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి దుర్గాష్టమి సందర్బంగా శ్రీ ధనలక్ష్మీ దేవి గా భక్తులకు దర్శనం ఇచ్చింది. రాపూరులోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవికి నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్స వాలలో బాగంగా ఎనిమదవ రోజైన గురువారం అమ్మవారికి శ్రీ దుర్గాదేవి అలం కారం నిర్వహించారు.ఉదయం అమ్మ వారికి నిత్య కొలువు అనంతరం, సహస్ర నామార్చన, కుంకుమార్చన, మహా నివేధన సమర్పణ చేశారు. సాయత్రం అమ్మవారిని పలు రకాలైన పుష్పాలతో శోబాయమానంగా తీర్చిదిద్ది అమ్మవారికి దుర్గాదేవి అలంకారం నిర్వహిం చారు. వాసవీ మహిళా మండలి వారిచే లలితా సహస్ర నామ పారాయణం,భజనలు నిర్వహించారు.

# రాష్ట్ర పండుగగా వాల్మీకి జయంతి

## - 17న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని ఆదేశం


:వాల్మీకి జయంతిపై అధికారులతో మంత్రి సవిత సమీక్ష

**విజయవాడ,అక్టోబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి:**ఈ నెల 17న వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ,ఈడబ్ల్యూఎస్ సంక్షేమ,చేనేత మరియు జౌళి శాఖ మంత్రివర్యులు ఎస్.సవిత ఆదేశించారు. అన్ని జిల్లా కేంద్రాల్లోనూ కలెక్టర్ల నేతృత్వంలో నిర్వహించాలన్నారు. రాష్ట్ర స్థాయిలో అనంతపురంలో వాల్మీకి జయంతిని నిర్వహించాలని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేట్టాలని స్పష్టం చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయం లోని నాలుగో బ్లాక్‌లో ఉన్న తన కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్,ఆ శాఖాధికారులతో మంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వాల్మీకి జయంతిని రాష్ట్ర పండగగా,అధికారికంగా నిర్వహించాలని సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. సిఎం ఆదేశాల మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లోనూ కలెక్టర్ల నేతృత్వంలో వాల్మీకి జయంతిని నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా బాస్కర్‌ను మంత్రి ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో వాల్మీకి జయంతిని అనంతపురంలో అదే రోఉ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇందుకు భారీ ఏర్పాట్లు చేయాలన్నారు.

# రాష్ట్రంలో స్విగ్గీ అమ్మకాల నిలిపివేత నిర్ణయంపై వెనక్కి తగ్గిన హోటళ్ల సంఘం

**విజయవాడ,అక్టోబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో స్విగ్గీని బహిష్కరించాలని నిర్ణయించిన హోటళ్ళ యాజమాన్యాలు వెనక్కి తగ్గాయి. నగదు చెల్లింపులు చేయకుండా ఇబ్బందులు పెడుతున్న స్విగ్గీపై హెటల్, రెస్టారెంట్ యాజమాన్యాలు ఆగ్రహం వ్యక్తం చేసాయి.ఈ క్రమంలో ఇటీవల ఈ నెల 15 నుంచి అమ్మకాలను నిలిపివేయాలని నిర్ణయించాయి. అయితే విజయవాడ స్విగ్వీ యాజమాన్య బృందం, హోటల్స్ అసోషియేషన్ ప్రతినిధులు మధ్య సుదీర్ఘ చర్చల అనంతరం నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాయి,విజయవాడలో హోటల్స్ అసోషియేషన్ అధ్యక్షుడు ఆర్‌వి స్వామి, కన్వీనర్ రమణరావు తదితరులు కలిసి 12 అంశాలపై స్విగ్గీ బృందంతో చర్చించరు.

అసోషియేషన్ డిమాండ్లకు స్విగ్వీ బృందం సానుకూల రీతిలో స్పందించింది.ఈ - మెయిల్ ద్వారా తమ నిర్ణయాలను వెల్లడిస్తామని స్విగ్వీ ప్రతినిధి బృందం వెల్లడించింది.ఈ చర్చల్లో స్విగ్వీతో చేసుకున్న ఒప్పందాలు నవంబరు 1 నుంచి అమలులోకి వస్తాయని విజయవాడ స్విగ్వీ యాజమాన్య బృందం, హోటల్స్ అసోషియేషన్ ప్రతినిధులు ప్రకటించారు.

# కేంద్ర పన్నుల్లో తెలంగాణ, ఎపి వాటా విడుదల

**విజయవాడ, అక్టోబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి:** ఒంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు రావాల్సిన వాటాను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తంగా రూ.1,78,173 కోట్ల పన్నువాటాను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. ముం దస్తు వాటా రూ.89,086.50 కోట్లతో కలిపి రూ.1,78,173 కోట్లు విడుదల చేసింది. ఇం దులో తెలంగాణాకు రూ.3.745కోట్లు, ఆంధ్ర ప్రదేశ్‌కు రూ.7,211కోట్లువిడుదల చేసింది.

# ఎపిఐఐసి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మంతెన రామరాజు



**విజయవాడ, అక్టోబరు 10, ప్రభాతవార్త :** ఏపిఐఐసి చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మంతెన రామరాజును మంగళగిరిలోని ఆయన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, నర్సాపురం డివిజన్ అధ్యక్షులు కె సత్తిబాబు, కొవ్వూరు డివిజన్ అధ్యక్షులు ఏజర్ల ప్రభాకర్ లు మర్యాదపూర్వకంగా గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు . తదుపరి సిసిఎల్‌ఏ కార్యాలయంలో విఆర్‌వోలకు సంబంధించిన వివిధ సమస్యలను సిసిఎల్‌ఏ జి విజయలక్ష్మి దృష్టికి తీసుకెళ్ళగా సానుకూల స్పందన లభించింది.

# లలితా దేవికి 108 పిండి వంటలతో నివేదన



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** ప్రసిద్ధిగాంచిన దుర్గాడ శివాలయంలో శ్రీ లలితా దేవికి, గర్భాలయంలో సూర్యదేవునికి, ఉమాదేవి అమ్మవార్లకు, లక్ష్మీ నారాయణులకు, గణపతికి, శివునికి, ఏకకాలంలో అష్టోత్తర కలశాభిషేకం వైభవంగా జరిగిందది. ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు దత్తు సోదరులు సౌభాగ్య స్త్రీలచే మహాగణపతి పూజ, పుణ్యాహవాచన, మహన్యాస పారాయణ గావించి.. 27 ద్రవ్యాలతో, 27 కలశాలతో.. అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారికి 108 రకాల పిండి వంటలతో ' మహాభోగ నివేదన' చేశారు. నీరాజన హారతి, మంత్ర పుష్పములు సమర్పించారు. అమ్మకి మహా భోగ నివేదన సమర్పించడంతో నివేదన పదార్థాలను తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి బిసి జనార్ధన్ రెడ్డితో మంత్రినారాయణ భేటీ



**విజయవాడ,అక్టోబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి:** రవాణా,పెట్టుబడులు,మౌలిక వసతుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని ఆయన కార్యాలయంలో రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ మర్యాదపూర్వకంగా కలిసారు. ఇరువురు మంత్రుల భేటి సందర్భంగా విజయవాడ నగర పరిధిలో గత నెలలో బుడమేరు వరదల కారణంగా పలు ప్రాంతాల్లో ఆర్ అండ్ బి రోడ్లు మునిగిపోయిన అంశం చర్చకు వచ్చింది. ముఖ్యంగా నాడు నూజివీడు వెళ్ళే రోడ్డును పలు చోట్ల తాత్కాలికంగా తొలగింఇ, వరద నీటిని బయటకు విడుదల చేయడంతో పెను ప్రమాదం తప్పింది.అనంతరం ఆ రోడ్డును పునర్నిర్మించడం జరిగిఇంది. అయితే భవిష్యత్తులో వరదల సమస్య పునరావృతం అయితే, వాటికి శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయాలనే ఆలోచనతో మంత్రులు బిసి జనార్ధన్‌రెడ్డి,పి.నారాయణ చర్చించడం జరిగింది. ముఖ్యంగా నాడు తాత్కాలికంగా తొలగించిన రోడ్ల స్థానంలో బాక్స్ కల్వర్టులు నిర్మించేందుకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖతో,విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సమన్వయం చేఉకొని ఆ దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రులు రోడ్లు,భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే,విజయవాడ మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్రకు సూచించారు. కార్యక్రమంలో ఇరువురు మంత్రులతో పాటు ఎంఎల్‌ఏ ధూళిపాళ్ల నరేంద్ర తదితరులు

# ఆసియా కప్‌లో హై ఓల్టేజ్ మ్యాచ్

## 19న భారత్, పాక్ మధ్య ఉత్కంఠ పోరు

## షెడ్యూల్ విడుదల చేసిన ఎసిసి



**ఢిల్లీ:** భారత్ చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో మరోసారి తలపడనుంది. ఈ రెండు జట్లు మ్యాచ్ ఈ నెల 19వ తేదీన ఒమన్ వేదికగా ఢీకొట్టనున్నాయి. ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) పురుషుల టీ20 ఎమర్జింగ్ ఆసియా కప్-2024లో ఈ రెండు క్రికెట్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ టోర్నమెంట్ ఈ నెల 18వ తేదీ నుండి ఒమన్‌లో ప్రారంభమవుతుంది. ఫైనల్స్ ఈ నెల 27వ తేదీన జరుగుతుంది. ఇందులో ఏ జట్లు మధ్య హోరాహోరీగా తలపడనున్నాయనే వివరాలను ఆసియా క్రికెట్ కౌన్సిల్ తన షెడ్యూల్‌ను విడుదల చేసింది. మస్కట్‌లోని ఒమన్ క్రికెట్ అకాడమీ మైదానంలో ఈ నెల 19వ తేదీన ఇండియా ఎ, పాకిస్థాన్ ఎ జట్లు తలపడుతున్నాయి. 2023లో ఈ ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ టోర్నీ జరిగినప్పుడు భారత్‌ను ఓడించి పాకిస్తాన్ టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో పాకిస్థాన్ జట్టుపై ప్రతీకారం తీర్చుకోవాలనే లక్ష్యంతో టీమిండియా బరిలోకి దిగనుంది. ఈ ఎమర్జింగ్ ఆసియా కప్-2024లో మొత్తం 8 జట్లు పాల్గొంటున్నాయి. ఇందులో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, హాంకాంగ్, బాంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, ఒమన్, యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ (యుఎఇ) దేశాలకు చెందిన క్రికెట్ జట్లు ఉన్నాయి. వీరిని నాలుగు జట్లు చొప్పున రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్-ఎలో శ్రీలంక ఎ, బాంగ్లాదేశ్ ఎ, ఆఫ్ఘనిస్తాన్ ఎ, హాంకాంగ్ ఎ జట్లు ఉన్నాయి. గ్రూప్-బిలో భారత్ ఎ, పాకిస్థాన్ ఎ, యుఎఇ, ఒమన్ ఉన్నాయి. ఈ టోర్నమెంట్‌లో హాంకాంగ్, యూఏఈ, ఒమన్ ప్రధాన జట్లు ఆడనున్నాయి. మ్యాచ్‌లు రెండు టైమింగ్స్‌లో నిర్వహించనున్నారు. మొదటి మ్యాచ్ మధ్యాహ్నం 1 గంటలకు ప్రారంభం కాగా, రెండో మ్యాచ్ సాయంత్రం 5.30 గంటలకు జరుగుతుంది. ఇందుకోసం ఇప్పటికే పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డులు తమ జట్లను ప్రకటించాయి. మిగిలిన ఆరు జట్లు ఇంకా ఆటగాళ్లను ఎంపిక చేయాల్సి ఉంది. కాగా ఈ టోర్నీమెంట్‌కు ముందు అండర్-23 ఆటగాళ్లు ఎమర్జింగ్ ఆసియా కప్‌లో ఆడేవారు. గత ఎడిషన్ నుండి ఇది ఎ జట్ల టోర్నమెంట్‌గా మార్చారు. ఈ టోర్నీ ఇప్పటి వరకూ ఐదుసార్లు జరిగింది. ఇది 2013లో మొదటి సారి నిర్వహించారు. పాకిస్థాన్, శ్రీలంకలు రెండు సార్లు టోర్నీని దక్కించుకోగా, భారత్ ఒకసారి విజేతగా నిలిచింది. 2013లో భారత్ తొలిసారి ఎమర్జింగ్ ఆసియా కప్ టైటిల్‌ను గెలిచి విజేతగా నిలిచింది. గత రెండు సార్లు పాకిస్థాన్ విజేతగా నిలిచింది.

# టెస్ట్ సిరీస్ యువ భారత్‌దే

## 120 పరుగుల తేడాతో ఘన విజయం

### ఆస్ట్రేలియా అండర్-19లో 2-0తో క్లీన్‌స్వీప్



**ఢిల్లీ:** యువ భారత్ జట్టు ఆద్యంతం నిలకడగా రాణించి సిరీస్‌ను అదరగొట్టింది. ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగిన రెండో అనధికారిక టెస్టులో భారత్ జట్టు ఇన్నింగ్స్ 120 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. ఫలితంగా రెండు మ్యాచ్‌ల యూత్ సిరీస్‌ను టీమిండియా 2-0తో కైవసం చేసుకుంది. అంతకు ముందు యూత్ వన్డేల్లోనూ ఆస్ట్రేలియాను క్లీన్‌స్వీప్ చేసిన యువ భారత్ సుదర్ఘ ఫార్మాట్‌లోనూ అదే ఫలితాన్ని పునరావృతం చేసింది. భారత్ బౌలర్ల ధాటికి మూడు రోజుల్లోనే మ్యాచ్ ముగియగా, ఒక్క రోజే 17 వికెట్లు నేలకూడం విశేషం. ఓవర్ నైట్ స్కోరు 3 వికెట్ల నష్టానికి 142 పరుగులు కాగా, మూడో రోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియా అండర్-19 జట్టు చివరకు 80.2 ఓవర్లలో 277 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ ఓలీవర్ పెక్ 199 బంతుల్ల 117 పరుగులు, 16 ఫోర్లు, 1 సిక్స్‌తో సెంచరీ చేసి రాణించగా, అలెక్స్ లీ యాంగ్ 66 పరుగులు, 9 ఫోర్లతో ఆకట్టుకున్నాడు. వీరిద్దరూ 4వ వికెట్‌కు 166 పరుగులు జోడించి ఆదుకునే ప్రయత్నం చేశారు. ఒకసారి ఈ జోడీ విడిపోయాకా ఆస్ట్రేలియా ప్లేయర్లు వెవిలియన్‌కు వరుస కట్టారు. 59 పరుగుల వ్యవధిలో ఆస్ట్రేలియా చివరి 6 వికెట్లు కోల్పోయింది. భారత్ బౌలర్లలో మొహమ్మద్ ఇనాన్ 4 వికెట్లు, అన్‌మోల్‌జీత్ సింగ్ 4 వికెట్లు పడగొట్టారు. దీంతో యువ భారత్ జట్టుకు 215 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. దీంతో ఆస్ట్రేలియా జట్టును ఫాలోఆన్ ఆడించింది. అప్పటికే తొలి ఇన్నింగ్స్‌లో పేలవ ప్రదర్శన చేసి ఉన్న కంగారూలు రెండో ఇన్నింగ్స్‌లో ఆ మాత్రం కూడా పోరాడలేకపోయారు. 31.3 ఓవర్లలో 95 పరుగులకే కుప్పకూలారు. మొత్తం జట్టులో ముగ్గురు ప్లేయర్లు మాత్రమే రెండంకెల స్కోరు అందుకోగలిగారు. సిమోన్ బడ్జె 26 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్స్‌ర్, స్టీవెన్ హొగన్ 29 పరుగులు, 4 ఫోర్లు, పదకొండో స్థానంలో బరిలోకి దిగిన హ్యారీ హోక్‌స్ట్రా 20 పరుగులో నాటౌట్‌గా 2 ఫోర్లు, 1 సిక్స్ చేసి తలాకొన్ని పరుగులు చేశారు. మిగిలినవాళ్లంతా విఫలమయ్యారు. భారత్ బౌలర్లలో అన్‌మోల్ జీత్ సింగ్‌కు 5 వికెట్లు, లెగ్ స్పిన్నర్ మొహమ్మద్ ఇనాన్‌కు 3 వికెట్లు దక్కాయి. అంతకు ముందు యువ భారత్ జట్టు తొలి ఇన్నింగ్స్ 492 పరుగులు చేసింది. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 9 వికెట్లు పడగొట్టిన అరంగేట్ర ఆఫ్ స్పిన్నర్ అన్‌మోల్ జీత్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ మ్యాచ్‌లో అన్‌మోల్ జీత్, ఇనాన్ కలిసి 16 వికెట్లు పడగొట్టి తమ సత్తా చాటారు.



### ఐటిఎఫ్ మహిళా టెన్నిస్ టోర్నీ డబుల్స్‌లో..

# క్వార్టర్ ఫైనల్లోకి భారత్ జోడీ

**ఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) మహిళల టోర్నమెంట్ డబు ల్స్ విభాగంలో తెలంగాణ క్రీడాకారిణి హుమేరా బహార్మస్ జోడీ క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. తొలి రౌండ్‌లో భారత్‌కు చెందిన హుమేరా-పూజా ఇంగాలె జోడీ 7-6 (10/8), 6-4తో భారత్‌కే చెందిన యశస్విని పన్వర్-వన్షిత పథానియా జంటపై గెలుపొందింది. ఇక తెలంగాణకే చెందిన స్మృతి భాసిన్ కూడా డబుల్స్ లో క్వార్టర్ ఫైనల్స్‌లో బెర్త్‌ను ఖరారు చేసుకుంది. తొలి రౌండ్‌లో మ్యాచ్‌లో భారత్‌కు చెందిన స్మృతి-డెన్మార్క్‌కు చెందిన ఎలీనా జంషీది ద్వయం 6-4, 6-4తో భారత్‌కు చెందిన సోనల్ పాటిల్-అమెరికాకు చెందిన ప్రిషా వ్యాస్ జోడీపై విజయం సాధించింది. ఇక మహిళల సింగిల్స్‌లో వేమూరి అభయ, అపూర్వ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించారు. అభయ 4-6, 3-6తో పూజా ఇంగాలె చేతిలో అపూర్వ 5-7, 2-6తో యశస్విని చేతిలో ఓటమిపాలయ్యారు.

# పాక్ టెస్టులో 823 పరుగులుతో ఇంగ్లండ్

**ఢిల్లీ:** టెస్టు క్రికెట్ చరిత్రలో నాలుగో అత్యధిక స్కోరు నమోదైంది. ముల్తాన్ వేదికగా పాకిస్థాన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఈ ఘనత సాధించింది. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌ల ఇగ్లండ్ జట్టు 7 వికెట్లు నష్టానికి 823 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. దీంతో ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు ఓటమి దిశగా సాగుతోంది. నాలుగో రోజు గురువారం చివరి సెషన్‌లో పాక్ సెకెండ్ ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి 137 పరుగులు చేయాల్సి ఉండగా, చేతిలో కేవలం నాలుగు వికెట్లు మాత్రమే ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో మరో రోజు ఆట మిగిలి ఉంది. కాగా ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 556 పరుగులకు ఆలౌట్ అయింది. పాక్ ఇన్నింగ్స్‌లో అబ్దుల్లా షఫీక్ 102 పరుగులు, షాన్ మసూద్ 151 పరుగులు, అఘా సల్మాన్ 104 పరుగులతో నాటౌట్‌గా సెంచరీలతో కదంతొక్కగా, సాద్ షకీల్ 82 పరుగులు చేసి కొద్దిలో సెంచరీ కొట్టే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. ఇంగ్లండ్ బౌలర్లలో జాక్ లీచ్ 3 వికెట్లు పడగొట్టగా, గస్ అట్కిన్సన్ 2 వికెట్లు, బ్రైడన్ కార్స్ 2 వికెట్లు, క్రిస్ వోక్స్, షోయబ్ బషీర్, జో రూట్ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం తొలి ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన ఇంగ్లండ్ 7 వికెట్లు నష్టపోయి 823 పరుగుల స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. జో రూట్ 262 పరుగులు, హ్యారీ బ్రూక్ 317 పరుగులు చేసి డబుల్, ట్రిపుల్ సెంచరీలతో విరుచుకుపడగా, జాక్ క్రాలే 78 పరుగులు, బెన్‌డకెట్ 84 పరుగులతో అర్థ సెంచరీ చేసి రాణించారు. పాక్ బౌలర్లలో నసీం షా 2 వికెట్లు, సైమ్ అయూబ్ 2 వికెట్లు తీయగా, షాహీన్ అఫ్రిది, అమెర్ జమాల్, అఘా సల్మాన్ తలో వికెట్ దక్కించుకున్నారు. ఇక 267 పరుగులు వెనుబడి సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన పాక్ శరవేగంగా వికెట్లు కోల్పోతోంది. పాక్ సెకండ్ ఇన్నింగ్స్‌లో అబ్దుల్లా షఫీక్ ఒక్క పరుగు కూడా చేయకుండాను, ఆయూబ్ 25 పరుగులు, మసూద్ 11 పరుగులు, బాబర్ అజమ్ 5 పరుగులు, సౌద్ షకీల్ 29 పరుగులు, మొహమ్మద్ రిజ్వాన్ 10 పరుగులు చేసి ఔటయ్యారు. ఇక అఘా సల్మాన్ 36 పరుగులతో, అమెర్ జమాల్ 21 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. ఇంగ్లండ్ బౌలర్లు అట్కిన్సన్ 2 వికెట్లు, బ్రైడన్ కార్స్ 2 వికెట్లు, క్రిస్ వోక్స్, జాక్ లీచ్ చెరో వికెట్ తీసి పాక్ పుట్టి ముంచారు.

# వరల్డ్ టూర్ బాడ్మింటన్‌లో కిరణ్ సంచలన విజయం

**ఢిల్లీ:** ఆర్కిటిక్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీలో భారతన రైజింగ్ స్థార్ కిరణ్ జార్జి సంచలన విజయం సృష్టించాడు. ప్రపంచ 25వ ర్యాంకర్, చైనీస్ తైపీకి చెందిన వాంగ్ జు వెతో జరిగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో కిరణ్ జార్జి 23-21, 21-18తో గెలిచి ప్రీక్వార్టర్స్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. గతంలో వాంగ్ జు వెతో ఆడిన రెండు సార్లూ ఓడిపోయిన కిరణ్ ఈ సారి విజయం రుచి చూశాడు. ఫ్రీక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 5వ ర్యాంకర్ ఇండోనేషియాకు చెందిన జోనాథన్ క్రిస్టీతో కిరణ్ జార్జి తలపడతాడు. మరోవైపు భారత్ స్టార్ ల్యోసేన్ ప్రీక్వార్టర్స్ ఫైనల్స్‌లో బెర్త్‌ను ఖరారు చేసుకున్నాడు. తొలి రౌండ్‌లో లక్ష్యసేన్ ఆడాల్సిన డెన్మార్క్ ప్లేయర్ రస్‌ముస్ గెమ్కే గాయం కారణంగా వైదొలగడంతో భారత్ ప్లేయర్ కోర్టులో అడుగు పెట్టకుండానే విజయాన్ని అందుకున్నాడు.

# ఫోర్బ్స్‌జాబితాలో అగ్రస్థానానికి అదానీ..

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** అదానీగ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ మరో సారి ఫోర్బ్స్ ఇండియా బిలి యనీర్స్ జాబితాలో అగ్రస్థానా నికి చేరారు. ఆయన సంపదకు 48 బిలియన్ డాలర్లు తోడవ డంతో మొత్తం 116 బిలియన్ డాలర్లకు ఆయన సంపద పెరిగింది. ముందు సంవత్స రంతో పోలిస్తే 70.5శాతం ఆయన సంపద పెరిగింది. దీనితో మరోసారి ఆయన ఫోర్బ్స్ ఇండియా జాబితాలో అగ్రస్థానానికి చేరారు. గత ఏడాది షార్ట్ సెల్లింగ్ ఆరోపణలతో కుదేలయిన తర్వాత మళ్లీ వేగంగా రికవరీ అయ్యాయి. దీనితో 2024లో అదానీకి దశ తిరిగిందనే చెప్పాలి. వాస్తవానికి దేశంలోని 100మంది బిలియనర్ల సంపద లక్ష కోట్ల డాలర్ మార్కును దాటేసింది. 40శాతం పెరిగి 1.1 లక్షల కోట్ల డాలర్లకు చేరింది. అదే గత ఏడాది 799 బిలియన్ డాలర్లుగా మాత్రమే ఉంది. అదానీ షేర్లు కూడా సెన్సెక్స్‌లో భారీ వృద్ధిని నమోదుచేసాయి. 58 మంది బిలియ నీర్లకు తమ సంపదలో వందకోట్ల డాలర్లు పెరిగినట్లు తెలుస్తోంది.




ఇపుడు కొత్తగా బియనీర్ల జాబితాలోకి వచ్చినవారిలో ఫార్మా నుంచి పార్థసారథి రెడ్డి, బయలాజికల్ చెందిన మహిమా దాట్ల కూడా ఈ జాబితాలో చేరారు. ఇక షాహి ఎక్స్‌పోర్ట్సు హరిష్ అహూజా, ప్రీమి యర్ ఎనర్జీస్‌కు చెందిన సురేందర్ సలూజాలు కూడా బిలియనీర్ల జాబితాలోకి వచ్చేసారు. బిలియనీర్ల జాబి తాల్లో ఈ వృద్ధి రానున్న ఐపిఓమార్కెట్లపై ప్రభా వం పడుతుందని అంచనా. ఐపిఒలు, మ్యూచువల్‌ఫండ్స్ రంగంలో మరింత కదలిక ఉంటుం దని మార్కెట్ నిపుణుల అంచనా.

# టాటా కొత్త ఛైర్మన్‌గా నోయల్ టాటా!

**ముంబయి, అక్టోబరు 10:** పారిశ్రామిక దిగ్గజం రతన్‌టాటా అస్తమించడంతో లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక సామ్రాజ్యాన్ని ముందుకు నడిపించేందుకు ఇక వారసులు ఎవరన్నది ప్రస్తుతం పారిశ్రామిక రంగంలో చర్చనీ యాంశంగా మారింది. వాస్తవానికి రతన్‌టాటాకు సంతానం లేరు. భారత్ నుంచి ప్రపంచ బ్రాండ్ స్థాయికి కంపెనీని విస్తరించిన ఆ మహనీయుడి గ్రూప్‌ను ముందుకు నడిపించేందుకు ఇపుడు ఆయన వారసుడుగా నోయల్‌టాటా పేరు ప్రము ఖంగా వినిపిస్తోంది. ఇప్పటికే టాటాగ్రూపులో కీలకంగా ఉన్న నోయల్ ఆయన సంతానం కూడా వివిధ విభాగాలను పర్య వేక్షిస్తున్నారు. 2017లో టాటాసన్స్ ఛైర్మన్‌గా ఎన్ చంద్రశేఖరన్ బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. అయితే టాటా కుటుంబం నుంచి



ఎవరు వస్తారన్నది ఇపుడు ఉత్కంఠగా ఉంది. ప్రస్తు తం రతన్‌టాటా సవతిసోదరుడు నోయెల్‌టాటా పేరు వినిపిస్తోంది. ఆయన గ్రూప్ వ్యాపారాల్లో ప్రముఖ స్థానంలో ఉన్నారు. అలాగే నోయల్ టాటా ముగ్గురు పిల్లలు కూడా ఈ జాబి తాలో ఉన్నారు. మాయాటాటా, నెవిల్లే టాటా, లేహ్‌టాటాలు నోయల్ టాటాకు వారసులు. 33ఏళ్ల మాయా టాటాటాటా ఆపర్చునిటీస్ ఫండ్, టాటా డిజిటల్‌లో కీలకపాత్ర పోషిస్తున్నారు. టాటాన్యూ యాప్‌ను ప్రారంభించింది ఆమెనే. 32 ఏళ్ల నెవిల్లే టాటా స్టార్ బజార్ హైపర్ మార్కెట్ చైన్ బాధ్యతలు చూసుకుంటు న్నారు. ఇదేక్రమంలో 39ఏళ్ల లేహ్‌టాటా తాజ్‌హోటల్స్ రిసార్టులు ప్యాలెస్, ఇండి యా హోటల్స్ వ్యాపారాలు చూస్తున్నా రు. ఇపుడు టాటా సామ్రాజ్యానికి వీరిలో ఒకరు తెరపైకి వస్తారని తెలుస్తోంది. ప్రధానంగా నోయల్ టాటా పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.

# స్వల్పంగా తగ్గిన బులియన్ ధరలు



**ముంబయి, అక్టోబరు 10:** సుదీర్ఘకాలంగా ర్యాలీ తీసిన తర్వాత బులియన్ మార్కెట్‌లో పసిడిధరలు తగ్గుతున్నాయి. అంతర్జాతీయంగా ఆందోళనలు నెమ్మదిస్తుండటంతో దేశీయంగా పసిడి ధరల్లో ఆప్రభావం చూపించింది. పెళ్లిళ్లు, పండుగలతో ఇన్నాళ్లుగా రేట్ల తగ్గింపు షాపింగ్ స్ప్రీ పెరుగుతోంది. వారాంతంలో తక్కువ రేట్లు ఉన్నపుడే ఆభరణాలు కొనుగోలుచేసేందుకు ఎక్కువ ఆసక్తి చూపిస్తారు. 22 క్యారెట్ల పసిడి ధర ముందురోజుతో పోలిస్తే 100 గ్రాములకు రెండోరోజు 500 తగ్గింది. వివిధనగరాల్లో కూడా తగ్గిన రిటైల్‌ధరలు చూస్తే చెన్నైలో 7025, ముంబయిలో 7025, ఢిల్లీలో 7040, కోల్‌కత్తాలో 7025, బెంగళూరు లో 7025, చొప్పున కొనసాగాయి. అయితే ఈరేట్లు వ్యాపారుల లాభాలు, ఖర్చులు జిఎస్టీ వంటి వాటికి ముందు రేట్లుగా మాత్రమే ఉంటాయి. ఇక ఏపి నగరాల్లో అయితే గ్రాము ధర 7035గా ఉంటే 24 క్యారెట్లధర 7664గా ఉంది. అలాగే తెలంగాణలోని హైదరాబాద్ ఇతర ప్రముఖ నగరాల్లో పసిడిధర 22 కేరట్లు 7025గా ఉంటే 24 క్యాంరెట్ల ధర 7664గా కొనసాగుతోంది. వెండిధరలు చూస్తే తెలుగురాష్ట్రాల్లో కిలో వెండిధరలు లక్షరూపాయల వద్ద స్థిరంగా కొనసాగుతున్నాయి.

# భారత్ వృద్ధిరేటు 7%

## దక్షిణాసియా ఆర్థికవృద్ధి 6.4శాతం

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** ప్రపంచ బ్యాంకు దక్షిణాసియా ఆర్థికవ్యవస్థ వృద్ధిరేటును 6.4శాతంగా అంచనా వేసింది. అంతకుముందు కేవలం ఆరుశాతం మాత్రమే ఉంటుందని ప్రకటించిన ప్రపంచ బ్యాంకు దేశీయంగా భారత్‌లో పెరుగుతున్న డిమాండ్, సంక్షోభం ఉన్న దేశాల్లో అంటే శ్రీలంక, పాకిస్థాన్ వంటి వాటిలో రికవరీ వేగవంతం కావడం వంటివి ఇందుకు కారణం అవుతున్నట్లు వెల్లడించింది. భారత్ వృద్ధి అంచనాలు కూడా ఈ ఆర్థికసంవత్సరంలో అంటే 2025 మార్చి చివరినాటికి ఏడుశాతంగా ఉంటుందని తెలిపింది. ఏప్రిల్‌నెలలో ప్రపంచబ్యాంకు భారత్ ఆర్థికవృద్ధి 6.6శాతం మాత్రమే ఉంటుందని వెల్లడించింది. వ్యవసాయ రంగ దిగుబడులు గణనీయంగా పెరగడం, ప్రైవేటు వినియోగం పెరగడంతో ఆర్థికవృద్ధికి ఆస్కారం ఎక్కువ ఉందని వెల్లడించింది. పర్యాటకరంగం ఆధారంగా ఉన్న నేపాల్, భూటాన్ దేశాల్లో కూడా ఇందుకు అనుగుణంగానే ఆర్థికవృద్ధి నమోదవుతున్నదని అందువల్ల దక్షిణాసియాలో ఆర్థికరికవరీ వేగంగా జరుగుతోందని బ్యాంకు దక్షిణాసియా ఉపాధ్యక్షుడు మూర్టిన్ రైజర్ వెల్లడించారు. ఇక రానున్న రెండేళ్లలో దక్షిణాసియా ఆర్థికవృద్ధి 6.2శాతంగా ఉంటుందని క్రమేపీ పెరిగే అవకాశాలున్నట్లు తెలిపారు. అయితే ఆర్థికసంస్కరణలు, సుస్థిర ఆర్థిక కార్యాచరణలు ఈ దేశాలు అమలుచేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ముందురోజు నిర్వహించిన మానిటరీ పాలసీ కమిటీ సమీక్షలో భారత్ ఆర్థికవృద్ధి 7.2శాతంగా ఉంటుందని రిజర్వుబ్యాంకు ప్రకటించింది. పాకిస్థాన్ ఆర్థికవృద్ధి 2.8శాతంగా మాత్రమే ఉంటుందని శ్రీలంకలో వృద్ధి క్రమేపీ పెరిగి 4.4శాతానికి చేరినా 2025 సంవత్సరంలో 3.5శాతంగా మాత్రమే ఉంటుందని తెలిపింది. నేపాల్ ఆర్థికవృద్ధి 5.1శాతంగా ఉంటుంది. ఇక భూటాన్ ఆర్థికవృద్ధి 7.2శాతంగా ఉంటుందని ప్రపంచ బ్యాంకు వివరించింది. బంగ్లాదేశ్ ఆర్థికవృద్ధిపరంగా చూస్తే 5.7శాతం నుంచి 4శాతానికి క్షీణించే ప్రమాదం ఉందని వెల్లడించింది. జులై నుంచి తదుపరి సంవత్సరం జూన్ నెలాఖరు వరకూ కూడా ఇదే తీరు ఉంటుందని, ఇటీవలి సామాజిక అశాంతి, రెడీమేడ్ దుస్తుల ఎగుమతులు తగ్గడంతో ఆర్థికవృద్ధి కూడా మందగిస్తుందని అంచనా. అలాగే మహిళా శక్తిని కూడా పెంచాల్సిన అవసరం ఉందని వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా మహిళా కార్మికశక్తి 32శాతం మాత్రమే ఉందని, మహిళల్లో ఉపాధికల్పన స్థాయి పెరగాలని 50శాతానికి అయినా పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఉపాధిరంగంలోనికి మహిళాశక్తి భాగస్వామ్యంతో ఉత్పాదకత పెరుగుతుందని ప్రపంచ బ్యాంకు వెల్లడించింది.

# విదేశాలకు పెరిగిన మామిడి ఎగుమతులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** మామిడి ఎగుమతులపై విదేశాల్లో ఉన్న ఆంక్షలతో 18ఏళ్ల తర్వాత ఇపుడు మళ్లీ భారత్‌నుంచి విదేశాలకు మామిడి ఎగుమతులు పెరిగాయి. 2023లో 2500 టన్నులు ఎగుమతులు కాగా 2024లో మూడు వేల టన్నులకు పెరిగినట్లు ఎగుమతిదారులు చెపుతు న్నారు. కృషక్ ఇర్రేడియేషన్ విధానం అమలుకు తెచ్చినప్పటి నుంచి ఆంక్షలు విధించిన అమెరికా కూడా ఇపుడు భారత్ మామిడిని కోరుతోంది. ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, బీహార్, గుజరాత్, తమిళనాడు రాష్ట్రాల్లో విస్తారం గా మామిడిని పండిస్తుంటారు. ఎగుమ తులు ఎక్కువగామహారాష్ట్ర, గుజరాత్ ల నుంచే జరుగుతాయి. భారత్‌లో ఇపుడు కేంద్ర ప్రభుత్వ ఆదేశా నుసారం 28 ఫుడ్ ఇర్రేడియేషన్ ప్లాంట్లు ఏర్పాటుచేసారు. మహారాష్ట్రలోని ఎంసాంబ్ కృషక్ ఇర్రేడియే షన్ విధానాన్ని మామడి, ఉల్లి, మసాలా దినుసులు, ఆహార ఉత్ప త్తులకు వినియోగించేందుకు లీజుకు వచ్చింది. దీనివల్ల ప్రత్యేకించి మామిడిరకాలకు ఎలాంటి చచ్చుపుచ్చు,చెదలు వంటివవి ఉండవని, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఆ ఉత్పత్తులు ఉంటా



యని వెల్లడించడంతో ఎగుమతి దారులంతా ఇపుడు కృషక్‌నే విని యోగిస్తున్నారు. బార్క్ అంచనాల ప్రకారం భారత్ నుంచి మామిడి ఎగుమతులు 2007నుంచి పెరుగు తున్నాయి. 2017లో 1150టన్ను లు, 2023లో 2500 టన్నులు, 2024లో మూడువేల టన్నుల వరకూ ఎగుమతులుచేసినట్లు చెపుతోంది. అమెరికాతోపాటు ఆస్ట్రే లియా, మలేసియా, దక్షిణాఫ్రికా వంటి దేశాలు భారత్ మామిడిని ఎక్కువగా దిగుమతులు చేసుకుంటూన్నాయి. గత ఏడాది అయితే నౌకల ద్వారా 25 రోజులకు అమెరికా చేరుకుంటున్నాయి.

# వాణిజ్యం

## ఆ బ్యాంకులో స్టాక్ విత్‌డ్రా చేసుకున్న రేఖా ఝున్‌ఝున్‌వాలా

**ముంబయి, అక్టోబరు 10:** స్టాక్ గురుగా పేరొం దిన బిగ్‌బుల్ రాకేష్ ఝున్‌ఝున్‌వాలా భార్య రేఖా ఝున్‌ఝున్‌వాలా తన పోర్టుఫోలియోలో మార్పులు చేసారు. ఆమె ప్రభుత్వ బ్యాంకింగ్ కంపెనీల్లో మల్టీబ్యాగర్ అయిన కెనరాబ్యాంక్ షేర్లను భారీగా విక్రయించారని వినికిడి. ఝున్‌ఝున్‌వాలా జులై -సెప్టెంబరు మధ్యకాలం లో కెనరాబ్యాంక్‌కు చెందిన 45.20 లక్షల షేర్లను విక్రయించారు. ఇంట్రాడేలో బ్యాంకింగ్ స్టాక్ రెండుశాతం నష్టాలే చవిచూసింది. మళ్లీ మధ్యాహ్నం సమయంలో ఎన్‌ఎస్‌ఈలో స్వల్ప నష్టంతో ఒక్కోషేరు 104.30 వద్ద ట్రేడింగ్ జరిగింది. మార్కెట్ గణాంకాల ప్రకారం సెప్టెంబరు 30వ తేదీనాటికి రేఖాకు కెనరాబ్యాంకులో



12,86,93,000 షేర్లు ఉన్నాయి. కంపెనీలు సుమారు 1.42శాతం వాటాలకు సమానం. జూన్ చివరినాటికి 1.47శాతం వాటాతో 13.32 కోట్ల షేర్లను కొనసాగిస్తున్నట్లు తేలింది. కొంతకాలంగా కంపెనీ మంచి రాబడులను అందిస్తున్న వేళ రిటైల్ ఇన్వెస్టర్లు సైతం కంపెనీలో భారీగా పెట్టుబడులను పెట్టారు. ఇదే సమయంలో ఫండ్‌కంపెనీలు, ఎఫ్‌పిఐల పెట్టుబడులు కూడా స్వల్పంగా బ్యాంక్‌షేర్లలో పెరిగాయి. ఇంట్రాడేలో కంపెనీ మార్కెట్‌క్యాప్ 94,610 కోట్లుగా ఉంది. జూన్ తర్వాత కెనరా షేర్లు సుమారు 18శాతం క్షీణించాయి. గత ఏడాదికాలంగా చూస్తే 45శాతం పెరిగిందని తెలుస్తోంది. మోతీలాల్ ఓస్వాల్ సంస్థ కంపెనీ షేర్లకు బైరేటింగ్ ఇచ్చింది. రానున్న కాలంలో కంపెనీ షేర్లు ఒక్కోటి 133స్థాయికి చేరుకుంటుందని అంచనా వేసింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.